www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 36 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆషాఢ శుద్ధ అష్టమి

26 జూన్ - 02 జూలై 2023

వెల: ₹20/-

ప్లాస్టిక్ ప్రపంచం.. ప్లాస్టిక్ ప్రాణాలు...

బిపర్‌జాయ్ తుపానును ఆసరా చేసుకుని పర్యావరణం మనిషికి ఒక హెచ్చరిక చేయాలని అనుకున్నట్టే ఉంది.

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

పొడవైన సముద్రపు వంతెన

ఈ ఫోటోలో కనిపిస్తున్నది భారతదేశంలోనే అతి పొడవైన సముద్రపు వంతెన. 22 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెననే ది ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ అంటారు. దీనితో రవాణా రద్దీ తగ్గడమే కాకుండా, ప్రాంతీయంగా ఆర్థిక వృద్ధికి వాతావరణం కల్పించగలుగుతుందని మేజిక్ బ్రిక్స్ సంస్థ వెల్లడించింది. ఇది భారతదేశంలో అతి పొడవైన సముద్రపు వంతెన కాగా, ప్రపంచంలో ఉన్న ఇలాంటి వంతెనలలో పదో స్థానంలో దక్కించుకుంది.

ఉమ్మడి పౌరస్మృతి గురించి గళం విప్పుదాం!

ఇప్పుడు భారతదేశాన్ని కుదిపేస్తున్న ఒకే ఒక్క మాట ఉమ్మడి పౌరస్మృతి. భారతీయులందరికీ- మతం, ప్రాంతం, వర్గంతో సంబంధం లేకుండా- ఒకే చట్టం అమలు చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని అనుకుంటున్న చట్టం. ఇది భిన్నత్వంలో ఏకత్వం అన్న భారతీయ చింతనను కాపాడుతుంది. అయినా కొందరు ఎందుకు మండిపడుతున్నారు? ఎక్కువ మంది స్వాగతిస్తున్నా దీని కోసం ప్రభుత్వం ఎందుకు ఇంత కసరత్తు చేయవలసి వస్తున్నది.
ఈ సమాచారంతో మీ ముందుకు వస్తోంది వచ్చేవారం జాగృతి.
మన వారపత్రిక వేదికగా మేధావులు, న్యాయ నిపుణులు, సామాజిక కార్యకర్తలు తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు.
ఇది అందరూ చదవాలి.
ఎందుకంటే, ఉమ్మడి పౌరస్మృతిపై మీరూ గళం విప్పాలి కదా!

ఉమ్మడి పౌరస్మృతిపై మీ అభిప్రాయాన్ని ఈ లింక్ ద్వారా తెలపండి..
https://legalaffairs.gov.in/law_commission/ucc/

వెల : రూ.20/-

అదనపు కాపీలు కావాలనుకునే పాఠకులు,
ఏజెంట్లు జూన్ 26 లోగా జాగృతి కార్యాలయంలో
లేదా 9959997013 నంబరుకు ఫోన్ చేసి గానీ
లేదా వాట్సప్‌లో సంప్రదించవచ్చు.

- 10 నుంచి 25 కాపీలు ఆర్డరు చేసిన వారికి 30 శాతం
- 26 నుంచి 99 కాపీలు ఆర్డరు పెట్టుకున్న వారికి 35 శాతం
- 100 ఆ పైన కాపీలకు 40 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.

పైకం ముందుగా చెల్లించిన వారికే కాపీలు పంపుతాము. ఆర్డరు చేయనివారికి కాపీలు పంపలేము.
పైకం నగదు రూపంలో జాగృతి కార్యాలయం చిరునామాకు ఎంఓ చేయవచ్చు లేదా బ్యాంకు ఖాతాకు ఆన్‌లైన్ ద్వారా కూడా పంపవచ్చు.

Jagriti Bank A/c details : **Jagriti Prakashan Trust, A/c No.920010061405325,**
Axis Bank, Kothapet Branch, Hyderabad. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L
3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027. Ph : 040-27561453.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి.. జాతీయభావాల వేదిక జాగృతి చందాదారులుగా చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా
రూ.850/-

విడి ప్రతి
రూ.20/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- **చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.**

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

'ఈ వ్యవస్థ మారాలి!' ఏ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త నోరు విప్పినా మొదట ఉరికే మాట ఇదే. కమ్యూనిస్టు సిద్ధాంతానికి ఆద్యుడు కారల్‌మార్క్స్ అయినప్పటికీ ప్రపంచ దేశాలలో కొన్ని వందల రాజకీయ పక్షాలు, కొన్నివేల మంది నాయకులు దానికి తమదైన భాష్యం చెప్పారు. అందులో వాళ్ల వాళ్ల సౌలభ్యాలు, సౌఖ్యాలు దాగి ఉన్న సంగతి దాచేస్తే దాగనిదే. ఆ సిద్ధాంతం చెప్పేది హింసాయుత పథంలో కార్మిక రాజ్యమే. కానీ కాళ్లు లాగిన కొందరు పార్లమెంటరీ విధానంతోను వ్యవస్థను మార్చే కిటుకులు ఉన్నాయంటూ బయలుదేరారు. కొందరు తుపాకీ గొట్టం నుంచి వచ్చే రాజ్యాధికారం కోసం నిరీక్షిస్తున్నారు. ఆ పార్టీలన్నిటి మీద ఉన్న ఏకాభిప్రాయం– అవి స్థానీయతను మన్నించవు. ఆచరణ అంటే ఎదుటి పక్షంలోని వారిని చంపినంత సులభం కాదన్న సంగతి వారికి తెలియదు. సిద్ధాంతాన్ని మనసా వాచా నమ్మడమంటే ఎదుటివారి నోరు నొక్కినంత సులభం కాదన్న వాస్తవాన్ని పట్టించుకోరు. వేయి పూలు వికసించాలి అంటూనే తాము చేసే హత్యలు, నిర్బంధాలు, నోటికి తాళాలు అంతా శాస్త్రీయమంటారు. అన్నింటికి మించి వ్యక్తి మారితేనే వ్యవస్థ మారుతుందన్న చిన్న తర్కాన్ని దశాబ్దాల తరబడి విస్మరిస్తూనే ఉన్నారు. అందుకు కేరళ సీపీఐ(ఎం) పరిణామాలే నిదర్శనం.

ఆ మధ్యన పీకే అనిల్‌కుమార్ అనే ఆయన అత్యంత విలాసవంతమైన మినీ కూపర్ అనే కారును కొనుగోలు చేశారు. దానిని షోరూమ్ నుంచి తన చేతులలోకి తెచ్చుకుంటున్నట్టు సామాజిక మాధ్యమాలలో సగర్వంగా వెల్లడించారు. దీనితో గగ్గోలు మొదలయింది. రూ. 50 లక్షలు పోసి ఆయన ఎవరో కారు కొంటే అంత గగ్గోలు ఎందుకు? ఎందుకంటే అనిల్‌కుమార్ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) నాయకుడు. కేరళ పెట్రోలియం అండ్ గ్యాస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి. అది సీపీఎం అనుబంధ కార్మిక సంఘం. దీనితో ఎర్నాకులం జిల్లా కమిటీ సంఘం బాధ్యతల నుంచి ఆయనకు ఉద్వాసన చెప్పింది. తరువాత ఇంకా హాస్యాస్పదమైన వివరణ ఇచ్చాడాయన. అది ఇండియన్ ఆయిల్ సంస్థ

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఆషాఢ శుద్ధ అష్టమి

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం
ప్లాస్టిక్ ప్రపంచం.. ప్లాస్టిక్ ప్రాణాలు...
6లో

జాతీయం
ఎన్డీఏ సర్వాంతర్యామి
12లో



ధారావాహిక నవల
మహా సంకల్పం
– చంద్రశేఖర ఆజాద్
20లో

జాగృతి

సంపాదకీయం

ఉద్యోగి అయిన తన భార్య కొనుక్కున్న కారు తప్ప, తనకు సంబంధం లేదన్నాడు. అనిల్‌కుమార్ మరొక ఘనకార్యం కూడా ఉంది. ఉమా సుధీర్ అనే ఎస్సీ మహిళను కులం పేరుతో ఇతడు వేధించాడు. ఇతడి మీద గతంలోను వసూళ్లకి సంబంధించి చాలా ఆరోపణలు వచ్చాయి. అయితే కార్మిక కర్షక రాజ్యం ఏర్పాటులో భాగంగా వాటన్నిటినీ సహించి అధినాయకత్వం అందరి నోళ్లు నొక్కేసింది. పైగా అధిష్టానంలో ఆయన 'రాజగురువులు' ఎక్కువగానే ఉన్నారట. అందుకే మీ వ్యక్తిగత జీవితాలు, అందులోని విలాసం ప్రదర్శనకు పెట్టొద్దని, గుట్టుగా సాగించండని చిట్కా ఇచ్చింది పార్టీ. అతని కంటే ఘనుడు ఆచంట

ఎర్రనీడ

మల్లన్న అని సామెత. 2017లో కొడియేరు బాలకృష్ణన్ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నప్పుడు మినీ కూపర్‌లోనే ప్రయాణించి కలకలం సృష్టించారు. ఆయన ఆ ఖరీదైన కారులో వచ్చింది పార్టీ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి. ఆ కారేమో ఒక బంగారం స్మగ్లర్‌ది. కమ్యూనిస్టు సిద్ధాంతాలు మరచిపోకండి అంటూ అప్పుడే పార్టీ గొంతు చించుకుంది. సీఐటీయూ తన హద్దులలో ఉంటూ పదే పదే ప్రభుత్వ కార్యకలాపాలలో జోక్యం చేసుకుంటే, సచివాలయంలో హల్‌చల్ చేస్తే ఊరుకో బోమని నిరుడు సెప్టెంబర్‌లోనే సీపీఎం ప్లీనరీ హెచ్చరించ వలసి వచ్చిందంటేనే దాని ప్రతాపం అర్థమవుతుంది.

ఇదే కార్మిక సంఘం అధ్యక్షుడు సీఎన్ మోహనన్‌ను కూడా పదవి నుంచి తొలగించారు. ఎందుకంటే ఈయన కార్మిక సంఘం అధ్యక్ష పదవి, ఇటు ఎర్నాకులం సీపీఎం జిల్లా శాఖ కార్యదర్శి పదవి కూడా జమిలిగా నిర్వహిస్తున్నారు. ఒక వ్యక్తికి ఒకే పదవి కదా అంటూ అధ్యక్ష పదవి నుంచి పీకేశారు. అయితే ఇది వచ్చే సంవత్సరం జరిగే అసెంబ్లీ ఎన్నికల వేళే ఎందుకు గుర్తుకు వచ్చిందన్నదే అసలు ప్రశ్న.

రాజకీయ రంగానికీ, కార్మిక రంగానికీ మాత్రమే కాదు, కేరళ క్రీడారంగం మీద కూడా ఎరుపు నీడ పడింది. ఎర్నాకులం జిల్లా క్రీడా మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేయమని పీవీ శ్రీనిజన్‌ను పార్టీ నాయకత్వం ఆదేశించింది. ఎమ్మెల్యే కూడా అయిన శ్రీనిజన్ ఈ మే మాసంలో కేరళ బ్లాస్టర్స్ ఫుట్‌బాల్ క్లబ్ అండర్ 17 బృందాల కోసం ఎంపిక జరుగుతుంటే అడ్డుకున్నాడు. ఈ జట్లలో ఎంపిక కావాలని సుదూర ప్రాంతాల నుంచి వచ్చినవారంతా ఊసూరుమనిపోయారు. ఇది వివాదాస్పదమైంది. గుర్తించవలసిన అంశం బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో రెజ్లర్లు చేసిన అల్లరిలో ఇక్కడ పదోవంతు కూడా ఎందుకు జరగలేదు? ఇంతకీ శ్రీనిజన్ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తనయుడు. కన్ననూర్ జిల్లాలో మే మాసంలోనే నలుగురు నాయకులని సీపీఎం జిల్లా నాయకత్వం బహిష్కరించింది. వీళ్ల మీద మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. జేవియర్ పాల్, రామ్షా, ఎ. అఖిల్, కె. సాకేశ్ అనే ఆ నలుగురు క్రిప్టో కరెన్సీ ద్వారా సీపీఎం అనుబంధ సంఘాల అధీనంలో ఉన్న సహకార బ్యాంకుల ద్వారా మనీల్యాండరింగ్‌కు పాల్పడ్డారు. నేటి ఎస్ఎఫ్ఐ నేతలే రేపటి సీపీఎం నాయకులు కాబట్టి వాళ్లు కూడా ఈ అడ్డుతోవలను వెతకడంలో ప్రతిభ చూపుతున్నారు. నిఖిల్ థామస్ అనే ఎస్ఎఫ్ఐ నాయకుడు నకిలీ సర్టిఫికెట్లు చూపించి కేరళ స్టేట్ యూనివర్సిటీలో చేరిన సంగతి వెలుగు చూసింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కే బంగారం స్మగ్లింగ్‌తో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉందని స్వప్నా సురేశ్ అనే యువతి ఆరోపించిన సంగతి దేశానికి తెలుసు. ఎన్ని పాపాలకైనా పాల్పడవచ్చు. ఎన్ని హత్యలైనా చేయించవచ్చు. బీజేపీ, ఆరెస్సెస్‌ల ఫాసిజాన్ని అడ్డుకు తీరతామని అంటే చాలు అవన్నీ ప్రక్షాళన అయిపోతాయి. ★

40లో

కథ

ఇంట్లోని అతిథులు

- నామని సుజనాదేవి



బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు (తెలంగాణ) - 14
మోదీ 'నవ' వసంతాల చేయూత (వేదిక) - 16
సాటిలేని ధీర లోకో పైలట్లు (మహిళ) - 24
శత్రువులు పెరుగుతున్నా తీరుమారని చైనా (అంతర్జాతీయం) - 26
ముసలినక్కకు నల్లకోటు దెబ్బ (అమృతోత్సవాలు) - 30
దేవభూమిపై రాకాసి మూకల కన్ను (జాతీయం-1) - 34
జోకోవిచ్ 'గ్రాండ్' సలామ్! (క్రీడ) - 43
ఎవరి కోసం ఈ 'ఆదిపురుష్'!? (సినిమా) - 50

ప్లాస్టిక్ ప్రపంచం.. ప్లాస్టిక్ ప్రాణాలు...

అరబిక్ కడలి మీద సాయం సంధ్య ఎంత మనోహరంగా ఉంటుందో ఆ బీచ్‌లో నిలబడి చూస్తే తెలుస్తుంది. వేకువ వెలుగు రేఖలలో కోలీలు అని పిలిచే జాలర్లు వేటకోసం పడవల మీద నుంచి వలలు విసురుతున్న దృశ్యాలు కూడా అక్కడ నుంచే అద్భుతంగా కనిపిస్తాయి. అదే ముంబైలోని భరత్‌నగర్, అంధేరీ వెస్ట్, వెర్సోవా బీచ్.

అంతగా రద్దీగా ఉండని ఆ బీచ్‌కి వెళితేనే అరేబియా సాగర సౌందర్యాన్ని పరిపూర్ణంగా ఆస్వాదించడం సాధ్యమవుతుందనే వారూ ఉన్నారు. ఇక్కడి సంధ్యాసమయం బంగారు వన్నెలో ఉంటుంది. అదే అద్భుతం. సమీపంలోనే ఉన్న జుహూ బీచ్‌కు కొనసాగింపులా ఉంటుంది వెర్సోవా. ఇది ముంబై నగరంలోనే అత్యంత పరిశుభ్రంగా ఉండే బీచ్‌గా పేరు తెచ్చుకుంది. అరేబియా సముద్రంలో సాధారణంగా కెరటాలు ఉగ్రరూపంలో ఉండవు. ఈ బీచ్ దగ్గర కనిపించే ఆ సముద్రం మాత్రం అందుకు కొంచెం భిన్నం. అందుకే ఇక్కడ ఈత కొట్టడం కూడా నిషిద్ధం. భారీ తాబేళ్లు పడుకుని ఉన్నాయని అనిపించే నల్లటి రాళ్లతో మూడు కిలోమీటర్ల పొడువు ఉండే ఈ బీచ్‌లో అలీవ్‌రిడ్లే తాబేళ్లు ఎక్కువ. చాలామంది వీటిని చూడడానికే వస్తారు కూడా. గుర్రపుస్వారీ, సైక్లింగ్ కూడా ఉన్నాయి. అలాగే ఫోటోగ్రాఫర్లకు ఇదొక ఆకర్షణీయ కేంద్రం. పురాతన కాలం నుంచి చేపలవేటతో బతుకుతున్న కోలి

వెర్సోవా బీచ్

వర్లీయులే ఇక్కడ ఎక్కువ. అందుకే పెద్ద చేపల బజారు కూడా ఉంది.

కానీ ఇంత అందమైన ఈ బీచ్ దగ్గరే ముంబై నగరం విసర్జించే సర్వ వ్యర్థాలను ఆ సాగరంలోకి వదిలిపెడతారు. దీనిని శుద్ధి చేసే పని 2015 అక్టోబర్ నుంచి మూడేళ్ల పాటు నిర్వహించారు. అఫ్రోజ్ షా అనే స్వచ్ఛంద సేవకుడు తన సహాయకులతో కలసి ఈ పనిని నిర్వహించాడు. ఆ బీచ్‌నే ఇటీవల అరేబియా సాగరం తనలోని ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపేసింది.

బిపర్‌జాయ్ తుపానును ఆసరా చేసుకుని పర్యావరణం మనిషికి ఒక హెచ్చరిక చేయాలని అనుకున్నట్టే ఉంది. అందుకు వెర్సోవా బీచ్‌ను వేదికను చేసుకుందని అనిపిస్తుంది. గుజరాత్‌ను వణికించిన బిపర్‌జాయ్ తీరం తాకక ముందే అనూహ్యంగా ఈ అందాల వెర్సోవా బీచ్‌ను ప్లాస్టిక్ వ్యర్థాల పెను తుపాను తీరం తాకింది. సముద్రంలో కల్లోలం ఆరంభం కాగానే బురద, ప్లాస్టిక్ చెత్తా చెదారం, ప్లాస్టిక్ తునకలు, మెటాలిక్ వ్యర్థాలు ఆ తీరానికి చేరాయి. నిజానికి ఈ మూడు కిలోమీటర్ల తీరంలో చాలా భాగం ఆ వ్యర్థాలతో ఒక తివాచీ పరిచినట్టు తయారయింది. ప్రకృతిలో ఉన్న జల రాశిలోకి ప్లాస్టిక్ వ్యర్థాలు ఎంతగా చొచ్చుకు పోయాయో దీనిని బట్టి అర్థమవుతుందని నిపుణులు అంటున్నారు. నిజానికి ప్లాస్టిక్ తునకలు లేదా కణాలు, అణువులు భూమి పొరల అట్టడుగుకు కూడా చేరిపోయాయి. పశ్చిమ పసిఫిక్ సముద్రంలో ఉన్న మరియానా కందకం లోతులకు కూడా అవి చేరిపోయాయని తేలింది. మరియానా ట్రెంచ్ లేదా కందకం ఈ భూగోళం మీద ఏర్పడిన అతి పెద్ద సాగర కందకం. మరియానా అనే దీవులకు 200 కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల ఆ పేరుతో పిలుస్తారు. ఈ కందకం పొడవు 2,550 కిలో మీటర్లు. వెడల్పు 69 కిలోమీటర్లు. మరియానా కందకం మొదలు ఎవరెస్ట్ పర్వతం మీద వరకు కూడా ప్లాస్టిక్ తునకలు ఆక్రమించాయి. అంటార్కిటిక్ సముద్ర గర్భంలో కూడా ఆ తునకలు ఉన్నాయి. అలాగే ప్రపంచం మొత్తం ప్రజానీకం తాగుతున్న నీటిలో కూడా అవి చేరాయి. ఈ తునకలు సముద్ర జీవాల శరీరంలోకి, ఆ విధంగా ప్రపంచ మానవాళి శరీరాలలోకి ప్రవేశించాయి. ఆఖరికి మనుషుల రక్తంలో కూడా వీటి జాడలు ఉన్నాయని పరిశోధకుల తాజా పరిశోధనలో వెల్లడైంది. ఇందులో పెద్దగా ఆశ్చర్యపడవలసిన అవసరం కనిపించదు. నీరు, తిండి పేరుతో మనం తీసుకునే ప్రతిపదార్థంలోను ప్లాస్టిక్ తునకలు ఆందోళన పెట్టే స్థాయిలో ఉన్నాయి. ఒక లీటర్ సీసా నీళ్లలో 325 ప్లాస్టిక్ తునకలు ఉంటాయని తేల్చారు. ఎన్=21 పేరుతో సాగిన ఈ అధ్యయనమే పర్యావరణవేత్తలను, శాస్త్రవేత్తలను, దేశాధినేతలను ఉలిక్కిపడేటట్టు చేసింది. ఒక లీటర్ సీసా నీటిలోను, ఒక లీటర్ కుళాయి నీటిలోను ఉండే మైక్రోప్లాస్టిక్ శాతం ఎంతో తేలింది. అదెంత విషపూరితమో వెల్లడైంది. మైక్రోప్లాస్టిక్ తునకలు, కణాలు మరీ చిన్నవిగా చీలిపోయేకొద్దీ పర్యావరణానికి వాటితో ముప్పు అనూహ్యంగా పెరిగిపోతోందని తెలిసింది.

పాలిమర్స్ నుంచి వచ్చే ప్లాస్టిక్ పదార్థం, దాని ఉత్పత్తులు ప్రవేశించని మానవ జీవిత కోణం లేనేలేదు. అంటే మన ప్రమాదాన్ని మనమే ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించుకున్నాం. ఏడు దశాబ్దాలుగా ఇది ప్రపంచాన్ని చుట్టుముడు తున్నది. ఈ 70 ఏళ్లలో ప్లాస్టిక్ ఉత్పత్తి 200 రెట్లు పెరిగింది. 2000 సంవత్సరం నుంచి చూస్తే ఏటా ఉత్పత్తిలో నాలుగు శాతం పెరుగుదల కనిపిస్తుంది. మనిషి ప్రాణం కాపాడే మందులు, ప్రాణం నిలిపే ఆహారం కూడా ప్లాస్టిక్ కాగితాలతోనే అందిస్తున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. దానిలో ఉన్న సరళత్వం ఇందుకు ప్రధాన కారణం. తక్కువ ధర, ఎక్కువ కాలం మన్నిక వంటి పలు ఇతర కారణాలు కనిపిస్తాయి. అందుకే గడచిన కొన్ని దశాబ్దాలలో ప్లాస్టిక్ ఉత్పత్తి భయపెట్టే స్థాయికి చేరుకుంది. 2018 సంవత్సరంలో ప్రపంచంలో జరిగిన ప్లాస్టిక్ ఉత్పత్తి 359 మిలియన్ టన్నులని తేల్చారు. ఇక 2020 సంవత్సరంలో ఆ ఉత్పత్తి 367 మిలియన్ మెట్రిక్

టన్నులకు చేరిపోయింది. ఫలితం 29.1 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం ప్రపంచం మీద వచ్చి పడింది.

ఇప్పటివరకు జరిగిన పరిశోధనలను బట్టి ప్లాస్టిక్ వ్యర్థంలో 9 శాతం మాత్రమే రీసైకిల్ చేస్తున్నారు. మరో 12 శాతం చేస్తున్నారు. మిగిలిన 79 శాతం వ్యర్థం వెళ్లి భూమాత గుండెల మీద కూర్చుంటున్నది. దీనిలో ఉన్న సౌలభ్యం కొద్దీ ఉత్పత్తి పెంచుకున్నా, వాడేసిన తరువాత అది పర్యావరణానికీ, మానవాళికీ చేసే చేటు గురించి చాలా కాలం మనిషి ఆలోచించలేదు. ఏటా అనూ హ్యంగా నదులలోకి, సరస్సులలోకి, సాగరాలలోకి, మట్టిలోకి చేరుతున్న ఈ ప్లాస్టిక్ వ్యర్థం వల్ల నాణ్యమైన సహజ వనరులకు కూడా మనిషి దూరమై పోతున్నాడు.

ప్లాస్టిక్ తునకల కాలుష్యం ప్రకృతిలోని ప్రతి అణువులోను ఉంది. మైక్రోప్లాస్టిక్ ఎంత చిన్న పరిమాణంలో ఉంటుందంటే కేవలం అయిదు మిల్లీమీటర్ల కంటే తక్కువే. కానీ ఇవే మానవాళికి ప్రాణప్రదమైన జలరాశిని ధ్వంసం చేస్తున్నాయి. వందలాది మైళ్లు విస్తరించి ఉండే సముద్రాలను కూడా కలుషితం చేయగల శక్తి ఆ నలుసంత కణాలకు ఉంది. సాగర ఉపరితలాలలోను, సాగర తీరాలలోను తీవ్రస్థాయిలో ప్లాస్టిక్ తునకలు కేంద్రీకృతమవుతున్నాయి. సాగరాలే కాదు, నదులు కూడా సురక్షితంగా లేవు. పెద్ద పెద్ద సరస్సులు వరస కూడా అంతే. జలరాశిని కలుషితం చేస్తున్న వాటిలో ప్లాస్టిక్ కూడా తన వంతు పాత్ర నిర్వహిస్తున్నది. ప్లాస్టిక్ కణాలు, ఇంకా మైక్రోప్లాస్టిక్ అదేదో ప్రత్యేక సృష్టి కాదు. పెద్ద పెద్ద ప్లాస్టిక్ ముక్కల నుంచి వచ్చినవే. ప్లాస్టిక్‌ను పడేసిన తరువాత అది మట్టిలో భాగం కాదు. ముక్కలు ముక్కలుగా విడిపోతుంది. ఔషధాల కోసం, సౌందర్యపోషకాల కోసం, టూత్ పేస్టులు ఇవన్నీ ప్లాస్టిక్ కణాలకు జన్మనిచ్చేవే. మైక్రోప్లాస్టిక్ లేదా మైక్రోబీడ్స్ అని కూడా వీటిని పిలుస్తున్నారు. కానీ ఈ బెడద ఐదు దశాబ్దాల క్రితమే ఆరంభమైందని ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం చెబుతోంది. కానీ నేటికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్లాస్టిక్ కణాలు, తునకలు, అణువుల వల్ల మనిషికి పెద్ద ఎత్తున చేటు జరగదని, దాని గురించి తీవ్రంగా భయపడవలసిన అవసరం లేదనే అభిప్రాయపడుతోంది. ఇది నిజంగా వింతే. ప్లాస్టిక్ చెత్తాచెదారం వల్ల బీచ్‌లలోను, నదులలోను ప్లాస్టిక్ తునకలు చేరుతున్నాయి. ఆ విధంగా ఆ జలరాశులకు అదొక శాశ్వత బెడదగా తయారయింది. ఇప్పుడు జలరాశి నుంచి ఈ తునకలు వేరు చేయడం గురించి పరిశోధనలు జరుగుతున్నాయి. ట్రాన్స్‌పరెంట్ ప్లాస్టిక్ సీసాలు, పాలిథిన్ సంచులు జలరాశికి అతి పెద్ద బెడదగా తయారైన సంగతి ఇప్పటికే రుజువైంది. వీటిని ప్లాస్టిక్ చెత్తగా చెబుతారు.

అక్కడ గంటకు 25 లక్షల ప్లాస్టిక్ సీసాలు ఉపయోగిస్తున్నారు

మైక్రోప్లాస్టిక్ బెడద కొత్తది కాదు. కానీ అదొక ముంచుకొస్తున్న పెను ప్రమాదమని కాస్త ఆలస్యంగా ఇటీవల కాలంలో గుర్తించారు. నిజానికి చాలా ఆలస్యంగా మానవాళి మేలుకుంటున్నది. సాధారణ పరిస్థితులలో కాకుండా గట్టిగా వాన పడినప్పుడు ఒక నది ఒడ్డునో, లేదా సాగరతీరంలోనో నిలబడితే ఈ ప్లాస్టిక్ తునకల బెడద ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థమవుతుంది. ప్లాస్టిక్ సీసాలు, పాల జగ్‌లు, ఆహార పదార్థాల మీద చుట్టే ప్లాస్టిక్ కాగితాలు, సంచులు, రబ్బరు బంతులు ఎన్నో కొట్టుకు వచ్చి నీళ్లలో కలుస్తుంటాయి. మనం చూస్తున్నది ఉపయోగించుకో– తరువాత విసిరిపారెయ్ అన్న దృక్పథం కలిగిన సమాజం. ఇది ప్రపంచ పరిణామం. అమెరికాలో గంటకు 25 లక్షల ప్లాస్టిక్ సీసాలు ఉపయోగిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ఒక వారంలో ఉపయోగించే ప్లాస్టిక్ సంచులు పది బిలియన్‌లని టెన్నెసీ విశ్వవిద్యాలయం చేసిన ఒక సర్వే చెబుతోంది. ఏటా ఎనభయ్ లక్షల మెట్రిక్ టన్నుల పారేసిన ప్లాస్టిక్ మొత్తం వచ్చి సాగరాలలో చేరుతోంది. ఈ లెక్క నేషనల్ ఓషనిక్ అండ్ ఎట్‌మాస్‌ఫియర్ అడ్మినిస్ట్రేషన్ సంస్థ ఇచ్చినది. చెత్త లేదా వ్యర్థాల పేరుతో పారేసిన ప్లాస్టిక్ మట్టిలోకి, జలరాశిలోకి చేరుకుంటున్నది. ఇదంతా చెత్త నిర్వహణ పట్ల అశ్రద్ధ లేదా అసమర్థత, వరద నీటిని క్రమబద్ధం చేయలేకపోవడం, చేపల పడవలు, ఇతర నౌకలు ద్వారా చేరుతోంది. ★

మలేషియా తీరం

కానీ దాని తునకలు లేదా కణాలు జలరాశికి మరింత ముప్పు తెచ్చి పెడుతున్నాయి. ఇవి సముద్ర జీవుల శరీరాలలోకి ప్రవేశించడం అనివార్యంగా జరుగుతుంది. దీనితో వాటికి ఊపరి సలపకపోవడం అనే స్థితి ఎదురవుతున్నది. లేదంటే చావు కూడా తప్పక పోవచ్చు. 2019లో జరిగిన ఒక అధ్యయనంలో చెప్పిన విషయం ఒకటి ఉంది. ప్లాస్టిక్ తునకల వల్ల సాగర ఉపరితలం మీద మైక్రోఅల్గే అనే పదార్థం ఏర్పడుతుంది.

మనకు తెలిసిన సంచులు, జగ్‌లు మాత్రమే ప్లాస్టిక్ వ్యర్థం అని అనుకోరాదు. మైక్రోప్లాస్టిక్‌ను రెండు విభాగాలుగా చెబుతారు. మొదటివి అవసరార్థ ఉత్పత్తి చేసుకున్నవి. వీటిని వాణిజ్య లేదా పారిశ్రామిక ఉత్పత్తులని కూడా అంటారు. అంటే రంగులు, మైక్రోబీడ్స్, శుభ్రం చేసే పరికరాలు, సౌందర్య పోషకాలు. రెండో రకం కణాలుగా, తునకలుగా మారి, చిరకాలం శిథిలం కాకుండా ఉండిపోయే వ్యర్థాలు. ఇవి తక్కువ బరువు ఉండడం వల్ల గాలిలో కూడా ప్రయాణిస్తాయి. అలా భూమి అంతటా, జలరాశిని చేరుకుంటున్నాయి. కాబట్టి ఇదొక విశ్వవ్యాప్త పర్యావరణ సమస్య. అలాగే మొత్తం ప్రజారోగ్యానికి సంబంధించినది కూడా. ఇక మనిషి శరీరంలోకి, లోపలి అంగాలలోకి చొచ్చుకు పోవడానికి కూడా అనేక మార్గాలు దీనికి ఉన్నాయి. చేపలను ఆహారంగా తీసుకునేవారితో పాటు, పళ్లు, కూరగాయలు తీసుకునేవారు కూడా వీటి బారిన పడతారు. టేబుల్ సాల్ట్, ప్యాకేజ్డ్ ఆహారం ద్వారా కూడా ఆ కణాలు మనిషిలో చాలా సులభంగా ప్రవేశిస్తాయి.

ప్లాస్టిక్ కణాలు లేదా తునకలు సాగర గర్భంలోకి వెళ్లి మరింత దట్టంగా గుమిగూడతాయి. ఇది కూడా అంత లోతున మాత్రమే సముద్రంలో నివసించే జీవరాశికి ముప్పుగా మారుతోంది. వేటలో దొరికిన చాలా రకాల చేపలలో, తాబేళ్లలో ప్లాస్టిక్ కణాలు విరివిగా ఉంటున్నాయి. అవన్నీ నీటి ద్వారానే ఆ కణాలను తమలోకి తీసుకుంటున్నాయని వేరే చెప్పక్కరలేదు. ఈ జీవులు ప్లాస్టిక్‌ను కడుపులోకి తీసుకుంటున్నాయి. లేదా ప్లాస్టిక్ వలలు వంటి వాటిలో చిక్కుకుంటున్నాయి. ఏదైనా వాటి చావుకే. కొందరు ఫోటోగ్రాఫర్లు తీసిన ఫోటోలను ఇక్కడ గుర్తు చేసుకోవాలి. వాటిని మనలో చాలామంది చూసే ఉంటాం. పెద్ద పెద్ద సముద్ర తాబేళ్లు, ఇతర భారీ చేప జాతుల కళేబరాలు గట్టుకు కొట్టుకు వచ్చినప్పుడు వాటి ఉదరాలు కిలోల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఉంటున్నాయి. సముద్రంలో కొన్నిచోట్ల చెత్త దిబ్బలు పేరుకుపోయాయని కూడా వార్తలు వస్తున్నాయి. అందులో ఎక్కువ సముద్ర ఉత్పత్తులకు సంబంధించినదే అయినా, ప్లాస్టిక్ వాటా కూడా చిన్నదేమీ కాదు. వీటిని వెంటనే గుర్తించడం కూడా సాధ్యం కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్లాస్టిక్ త్వరగా శిథిలం కాదు. పైగా ముక్కలుగా, తునకలుగా, కణాలుగా విడిపోతూ ఉంటుంది. అదే మైక్రోప్లాస్టిక్, మైక్రోస్కోపిక్ నానోప్లాస్టిక్.

రోజువారీ ఆహారంలో చేపలు వగైరా తీసుకునే వారికి ఇవన్నీ పట్టవు. అయినా ఆ కణాలు మనిషికి కూడా పెద్ద ఎత్తునే చేటు చేయగలవు. ఆ చేటు ఎంతగా ఉంటుందో అంచనాకు కూడా అందదు. గత పరిశోధనలు వెల్లడించిన దానికంటే, ఊహిస్తున్న దాని కంటే ఎక్కువే ఉండవచ్చునని నిపుణులు భావిస్తున్నారు. మనిషికి ఈ కణాలు చేసే చేటును రెండు విధాలుగా చెబుతున్నారు. ఒకటి భౌతికమైనవి, రెండు రసాయనిక ప్రభావం కోణం లోనివి. మనిషి తీసుకుంటున్న ఏ ఇతర విషపదార్థం కంటే కూడా అది తక్కువ కాదు.

ఇటీవల జరిగిన విస్తృత పరిశోధన ప్రకారం మనిషిలో కూడా ప్లాస్టిక్ కణాలు అధికంగానే ఉన్నాయి. జీర్ణకోశానికి సంబంధించిన భాగాలలో, రక్తంలో, ఆఖరికి గర్భస్థ శిశువును కప్పి ఉంచే మాయ (ప్లసంటా)లో కూడా ప్లాస్టిక్ కణాల జాడ ఉంది. ఇదెలా సాధ్యం? ప్లాస్టిక్ తునక మైక్రాన్ కంటే చిన్నదిగా ఉంటుంది. అందుకే రక్తకణాలలోకి, కండరాలలోకి చొరబడగలదు. పైగా ఇప్పుడు మనిషి శరీరంలోకి నిరంతరం వెళుతున్న ప్లాస్టిక్ కణాల వల్ల ప్రమాదం మరింత ఎక్కువగానే ఉంటుంది. అయినా అవి శరీరంలోకి చేరడం వల్ల వెనువెంటనే ప్రమాదం ఏమీ ఉండదని ప్రస్తుతానికి నమ్ముతున్నారు.అయితే అది దీర్ఘకాలిక సమస్య. కొందరిలో హృద్రోగ రూపంలో తరువాత ఎప్పుడో బయటపడవచ్చు. ఇంకొందరిలో కంతులు తయారై అంతిమంగా అవి కేన్సర్ అని తేలవచ్చు. ప్లాస్టిక్ కణాలలో ఉండే పదార్థాలు అంత ప్రమాదకరమైనవి.

ఎక్కడ చూసినా అదే

పైను ప్రమాదం లేకున్నా, ప్లాస్టిక్ కణాలు, తునకల ఉనికి నిజమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంగీకరించింది. తాగునీటిలో ప్లాస్టిక్ ఉనికితో వచ్చే ఆరోగ్య సమస్యల మీద సంస్థ ఒక సమీక్ష చేయించింది. ప్రపంచంలోనే పేరుగాంచిన కొన్ని సంస్థల నీళ్ల సీసాల మీద పరిశోధన తరువాతనే సంస్థ ఈ నిర్ధారణకు వచ్చింది.వాటిలో 90 శాతం సీసాలలో ప్లాస్టిక్ తునకలు ఉన్నాయని ప్రకటించింది. కుళాయిల ద్వారా అందే నీటిలో కూడా ప్లాస్టిక్ జాడ ఉందని అంతకు ముందే రుజువైంది. ప్రపంచం నలుమూలలా తొమ్మిది దేశాలలో 19 ప్రాంతాల నుంచి 259 సీసాలను తెప్పించి వాటి మీద పరిశోధన చేశారు. అవి 11 బ్రాండ్‌లకు చెందినవి. అమెరికా, బ్రిటన్, చైనా, భారత్, ఇండోనేషియా, మెక్సికో, లెబనాన్, కెన్యా, థాయ్‌లాండ్‌ల నుంచి ఆ సీసాలను సేకరించారు. ప్రతి నీటి సీసాలోను సగటున 325 ప్లాస్టిక్ కణాలు ఉన్నాయని తేల్చారు. నెస్లే ప్యూర్ లైఫ్ బ్రాండ్ సీసాలో అత్యధికంగా 10,000 కణాలు ఉన్నట్టు కనుగొన్నారు. 259 సీసాలలో 17 సీసాలలోని నీరు మాత్రమే ప్లాస్టిక్ రహితంగా ఉంది. అమెరికాలోని న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, ఆర్బ్ మీడియా ఇందులో పాల్గొన్నాయి. వీటిలో సర్వసాధారణంగా కనిపించిన ప్లాస్టిక్ రకం పోలీప్రోపిలీన్‌కు సంబంధించినది. ఈ రకం ప్లాస్టిక్‌తోనే నీళ్ల సీసాల మూతలు తయారు చేస్తారు. ★

గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్

సముద్రం మీద నుంచి భూమి మీదకి..

సముద్రంలో నీళ్ల సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు దిబ్బల్లా నిలబడి ఉన్నాయని మొదట కనిపెట్టినవాడు చార్లెస్ మూర్. అది యాదృచ్ఛికంగా జరిగింది. ఆ దిబ్బల పేరే గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ అని స్థిరపడింది. ఇతడు 1997లో కాటామారన్ (పెద్ద పడవ) మీద హవాయ్ నుంచి కాలిఫోర్నియాకు వెళుతుంటే ఉత్తర పసిఫిక్ సముద్రంలో అలాంటి వాటి జాడ కనుగొన్నాడు. అది ప్లాస్టిక్ నీళ్ల సీసాలు, ప్లాస్టిక్ వలలు, విరిగిన ప్లాస్టిక్ వస్తువుల గుట్ట. అయితే ఇది యురేకా అనవలసిన సమయం కాదన్నారాయన. అప్పటికే ఇలాంటి పరిస్థితి ఉండి ఉంటుందని ఒక అంచనా ఉంది. తన అనుభవాల మీద ఆయన ప్లాస్టిక్ ఓషన్ పేరుతో ఒక పుస్తకం రాశారు. రెండేళ్ల తరువాత మళ్లీ శాస్త్రవేత్తల బృందంతో అక్కడికి వచ్చి పరిశోధనల కోసం నీటిని తీసుకుని వెళ్లారాయన. ఆ తరువాత ఆ అంశం మీద పరిశోధనలు పదునెక్కాయి. గతంలో చేసిన పరిశోధనలలో వచ్చిన ఫలితాల తాజా ఫలితాల ముందు వెలవెలబోయాయి. సముద్రం మీద నుంచి భూమి మీదకు వచ్చే గాలితో ప్లాస్టిక్ తునకలు భూమికి చేరాయని కూడా పరిశోధన ద్వారా తెలుసుకున్నారు. మూర్ అధ్యయనం ప్రకారం పసిఫిక్ మహా సముద్రంలో 5.25 ట్రిలియన్ ప్లాస్టిక్ తునకలు ఉండవచ్చు. వాటి బరువు 2,50,000 టన్నులు. కానీ 2014లో తన అంచనాతో తనే మూర్ విభేదించారు. వాటి సంఖ్య నిస్సందేహంగా ఇంకా ఎక్కువే ఉంటుందని ఆయన అన్నారు. ప్లిమత్ మెరైన్ లెబోరేటరీ ఆయన కొత్త అంచనాను సమర్థించింది కూడా.

కాటామారన్ మీద మూర్

కొద్దికాలం క్రితం వరకు కూడా ప్లాస్టిక్ అణువులు, వాటితో వచ్చే ఆరోగ్య సమస్య, అందులోని వాస్తవాల గురించి మానవాళి తీవ్రంగా పరిగణించలేదు. ఇప్పుడు మైక్రోప్లాస్టిక్స్‌తో మానవాళి ఆరోగ్యానికి ముప్పు ఉందని నిర్ధారణకు వచ్చారు. నెదర్లాండ్స్‌లోని వ్రిజే విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డిక్ వెట్‌హాక్ పరిశోధనల ప్రకారం మానవ శరీరం నుంచి తీసుకున్న నమూనాల ప్రకారం 80 శాతం రక్తం ప్లాస్టిక్ కణాలతో కలుషితమయింది. ఇది మార్చి, 2022న వెలువడిన నివేదిక. ఈ పరి శోధన ప్రకారం ప్లాస్టిక్ కణాలు శరీరమంతా ప్రయా ణించడమే కాదు, లోపలి భాగాలలో స్థిరంగా ఉండి పోగలవు కూడా. అయితే వాటితో ఫలానా రోగం వస్తుందని, దాని తీవ్రత ఇంత అని ఇదమిత్థంగా శాస్త్రవేత్తలు ఏమీ చెప్పడం లేదు.కానీ శరీరంలోని కణాలకు వాటివల్ల చేటే జరుగుతుందని చెప్పగలుగు తున్నారు.



మనిషి రక్తంలో...

ప్లాస్టిక్ ద్వారా మానవాళికి జరుగుతున్న ముప్పు గురించి ఇప్పటికే ప్రపంచానికి తెలుసు. అందులో కీలకమైన అంశం అది మట్టిలో కూడా కలవదు. కొన్ని వందల ఏళ్లు అలాగే ఉండిపోతుందని తేలింది. కాబట్టి ఆ ప్రమాదం విస్తృతి ఇప్పుడు మొత్తం ప్రకృతి మీద ఎంత ఉన్నది అన్న వాస్తవాన్ని ఆకళింపు చేసుకోవాలి. దానిని నిరోధించే క్రమాన్ని తెలుసు కోవాలి. ఇందులో మొదటి మెట్టుగా వీటిని ఆచరిం చాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ప్లాస్టిక్‌ను పూర్తిగా వినియోగించకపోవడం. అలాగే నైలాన్, పాలిథీన్, పాలిస్టర్ లతో తయారు చేసిన వస్తువులను కూడా వాడకుండా నిరోధించడం. ప్లాస్టిక్‌తో సంబంధం ఉండే సౌందర్య పోషకాల వాడకం ఆపాలి. అయితే రీసైకిల్ చేయడానికి వీలైన ప్లాస్టిక్‌ను ఉపయోగించేందుకు జనాన్ని ప్రోత్స హించాలి. ప్లాస్టిక్ వస్తువులను సముద్ర తీరాలలో, సముద్రాలలో పడేసే పాడు అలవాటును మానుకో

నమ్మలేని నిజాలు

ఆర్బ్ మీడియా సేకరించిన వివరాల ప్రకారం ప్రపంచంలోని ప్రధాన మెట్రోపాలిటన్ ప్రాంతాలలో వినియోగిస్తున్న నీటిలో ప్లాస్టిక్ ఫైబర్స్ అనే పదార్థం ఉంది. ఆ ప్రాంతాల నుంచి తెచ్చిన 83 శాతం నీటిలో ఆ పదార్థం ఉంది.

కారు టైర్ల నుంచి కూడా మైక్రోప్లాస్టిక్ విడుదలవుతుంది. రోడ్డుకీ, టైరుకీ మధ్య రాపిడి జరిగినప్పుడు ప్లాస్టిక్ ధూళి వెలువడుతుంది. అదే గాలి ద్వారా నీళ్లలోకి చేరుతోంది. కారు టైర్లు ప్రతి 100 కిలోమీటర్లకు 20 గ్రాముల వంతున ప్లాస్టిక్ దస్ట్‌ను వదిలిపెడతాయి.

కొందరు మాత్రమే ధరించే ఫ్లీస్ జాకెట్‌ను ఉతికిన ప్రతిసారి 2,50,000 మైక్రోఫైబర్స్ విడుదలవుతాయి.

వాలి. ప్లాస్టిక్ ఉపయోగం నుంచి జనం మళ్లడానికి మార్గాలు వెతకాలి. విధానాలు రూపొందించాలి. చిన్న వస్తువుకు పెద్ద ప్యాకింగ్ చేయడం, అందుకు ప్లాస్టిక్‌ను ఉపయోగించడం మానుకోవాలి.

మళ్లీ వెర్సోవా బీచ్ దగ్గరకు వద్దాం. 'మనిషీ! నీవు విసిరేసిన వ్యర్థాలు మళ్లీ నీకే ఇస్తున్నాను, తీసుకో' అని చెప్పినట్టు లేదా ఆ దృశ్యం! ఒక తివాచీ మాదిరిగా సాగరతీరం ప్లాస్టిక్ వ్యర్థాలతో కప్పుకు పోయిందంటే మరొక రకంగా ఎలా ఆలోచించాలి. తనని ధ్వంసం చేస్తున్న మనిషికి అది ప్రకృతి ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అనిపించడం లేదా? మనిషి సముద్రంలో పారేసిన, భూమిలో పాతేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు వేర్వేరు మార్గాలలో మళ్లీ మనిషికే చేరుతున్నాయి. అందుకే వెర్సోవా పరిణామాన్ని ప్రకృతికి మనిషికి చెప్పిన గుణపాఠంగా తీసుకుంటే మంచిదే. మనం పారేసిన వ్యర్థాలను బిపర్‌జాయ్ గట్టుకు తిరగకొట్టి ఒక తివాచీ మాదిరిగానే పరిచింది. ఈ కాలుష్యం ఇంకాస్త ఎక్కువైతే తివాచీ కాదు, ఆ వ్యర్థాలతో ఒక సునామీయే ప్రపంచాన్ని తాకదని హామీ ఏమిటి? ★

ఎన్డీఏ సర్వాంతర్యామి

జనతాదళ్ (సెక్యులర్) అధినేత హెచ్‌డి దేవెగౌడ ఆ మధ్య లోతైన వ్యాఖ్య చేశారు. అది గత పాతికేళ్ల భారత రాజకీయ చిత్రానికీ, బీజేపీకీ ఉన్న బంధం గురించినది. నిజానికి అదొక సవాలు. బీజేపీని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ కలసి పోరాడాలని కొందరు నాయకులు పిలుపునిస్తున్న నేపథ్యంలో దేవెగౌడ విసిరిన సవాలే అది. ఐదేళ్ల పాటు, లేదా కొద్దికాలం బీజేపీ ప్రభుత్వాలతో కలసి నడచిన వారే బీజేపీని ఓడించాలని పిలుపునివ్వడం, అదొక మతతత్వ పార్టీ అని గొంతు చించుకోవడం అతి పెద్ద రాజకీయ ప్రహసనం. ఆ సంగతి గుర్తించారు కాబట్టే దేవెగౌడ అలవోకగా సవాలు చేశారు. బీజేపీతో కలవని రాజకీయ పార్టీ ఏదో చెప్పండి అన్నదే ఆ సవాలు. నిజంగా దేశంలోని రాజకీయ పార్టీలు తమను తాము వేసుకోవలసిన ప్రశ్న ఇది. ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన పాలనా విధానాలను తూర్పార పడుతున్న కొన్ని పార్టీలు ఒకప్పుడు తాము బీజేపీతో అంటకాగిన విషయాన్ని మరిచిపోతున్నాయి. 2019 ఎన్నికల తరువాత నుంచి జరుగుతున్న ప్రతిపక్షాల ఐక్యతా యత్నం ఒక ప్రహేళిక కంటే ఎక్కువగానే తికమక పెడుతున్నది. ప్రధాని నరేంద్ర మోదీని ఓడించడమే ధ్యేయంగా సాగుతున్న ప్రతిపక్షాల ఐక్యతా ప్రయత్నానికి పదే పదే పల్టీలు కొట్టే కోతికి ఉన్నట్టు తోక ఉందేమో కానీ, రాజకీయ నేతలకు ఉండాల్సిన తల మాత్రం లేదు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం మే 26 నాటికి తొమ్మిదేళ్లను పూర్తి చేసుకుంది. పార్టీ నేతలు ఆ సందర్భాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అదే సమయంలో మరో చారిత్రక సందర్భాన్ని పార్టీ ఎందుకో పెద్దగా పట్టించుకోలేదు. అది ఎన్డీఏ పాతిక వసంతాల ఉత్సవం. మే15, 1998లో ఎన్డీయే ఏర్పాటయింది. అప్పటి నుంచి ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే వరకు దాని ప్రస్థానాన్ని పరిశీలిస్తే కొన్ని తేడాలు ఉన్నాయని అంగీకరించకతప్పదు. అప్పటి నుంచి బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమితో కలసి నడిచిన పార్టీల జాబితా తీస్తే చాలా పెద్దదే అయి ఉంటుంది. ఈ పాతికేళ్లలో కొన్ని పార్టీలు బీజేపీతో జతకట్టాయి. కొన్ని పార్టీలు దూరమయ్యాయి. బీజేపీ సగర్వంగా చెప్పుకునే హిందుత్వ సహా, చాలా అంశాల మీద తీవ్ర వైరుధ్యాలు ఉన్న రాజకీయ పార్టీలు కూడా కమలం పంచన చేరాయి. అన్నాడీఎంకే అంటే వన్నె తగ్గిన ద్రవిడవాదంతో నడుస్తున్న పార్టీ. డీఎంకే అంటే కరుడుగట్టిన హిందూ, హిందీ వ్యతిరేక పార్టీ. బహుజన్ సమాజ్ పార్టీ అంటే అగ్రకుల వ్యతిరేక పార్టీ అని ముద్ర. కానీ అగ్రకులాలకు ప్రాతినిధ్యం వహిస్తుందంటూ కొందరు విమర్శించే బీజేపీతో బీఎస్‌పీ కలసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. తెలుగు దేశం, శివసేన వంటి ప్రాంతీయ పార్టీలు కూడా

బీజేపీతో కలసి నడిచాయి. ఈ రాజకీయ స్థితిని బీజేపీ చక్కగానే ఉపయోగించుకుంది. తాను బలంగా ఎదిగింది. ఆఖరికి కశ్మీర్ మీద ప్రత్యేక విధానం కలిగి ఉన్నప్పటికీ బీజేపీతో నేషనల్ కాన్ఫరెన్స్, దానికి ప్రబల శత్రువు పీడీఎఫ్ కూడా ఒక దశలో మైత్రిని ఏర్పరుచుకున్నాయి. మెహబూబా ముఫ్తీ బీజేపీతో కలసి కశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కొన్ని పార్టీలు బీజేపీకి వెన్నుపోటు పొడిచిన మాట కూడా నిజం. అయితే అవన్నీ బీజేపీ ప్రబల శక్తిగా ఎదగడానికే దోహదం చేశాయి. ఇప్పుడు ప్రపంచంలోనే గుర్తింపు ఉన్న భారత రాజకీయ పార్టీ బీజేపీ.

గత తొమ్మిదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మోదీ నాయకత్వంలో మున్నెన్నడూ లేనంత పటిష్ఠంగా ఉంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించటం దాదాపు అసాధ్యం అన్న అభిప్రాయం అన్ని పార్టీల్లోనూ వ్యక్తం అవుతోంది. కానీ పైకి వేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. మోదీ ఒక వైపు.. ప్రతిపక్షాలన్నీ మరోవైపు అన్న చందంగా దేశ రాజకీయ ముఖచిత్రం మారి పోయింది. సిద్ధాంత రాద్ధాంతాలను పక్కన పెట్టి ఒకే వేదిక పైకి వచ్చి పోరాడితే గానీ, మోదీ వంటి అత్యంత శక్తిమంతమైన వ్యక్తిని ఓడించటం సాధ్యం కాదని అవి గుర్తించక తప్పదం లేదు. మరోవైపు 1996 ఎన్నికల్లో కాంగ్రెస్ 140 సీట్లు సాధించినప్పుడు, తాము 160 సీట్లు తెచ్చుకున్నా, తమ ప్రభుత్వం కేవలం 13 రోజులపాటు మాత్రమే అధికారంలో ఉన్న విషయాన్ని బీజేపీ మరిచిపోలేదు. ఎన్డీఏలో ఇతర పార్టీల మద్దతును కూడగట్టటం కీలకమైన అంశంగా భావిస్తోంది. తదనుగుణంగా వ్యూహాలకు పదునుపెడుతోంది.

మారిన రాజకీయ పరిణామాల వల్ల కావచ్చు. ఆయా పార్టీల అవసరాలు కారణం కావచ్చు. బీజేపీని కొద్ది మంది పాత స్నేహితులు వదిలేశారు. మరి కొంత మంది కొద్ది వాళ్లు వచ్చి చేరుకున్నారు. తెలుగు దేశం 1999, 2004, 2014 ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుంది. తరువాత ఎన్డీయేకి దూరమైన టీడీపీ తాజాగా బీజేపీ వైపు మొగ్గుతున్నట్టు కనిపిస్తున్నది. గత ఎన్నికల్లో ఏపీలో అధికారంలో కొచ్చిన జగన్ ప్రభుత్వం ఎన్డీయే భాగస్వామి కాకపోయినా, బీజేపీకి మిత్రపక్షంగానే కొనసాగుతోంది. ఇదొక వైచిత్రి. బీజేపీని ఈ నాలుగేళ్లలో ఒక్కసారి కూడా విమర్శించిన పాపాన పోలేదు. మారిన పరిణామాల నేపథ్యంలో, బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, నడ్డాలు విశాఖలో పర్యటించి అవినీతి ఆరోపణలు చేసినా సీఎం జగన్ పెద్దగా పట్టించుకోలేదు. విశేషంలేదు. బీజేపీతో మైత్రిని వదులుకోవటానికి ఆ పార్టీ సిద్ధంగా లేదు. మరో వైపు ఏపీలో ఉన్న మరో పార్టీ జనసేన, బీజేపీకి మిత్రపక్షంగా ఉంది. ఈ పరిణామాల దృష్ట్యా ఏపీలో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

ఇక తెలంగాణ విషయానికొస్తే, మోదీపైన, బీజేపీ పైన సానుకూలవైఖరితో ఉండే కేసీఆర్ తర్వాత రోజుల్లో బీజేపీ వ్యతిరేక ఎజెండాను ఎంచుకున్నారు. పార్టీని బీఆర్ఎస్‌గా మార్చారు. ఇతర రాష్ట్రాలలో విస్తరించాలన్న వ్యూహంతో కేంద్రంపై విమర్శలను ఎక్కుపెట్టారు. మమత, కుమారస్వామి, కేజ్రీవాల్, నితీష్ లాంటి నేతలతో వరస భేటీలు నిర్వహించారు. బీఆర్ఎస్ ఏర్పాటయిన తర్వాత కర్ణాటక ఎన్నికల్లో పోటీ చేయకపోవటం, తనకు మద్దతుగా నిలిచిన కుమారస్వామి తరపున ప్రచారానికి కూడా ముందుకు రాకపోవటం వంటి అంశాలు రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరిచాయి.

నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రతిపక్షాలన్నీ బహిష్కరించి, విమర్శలు చేసినా ఆయన వారితో శ్రుతి కలపలేదు. ఒంటరిగా మిగిలిపోయారు. ఇప్పుడు ఆయన వ్యూహమేమిటనే విషయం సందిగ్ధంగా ఉంది.

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఏవి?

11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్డీయేతో భాగస్వామ్యంలో ఉన్న పార్టీలు ఉన్నాయి. ఎన్డీయేలో ప్రధాన పార్టీ బీజేపీ. ఇంకా, మహారాష్ట్రలో రెండుగా విడిపోయిన శివసేనలో ఏక్‌నాథ్ షిండె వర్గం బీజేపీతో ఉంది. ఉద్ధవ్ ఠాక్రే మహావికాస్ అగాడీతో కలిసి ఉన్నారు. తమిళనాడులో ఏఐడీఎంకె, పీఎంకే, తమిళ మానిల కాంగ్రెస్, పి ఎన్ కె, పుతియ తమిళగం బీజేపీకి మద్దతు ఇస్తున్నాయి. ఒకప్పుడు డీఎంకే బీజేపీ మంత్రివర్గంలో చేరింది. బిహార్‌లో జనతాదళ్ యునైటెడ్ పార్టీ కొంతకాలం బీజేపీతో కలసి నడచింది. నితీష్ కుమార్ ఎన్డీయే నుంచి బయటకు వచ్చారు. ఇప్పుడు ఆయనే బీజేపీకి వ్యతిరేకంగా కూటమిని కూడగట్టే ప్రయత్నంలో కీలకంగా ఉన్నారు. ఒకప్పుడు తనను ఎంతో ద్వేషించిన ఆర్జేడీతో ప్రస్తుతం కలసి ఉన్నారు. బిహార్‌లోనే లోక్ జనశక్తి పార్టీ కూడా ఎన్డీయేలో భాగస్వామి. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్ చిరకాలం బీజేపీ మిత్రపక్షమే. సాగు సంస్కరణ చట్టాల నేపథ్యంలో ఆ పార్టీ బీజేపీని వీడింది. కేరళలో భారత ధర్మ జనసేన, అస్సాంలో అస్సాం గణపరిషత్, బోడో లాండ్ పీపుల్స్ ఫ్రంట్, నాగాలాండ్‌లో నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రసివ్ పార్టీ, రాజస్థాన్‌లో రాష్ట్రీయ లోక్ తంత్రిక్ పార్టీ, ఝార్ఖండ్‌లో ఆల్ ఝార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్, ఉత్తర్‌ప్రదేశ్‌లో అప్నాదళ్, పుదుచ్చేరిలో ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్, గోవా ఫార్వర్డ్ పార్టీ బీజేపీతో కలసి నడిచాయి. ఇంకొన్ని ఇప్పటికీ వెంట ఉన్నాయి. దేవెగౌడ స్థాపించిన జనతాదళ్ (సెక్యులర్) ఒకప్పుడు ఎన్డీయే భాగస్వామి. ఇప్పుడు బీజేపీ అంటే మండిపడుతున్న మమతా బెనర్జీ కూడా ఒకనాడు బీజేపీ మంత్రి వర్గంలో పనిచేశారు.

2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, బీజేపీ కూడా తన పొత్తులను పునఃసమీక్షించుకునే ప్రయత్నంలో ఉంది. 2019 నాటి ఫలితాలు పునరావృతం కావాలని పట్టుదలతో వ్యవహరిస్తోంది హిందీ రాష్ట్రాలలో బీజేపీకి పట్టుంది. కానీ పశ్చిమ బెంగాల్, ఒరిస్సా , మహారాష్ట్ర, బిహార్ వంటి రాష్ట్రాల్లో గత ఎన్నికల నాటి ఫలితాలను అందు కోవటానికి సరికొత్త వ్యూహాలు అవసర మవుతాయని భావిస్తోంది.

2014లో బీజేపీ మొత్తం 543 స్థానాల్లో 427 స్థానాల నుంచి పోటీ చేసింది. ఇందులో 282 స్థానాలను గెల్చుకుంది. 21 ఎన్డీఏ పక్షాలు పార్ల మెంటులో భాగస్వామ్యం వహించాయి. 2019లో తనకున్న సీట్లలో కొన్నింటిని బిహార్‌లో జనతాదళ్ (యునైటెడ్)కు ఇచ్చింది. 437 సీట్లలో పోటీ చేసి 303 సీట్లు గెలుచుకుంది. తర్వాత రోజుల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు టీడీపీ, శివసేన, జేడీయూ, శిరోమణి అకాలీదళ్ లాంటి పార్టీలు అలయెన్స్ నుంచి పక్కకు తప్పుకున్నాయి. ఘట్బంధన్ ధర్మాన్ని పాటించలేదని అవి ఆరోపించాయి. ఇప్పుడు టీడీపీ, అకాలీదళ్‌లు మళ్లీ మైత్రికి సిద్ధమయ్యాయి. పాత మిత్రపక్షాలన్నింటిని కూడగట్టుకోవటానికి బీజేపీ అగ్రనేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.

మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ ఎన్నికల సంద ర్భంగా ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం కనిపించింది. త్రిపురలో టిప్రా మోతా పార్టీ బీజేపీ తర్వాత స్థానం

లోకి వచ్చింది. మహారాష్ట్ర ఉపఎన్నికల్లో మహావికాస్ అగాడీ ఐక్యత వల్ల 28 సంవత్సరాలుగా బీజేపీ ఆధీనంలో ఉన్న స్థానం చేజారింది. మేఘాలయలో సంగ్మా నాయకత్వంలోని మేఘాలయ డెమోక్రటిక్ అలయెన్స్ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు భాగస్వామిగా ఉంది. ఎన్నికలకు ముందు తెగతెంపులు చేసుకుని అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులను రంగంలో దింపింది. చివరకు సంగ్మా పార్టీ 2018 నాటి 19 స్థానాల నుంచి 26 స్థానాలకు పెరిగింది. అది వేరే విషయం. 2024 ఎన్నికలకు సంబంధించి బీజేపీ అధిష్టానం తన వ్యూహాలను సిద్ధం చేస్తోంది.

యూపీ, బిహార్‌లో ఇప్పటికే పనులు ప్రారంభం అయ్యాయి. యూపీలో ఓం ప్రకాష్ రాజ్భర్‌కు చెందిన సుహేల్ దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్ బి ఎస్ పి)ను తిరిగి తన ఫోల్డ్‌లోకి తీసుకోవాలని బీజేపీ చూస్తోంది. 2022 యూపీ ఎన్నికల్లో అది సమాజ్ వాద్ పార్టీ తరపున రంగంలో ఉంది. బిహార్లో వెనకబడిన తరగతులకు చెందిన ఉపేంద్ర కుష్వాహా లాంటి కొందరు నేతలు జేడీయూ నుంచి బయట కొచ్చారు. వారంతా బీజేపీతో కలసి ఎన్నికలకు వెళ్లను న్నారు. మహారాష్ట్రలో షిండే వర్గం శివసేన పక్షం ఇతర వర్గాలను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

మరో వైపు ప్రతిపక్షాలు కూడా ఉమ్మడి అభ్యర్థిని రంగంలోకి దింపాలని ప్రయత్నిస్తున్నాయి. నితీష్ కుమార్ ఈ బాధ్యతలను తలకెత్తుకున్నారు. మమతా బెనర్జీ, కేజ్రీవాల్, శరద్ పవార్ వంటి నేతలను కూడగట్టారు. కాంగ్రెస్ లేకుండా తమ వంతు ప్రయత్నాలు విజయవంతం కావనే ఉద్దేశ్యంతో, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో సంప్రదింపులు జరిపారు. త్వరలో పట్నాలో ప్రతి పక్షాల ఐక్యతా సమావేశానికి ఏర్పాట్లు సాగుతు న్నాయి. ఇలాంటి ప్రయత్నాలు గత సార్వత్రిక ఎన్నికల ముందూ జరిగాయి. ఆ తర్వాత అవి కార్యరూపం దాల్చలేదు. ఈసారి ఎలాంటి ఫలితాలు ఉంటాయో చూడాలి.

మరోవైపు ప్రతిపక్షాలు అంతర్గత సంక్షోభాలతో తల్లడిల్లుతున్నాయి. దానితో పాటు సీబీఐ, ఈడీ, ఐటీ దాడులు వాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. లిక్కర్ స్కామ్. ఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వాలను కుదిపేస్తోంది. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టు కావటం, కేసీఆర్ కుమార్తె కవితను సీబీఐ విచారిం చటం వంటి పరిణామాలు ఇందులో తీవ్రతను సూచిస్తున్నాయి. శరద్ పవార్ పార్టీలో నాయకత్వ సమస్య చర్చనీయాంశంగా మారింది. వ్యూహా త్మకంగా పవార్ దానికి బ్రేక్ వేశారు.

జూన్ 10వ తేదీన తన కుమార్తె లోక్ సభ ఎంపీ సుప్రియా సూలే, మాజీ కేంద్రమంత్రి ప్రఫుల్ పటేల్‌లను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమించారు. సుప్రియా నియామకంతో ఆమె శరద్ పవార్‌కు వారసురాలని చెప్పకనే చెప్పినట్టయ్యింది.

సుప్రియా సూలేను ఆ పదవిలో నియమించ టంలో శరద్ పవార్ చాణక్యాన్ని ప్రదర్శించారు. ఆమెకు ఇతర ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర బాధ్యతల్ని అప్పగించారు. అది ప్రస్తుతం అజిత్ పవార్ అడ్డా. దానితో పాటు ఎన్సీపీ ఫ్లోర్ పర్సన్‌గా కూడా నియమించారు. అజిత్ పవార్‌కు పార్టీపై పట్టున్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తున్నారు. ఎన్సీపీ ఆశీస్సులతో దానిని అందు కోవటం ఆయనకు సులువు. పార్టీని చీల్చి బీజేపీలో చేరటం వల్ల తక్షణం ఏమైనా ప్రయోజనం లభించ వచ్చేమో గానీ దీర్ఘకాలం దాని ప్రభావం ఉండదు. తనకు ఎలాంటి అసంతృప్తి లేదని అజిత్ ప్రకటిం చారు. కానీ మహారాష్ట్ర వికాస్ అగాడీ నేతల మద్దతును ఉపసంహరించుకుని తమ వర్గం వాళ్లతో బీజేపీలో చేరతారనే ప్రచారం ఉంది.

అనేక ఆరోపణలతో ఎన్సీపీ నేతలు కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణకు గురవుతున్నారు. వాళ్లు పార్టీని వదిలిపెట్టి బీజేపీ పంచన చేరాలని ప్రయత్నిస్తు

డాక్టర్ పార్థసారథి చిరువోలు

చేరితే వెంటనే అతడు పరిశుద్ధుడు అవుతున్నాడని మమత విమర్శ. కానీ బీజేపీ నుంచి లేదా ఎన్డీయే నుంచి బయటపడినవారిని ప్రతిపక్షాలన్నీ అక్కును చేర్చుకుంటున్నాయి. అతడి కాషాయం అక్కడితో వదిలిపోయిందనే కదా! అదెలా సాధ్యం. నితీశ్ కుమార్ నిన్నటిదాకా ఎన్డీయే భాగస్వామి. కాబట్టి బీజేపీ మీద వచ్చిన ఆరోపణలలో ఆయనకూ భాగస్వామ్యం ఉంటుంది. కానీ ఆయన ఎన్డీయేను వీడిన క్షణం నుంచే ప్రధాని పదవికి ప్రతిపక్షాల నుంచి అభ్యర్థిగా తయారు కాలేదా?

వీళ్లంతా గుర్తించవలసిన అంశం మోదీ బలం ప్రతిపక్షాల అనైక్యతలో లేదు. భారత ప్రజలకు ఆయన పట్ల ఉన్న సానుకూల దృక్పథంలో ఉంది. ఏమైనా దేవెగౌడ చేసిన వ్యాఖ్యకు రాజకీయ నేపథ్యం ఉంది. భారతదేశంలో బిజెపియేతర రాజకీయ పక్షాల అవకాశవాదాన్ని తూర్పార పట్టిన వ్యాఖ్య అది. కాసిన్న పదవులు దొరుకుతాయంటే చాలు మళ్లీ బిజెపితో కలసి నడవడానికి అవి వెనుకాడవన్న హేళన ఉంది. అన్నిటికీ మించి గడచిన మూడు దశాబ్దాలుగా భారత్‌లో బిజెపి అజేయశక్తి అన్న సంగతిని గుర్తించాలన్న ధ్వని ఉంది.

న్నారన్న ప్రచారం సాగుతోంది. ఆ మధ్య సీనియర్ బీజేపీ నేత నారాయణ్ రాణె ఒక వ్యాఖ్య చేశారు. అజిత్ దాదాపు బీజేపీకి బోర్డర్లో ఉన్నారని వ్యాఖ్యా నించారు. ఎప్పుడెప్పుడు అజిత్ ఈ నిర్ణయం తీసుకుంటాడా అని బీజేపీ కూడా ఎదురుచూస్తోంది. ఎన్సీపీ నాయకుల్లో చాలా మంది పైన ఆయన పట్టుంది. 2019లో స్వల్పవ్యవధి ప్రభుత్వంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు.

ప్రతిపక్ష నేతల్లో మమతా బెనర్జీ మునుపట్లా లేరు. ప్రధాని మోదీని గతంలో మాదిరిగా ధాటిగా విమర్శించటం మానుకున్నారు. ప్రతిపక్షపార్టీలను తన అధీనంలోకి తెచ్చుకోవటానికి కేంద్రం సీబీఐ, ఈడీలను వాడుకుంటోందని, అన్ని పార్టీలు కలిసి పోరాడాలని గతంలో ఆమె పిలుపు ఇచ్చి సంచలనం సృష్టించారు.

ప్రతిపక్ష పార్టీల నేతలపై దాడులు జరగటాన్ని ఆమె తప్పుపట్టారు. నేతలు పార్టీ మారి బీజేపీలో చేరితే వారి పునీతులయిపోతారా? మురికి తొలగిపోతుందా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఐక్యత ఒక ఎండమావి. సీపీఎం ఉంటే తాను దూరంగా ఉంటానని మమత హెచ్చరిస్తున్నారు. ఈమె ప్రశ్నకు మళ్లీ ఒక ప్రశ్నతోనే సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. విపక్షాల నుంచి బీజేపీలో

నరేంద్ర మోదీ మీద వ్యతిరేకత తప్ప, ఓట్ల రాజకీయం తప్ప ప్రతిపక్షాలలో మరొక అంశం ఏదీ కనిపించడం లేదన్న విమర్శ ఇప్పటికీ బలంగానే ఉంది. రాహుల్ నాయకత్వం బీజేపీనీ, మోదీనీ ఎదుర్కొనడానికి ఉపయోగపడుతుందా? అన్న అనుమానాలు కూడా బలంగానే ఉన్నాయి. అవినీతి ఆరోపణలతో అరెస్టయిన మంత్రులను, పార్టీల నాయకులను కూడా ఐక్యత పేరుతో ప్రతిపక్షాలన్నీ కోరస్‌గా సమర్థించడం దేశ ప్రజలను విస్తుపోయే టట్టు చేస్తోంది. మనీష్ శిశోదియా దగ్గర నుంచి సెంథిల్ బాలాజీ వరకు ఇదే ధోరణి. వీళ్లంతా గుర్తించవలసిన అంశం మోదీ బలం ప్రతిపక్షాల అనైక్యతలో లేదు. భారత ప్రజలకు ఆయన పట్ల ఉన్న సానుకూల దృక్పథంలో ఉంది. ఏమైనా దేవెగౌడ చేసిన వ్యాఖ్యకు రాజకీయ నేపథ్యం ఉంది. భారతదేశంలో బీజేపీయేతర రాజకీయ పక్షాల అవకాశవాదాన్ని తూర్పార పట్టిన వ్యాఖ్య అది. కాసిన్ని పదవులు దొరుకుతాయంటే చాలు మళ్లీ బీజేపీతో కలసి నడవడానికి అవి వెనుకాడవన్న హేళన ఉంది. అన్నిటికీ మించి గడచిన మూడు దశాబ్దాలుగా భారత్‌లో బీజేపీ అజేయశక్తి అన్న సంగతిని గుర్తించాలన్న ధ్వని ఉంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

తెలంగాణలో ఎన్నికల సమరం మొదలయ్యింది. అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ ప్రచారపర్వం కోసం వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఆరు నెలలు కూడా సమయం లేకపోవడంతో పార్టీల్లో అంతర్గత కుమ్ములాటలకు మొదట ఫుల్‌స్టాప్ పెట్టడంతో పాటు.. ప్రత్యర్థి పార్టీలను దీటుగా ఎదుర్కొనేందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నాయి.

బీఆర్ఎస్‌లో అంతర్గత క

రాష్ట్రంలో ప్రధానంగా త్రిముఖ పోటీ నెలకొంది. అధికార భారత రాష్ట్ర సమితి పార్టీతో పాటు.. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొంది. మూడు పార్టీలూ నువ్వా.. నేనా.. అన్న చందంగానే తమ తమ కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నాయి. సభలు, సమావేశాలు, సదస్సులు, బహిరంగ సభలు, రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, ముఖ్య మంత్రి కేసీఆర్.. ఎన్నికల వ్యూహకర్త, పోలింగ్ ట్రెండ్‌ను అనుకూలంగా మార్చుకునే చాణక్య ఆలోచనలు కలిగిన నాయకుడు అన్న విషయం రాజకీయ విశ్లేషకులు చెప్పే మాట. ఎన్నికలు సమీపిస్తున్నాయనగానే తనదైన శైలిలో వ్యూహాలు సిద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో ఓటర్లను తమవైపు తిప్పుకోవడం, మానసికంగా వాళ్ల ఆలోచనలను ప్రభావితం చేయడం వంటి కార్యాచరణలో దిట్టగా కేసీఆర్‌ను చెప్పుకుంటారు. గడిచిన ఎన్నికల సమయంలో సరిగ్గా ఈ ఆలోచనలు, వ్యూహాలతోనే కేసీఆర్ ప్రత్యర్థి పార్టీలకు కనీస అవకాశం కూడా లేకుండా గట్టెక్కారు. అత్యధిక స్థానాలు గెలుచుకున్నారు. ఆ తర్వాత కూడా వివిధ పార్టీల నుంచి గెలిచిన వాళ్లను బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్ పార్టీ)లో చేర్చుకున్నారు.

అయితే, కేసీఆర్‌కు ఈసారి ఎన్నికలు మాత్రం సవాల్‌గా మారబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు క్షేత్రస్థాయిలో చూసినా, బీఆర్ఎస్‌గా రూపు మార్చుకున్న టీఆర్ఎస్ పార్టీలో చూసినా ఇప్పుడు లేవని అంటున్నారు. గతంలో మాదిరిగా సునాయాసంగా గట్టెక్కే పరిస్థితి లేదని ఘంటాపథంగా చెబుతున్నారు. ఎందుకంటే తెలంగాణ వ్యాప్తంగా ఏ జిల్లాలో చూసినా కారులో కొట్లాటలే కనిపిస్తున్నాయి. అటు.. గ్రామీణ స్థాయిలో చూస్తే సర్కారు వ్యవహార శైలిపై నిస్తేజం అలుముకుందంటున్నారు. దీంతో, ఎన్నికల వేళ రసవత్తర పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ఎక్కడ చూసినా బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సిట్టింగులు, కొత్తగా టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల మధ్య కొట్లాటలు జోరందుకున్నాయి. దీంతో, విపక్షాలతో పోరాడాల్సింది పోయి.. సొంత పార్టీలోనే సర్దుబాట్లు చేయలేక ఇన్‌ఛార్జీలకు తల బొప్పి కడుతోంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పలు నియోజకవర్గాల్లో పార్టీ నేతల మధ్య వైరాలు ముదురుతున్నాయి. అధిష్టానం ముఖ్యులు చేస్తున్న ప్రకటనలతో సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల్లో టికెట్ తమకే నంటూ కొందరు ఆశావహులు చేసుకుంటున్న ప్రచారం స్థానిక ఎమ్మెల్యేలను ఇరుకున పెడుతోంది. అంతటితో ఆగకుండా సొంతంగా ఎవరికి వారే జనంలోకి వెళుతుండడం.. తమ శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ఆశావహులు-సిటింగ్‌లకు మధ్య కుమ్ములాటలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఫలితంగా నియోజకవర్గాల స్థాయిలో నాయకుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. దీంతో, బీఆర్ఎస్ నేతలు వర్గాలుగా విడిపోతున్నారు. ఇక, కొన్ని ప్రాంతాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా అసమ్మతి నేతలు జట్టుకడుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. అంతేకాదు.. మంత్రుల సమక్షంలోనే బాహాబాహీకి దిగిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ అధిష్టానం మాత్రం పెద్దగా స్పందించడం లేదు.

కేసీఆర్ సొంత జిల్లా అయిన ఉమ్మడి మెదక్‌లో మెజారిటీ నియోజకవర్గాల్లో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. పటాన్‌చెరు సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా చిట్కుల్ సర్పంచి కార్యక్రమాలు చేపడుతున్నారు. తనకే టికెట్ వస్తుందని, పెద్దల ఆశీస్సులున్నాయని ప్రచారం చేసుకుంటున్నారు. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. జహీరాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యేను అక్కడి నాయకులు కొందరు వ్యతిరేకిస్తున్నారు. అక్కడి నుంచి ఓ కార్పొరేషన్ చైర్మన్ టికెట్ ఆశిస్తూ నియోజకవర్గంలోకి వస్తున్నారని, దాంతో గ్రూప్ రాజకీయాలు వేడెక్కుతున్నాయని ఎమ్మెల్యే వర్గం ఆరోపిస్తోంది. రామాయంపేట ఎమ్మెల్యేని వ్యతిరేకించే వాళ్లు హైదరాబాద్ నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే కుమారుడిని రంగంలోకి దించారు. దీంతో, ఆ ఎమ్మెల్యే తనయుడు

నియోజకవర్గంలో తరచూ పర్యటిస్తూ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారట. ఇక, ఆయా వర్గాలు ఎవరికి వాళ్లే సోషల్ మీడియా వేదికగా పార్టీ పరువు తీసే స్థాయిలో పరస్పరం పోస్టులు పెట్టడమే కాకుండా దీనిపై పోలీసులకు పరస్పరం ఫిర్యాదులు కూడా చేసుకున్న సందర్భాలున్నాయి. నగరానికి చెందిన ఓ ఎమ్మెల్సీ కూడా మెదక్ నుంచే టికెట్ ఆశిస్తున్నారు. ఈ క్రమంలో తన వర్గాన్ని అక్కడ సిద్ధం చేసుకున్నారని చెబుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎమ్మెల్యేకు, మాజీ మంత్రి అయిన ఓ కార్పొరేషన్ చైర్మన్‌కు మధ్య వర్గపోరు కొనసాగుతోంది. మొదటినుంచీ ఈ పరిస్థితి ఉన్నా.. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇది ఎక్కువయ్యిందంటున్నారు. ఇక, వయోభారంతో బాధపడుతున్న అక్కడి ఎమ్మెల్యేని తప్పించే ఆలోచనలో బీఆర్ఎస్ నాయకత్వం ఉందని ప్రచారం చేస్తున్నారు. అయితే, అది వాస్తవమేనా, పోటీవర్గం చేస్తున్న ప్రచారమా అన్నది తేలాల్సి ఉంది.

ఖమ్మం జిల్లాలో చూస్తే.. పాలేరులో సిట్టింగ్ ఎమ్మెల్యేకు, అక్కడి స్థానిక మాజీ మంత్రికి మధ్య గట్టి పోటీ నెలకొంది. ఎవరికి వాళ్లే వర్గాలుగా విడిపోయి కార్యక్రమాలు చేపడుతున్నారు. నియోజక వర్గానికి చెందిన మాజీ మంత్రి గ్యాప్ లేకుండా క్యాడర్‌ను కలిసేందుకు నిత్యం ఏదో ఒక కార్యక్ర మంలో పాల్గొంటున్నారు. ఇక, అటు కొత్తగూడెంలో వర్గ పోరు కూడా తారస్థాయికి చేరింది. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే సీటు తనదేనని ధీమాగా ఉన్నారు. కానీ, ఆయనకు పోటీగా మాజీ ఎమ్మెల్యే రంగంలోకి దిగారు. అంతేకాదు.. ఆరోగ్య శాఖ డైరెక్టర్‌గా బాధ్యతల్లో ఉన్న ఓ ఉన్నతాధికారి కూడా సీఎం కేసీఆర్ ఆశీస్సులు తనకే ఉన్నాయని చెబుతున్నారు. యేడాది కాలంగా తన సొంత ట్రస్ట్ పేరుతో సేవా కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. సీఎం ఆదేశిస్తే ఉద్యోగానికి రాజీనామా చేసి మరీ రాజకీయాల్లోకి వస్తానంటూ బహిరంగ ప్రకటనలు కూడా చేస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో చూస్తే... జనగామ ఎమ్మెల్యే, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ఇద్దరికీ సొంత పార్టీలోనే కుంపట్లు తయారయ్యాయి. జనగామ నియోజకవర్గంపై ఓ ఎమ్మెల్సీ కన్నేశారు. టికెట్ ఖాయమని సన్నిహితులకు నమ్మకంగా చెబుతున్నారు. ఇటీవల రజక సంఘం జిల్లా మహాసభకు ఖర్చును ఆ ఎమ్మెల్సీయే భరించారని చెబుతున్నారు. ఇక, జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే అనుచరులను కూడా ఆ ఎమ్మెల్సీ రహస్యంగా వెళ్లి కలుస్తున్నారని చెప్పు కుంటున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యేకు బదులుగా తన కూతురికి టికెట్ ఇప్పించుకోవాలని అదే నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. విస్తృతంగా పర్యటనలు కూడా చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. మహబూబాబాద్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు పోటీగా ప్రస్తుత ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. అధిష్టానం వద్ద ఈ మేరకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఎంపీ తండ్రి, మాజీ మంత్రి కేసీఆర్ దగ్గర పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. ఇక, భూపాలపల్లిలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ అయిన సీనియర్ నేత మధ్య టికెట్ ఫైట్ నడుస్తోంది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... ఖానాపూర్ మహిళా ఎమ్మెల్యేకు, సొంతపార్టీకే చెందిన ఓ గిరిజన నేతకు మధ్య విభేదాలు తారస్థాయికి చేరిపోయాయి. ఆయన ఏకంగా ప్రత్యేకంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అదే నియోజకవర్గానికి చెందిన మరికొందరు నాయకులతో పాటు.. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సైతం స్థానిక ఎమ్మెల్యేను పట్టించుకోకుండా సొంతంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇక్కడ రెండు సార్లు గెలిచిన ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇంతమంది కార్యకలాపాలు చేపడుతున్నా అధిష్టానం మౌనంగా ఉండటం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇక, అదిలాబాద్‌లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. టికెట్ తనకేనంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. బోథ్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా.. మాజీ ఎంపీ, నేరడిగొండ మండల జెడ్పీటీసీ ఏకతాటిపైకి వచ్చి పని చేస్తున్నారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. ఆయన పట్ల పార్టీలో, ప్రజల్లోనూ తీవ్ర వ్యతిరేకత ఉందని చెబుతున్నారు. దీంతో ఆయనకు వ్యతిరేకంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బోధన్‌లో పాగా వేయాలని చూస్తున్న ఎంఐఎం నేతలు అక్కడి బీఆర్ఎస్ సిటింగ్ ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకుంటు న్నారని చెబుతున్నారు. కానీ, బీఆర్ఎస్ అధిష్టానం మాత్రం చూసీ చూడనట్లు వదిలేయడం పట్ల స్థానికంగా విమర్శలు వస్తున్నాయి.

అటు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిస్థితి చూస్తే.. సిరిసిల్ల జిల్లా వేములవాడ సిట్టింగ్ ఎమ్మెల్యేకు పోటీగా మరో ఇద్దరు సీనియర్ నేతలు టికెట్ కోసం సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో మంత్రి కేటీఆర్ పాల్గొనే సమావేశాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు కాకుండా... ఆయన అసమ్మతి నేత ఒకరికి ప్రాధాన్యం లభిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. మంథని నియోజకవర్గంలో టికెట్ ఆశిస్తున్న జెడ్పీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ వర్గాల మధ్య పోరు ఉధృతంగా సాగుతోంది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. జగిత్యాలలో జెడ్పీ చైర్‌పర్సన్, సిట్టింగ్ ఎమ్మెల్యే మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయని చెబుతున్నారు.

ఇదే పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో కొనసాగుతోంది. అయితే పార్టీ అధిష్టానం మాత్రం ఇవేమీ పట్టించుకోకపోగా.. ఈ అంశంపై మౌనం ప్రదర్శిస్తోంది. అంతేకాదు, కొన్నిచోట్ల హైకమాండే వెనకుండి ప్రోత్సహిస్తుందనే ప్రచారం కూడా సాగుతోంది. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో తీవ్రంగా కష్టపడాల్సిన అవసరం నెలకొంది. ఈ పరిస్థితులను విపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ ఒడిసిపట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

మోదీ 'నవ' వసంతాల చేయూత

కేంద్రంలోని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరి పాలన అందిస్తూ దేశాన్ని ప్రగతిపథాన నడిపిస్తోంది. అన్ని వర్గాల సాధికారత, అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తోంది. అన్ని రాష్ట్రాల పట్ల సమభావంతో వాటి అభివృద్ధికి చేయూతనిస్తోంది. ఆ కోణంలోనే విభజిత ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేసి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తోంది.

నరేంద్రమోదీ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సాధికారత, అభ్యున్నతి లక్ష్యంగా పాటు పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణంతో పాటు జాతీయ విద్యాసంస్థలు నెలకొల్పింది. వివిధ రంగాలలో మౌలిక సదుపాయాల మెరుగుకు భారీగా నిధులు మంజూరు చేస్తోంది. ఈ మోదీ తొమ్మిదేళ్ల పాలన నేపథ్యంలో, దేశంలోని అన్ని ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో మే 30 నుంచి జూన్ 30 వరకు విజయోత్సవాలు జరుగుతున్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్రంలో పర్యటించి ఈ ఉత్సవాలలో పాల్గొం టున్నారు. కేంద్రం రాష్ట్రానికి చేకూరుస్తున్న లబ్ధిని సమీక్షించుకుంటే....

పేదలకు ఇళ్లు

నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ ప్రాంత పేదలకు 21,32, 343, గ్రామీణ ప్రాంత పేదలకు 2,48,682 ఇల్లు మంజూరు చేసింది. రాష్ట్రంలోని పట్టణప్రాంత పేదల గృహాల నిర్మాణం కోసం ఇప్పటివరకు రూ. 18,645 కోట్లు ఇచ్చింది.

ఆహార భద్రత

కరోనా సమయంలో ఏప్రిల్ 2020 నుంచి డిసెంబర్ 2022 వరకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2.68 కోట్ల మందికి 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఉచితంగా పంపిణి చేసింది. 2023 జనవరి నుంచి ఈ పథకం కింద పూర్తి ఉచితంగా పంపిణీ జరుగుతోంది.

పోషణ అభియాన్

పోషణ అభియాన్ కింద రాష్ట్రంలోని 55,639 అంగనవాడి కేంద్రాల్లో 27,25,217 మంది పిల్లలు, యుక్తవయస్సులో ఉన్న బాలికలు, గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు ఉచితంగా పోషకారం పంపిణీ చేస్తున్నారు. ప్రధాన మంత్రి మాతృవందన యోజన కింద 2017 నుండి ఇప్పటివరకు సుమారు 14.33 లక్షల మంది తల్లులకు రూ.647 కోట్లు నేరుగా వారి ఖాతాలకు జమ చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళల కోసం 200 ఉజ్వల గృహాలు, 21 స్వధార్ గృహాలు ఏర్పాటయ్యాయి. 2015 నుండి 2023 వరకు హింసకు గురైన 37,582 మహిళలను వన్ స్టాప్ సెంటర్ల ద్వారా ఆదుకున్నారు. సఖీనివాస్ పథకం కింద 12 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాట య్యాయి.

స్వచ్ఛ భారత్ మిషన్

రాష్ట్రంలో 6830 గ్రామాలు బహిరంగ మల మూత్ర విసర్జన రహితంగా మారాయి. 7489 గ్రామాల్లో ఘనవ్యర్థాల నిర్వహణ వ్యవస్థ ఏర్పాటైంది. 42,39,300 వ్యక్తిగత మరుగు దొడ్లు, 14,605 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు నిర్మించారు.

గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు

జల్ జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలో 2019 నుండి ఇప్పటి వరకు 35.88 లక్షల గ్రామీణ గృహాలకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. నాలుగేళ్లలో 7750 కోట్ల రూపాయలు విడుదల య్యాయి. నేషనల్ హెల్త్ మిషన్ కింద కేవలం 2019-22 మధ్య రూ. 3412 కోట్లు ఖర్చు చేసింది. కొత్తగా ఏడు ఈఎన్ఐ ఆస్పత్రులు నిర్మాణానికి, మూడు ఆస్పత్రుల పునర్నిర్మాణానికి నిధులు విడుదయ్యాయి. జాతీయ అర్బన్ మిషన్ కింద, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో దాదాపు 6 వేల పోస్టులు భర్తీ చేశారు. ఈ మిషన్ కింద 110 హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాలు ఏర్పాట య్యాయి. ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద అనంతపురం వైద్య కళాశాల అభివృద్ధికి రూ.240 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రూ.1000 కోట్లతో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు, కొత్తగా 17 వైద్య కళాశాలలకు, మూడు నర్సింగ్ కళాశాలలకు కేంద్రం అనుమతించింది.

రైతులకు చేయూత

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా సుమారు 60.80లక్షల మంది రైతులకు సంవత్సరానికి రూ. 6000 రూపాయలు వంతున

పెట్టుబడి సాయం అందించారు. 1930 గ్రామాలకు సంపూర్ణ బీమా గ్రామ యోజన వర్తింపచేశారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన కింద 1.36 లక్ష హెక్టర్లకు బిందుసేద్యం అందుతోంది. అనంతపురం జిల్లాలోని సదరన్ రీజియన్ ఫార్మ్ మెషినరీ

ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా 4000 మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. రైతులు తమ పంటలను సరసమైన ధరలకు అమ్ముకునేందుకు రాష్ట్రంలో 33 వ్యవసాయ మార్కెట్లకు ఈ-నామ్ వసతి కల్పించారు. కడప జిల్లా మైదుకూరు, నెల్లూరు జిల్లా ఆత్మకూరులో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన

దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ద్వారా రాష్ట్రంలోని 1,06,528 మంది గ్రామీణ యువతకు శిక్షణ అందించి 73,925 మందికి ఉపాధి కల్పించారు. 2014 నుండి ఇప్పటి వరకు ఏ రాష్ట్రానికి లేని విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.55 వేల కోట్లు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వం.

విద్యుత్ రంగం

ఈ మధ్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన, సమగ్ర విద్యుత్తు అభివృద్ధి పథకాల ద్వారా 2017-19 కాలంలో 1,882 కోట్లతో ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్తును అందించే వ్యవస్థ ఏర్పాటైంది. ఉజాలా పథకం కింద సుమారు 2.21 కోట్ల ఎల్ఈడీ బల్బుల పంపిణీ జరిగింది. సౌభాగ్య పథకం ద్వారా 1.82 లక్షల గృహాలకు విద్యుత్ కనెక్షన్లు అందచేశారు.

జాతీయ రహదారులు

2014 నాటికి రాష్ట్రంలో 4193 కి.మీ.జాతీయ రహదారులు ఉండగా, మోదీ ప్రభుత్వం డిసెంబర్ 2022 నాటికి 8744 కిలోమీటర్ల రహదారులు అభివృద్ధి చేసింది. 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2023 వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా 3273 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు నిర్మించింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర రహదారులు మౌలిక సదుపాయాల నిధి, సేతుబంధన్ పథకాల కింద గత మూడు సంవత్సరాల్లో రూ.1552.35 కోట్లు అందచేసింది.

రైల్వే రంగం

రాష్ట్రానికి 2009-2014 లో ఉన్న రూ. 886 కోట్ల వార్షిక సగటు రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2014-2019 మధ్య రూ. 2830 కోట్లకు పెరిగాయి. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ మంజూరైంది. విశాఖపట్నం- సికింద్రాబాద్, సికింద్రాబాద్-తిరుపతి మధ్య రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభమయ్యాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న నంద్యాల-ఎర్రగుంట్ల రైల్వే ప్రాజెక్టు పూర్తి కాగా, భద్రాచలం- కొవ్వూరు, శ్రీకాళహస్తి-నడికుడి, కోటిపల్లి-నరసాపురం, రాయదుర్గం- రాయచూరు రైల్వే ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందిస్తోంది.

విమానయానం

కడప, తిరుపతి విమానాశ్రయాలలో రన్‌వేల విస్తరణ, విజయవాడ విమానాశ్రయంలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం. విశాఖ విమానాశ్రయంలో టెర్మినల్ బిల్డింగ్ విస్తరణ చేపట్టారు. తిరుపతి, విశాఖ, విజయవాడ విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో కొత్త విమానాశ్రయ నిర్మాణం. కడప, రాజమండ్రి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ విమానాశ్రయాల మౌలిక వసతులు అభివృద్ధి కోసం 2017 నుండి 2023 వరకు రూ.902.62 కోట్లు ఖర్చుచేశారు. విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి అనుమతి మంజూరైంది.

నౌకాశ్రయాలు...

ఓడరేవుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సాగరమాల పథకం కింద రూ.2500 కోట్లతో 14 ప్రాజెక్టులు నిర్మాణం. 8 ఫిషింగ్ హార్బర్లు, 3 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు అభివృద్ధి చేపట్టారు. విశాఖపట్నం పోర్టులో రూ.30 కోట్లతో తీరప్రాంత బెర్త్ నిర్మితమైంది. తూర్పుగోదావరి జిల్లాలో ఉప్పాడ, ప్రకాశం జిల్లాలో వోడరేవు, కృష్ణాజిల్లా మచిలీపట్నం, గుంటూరు జిల్లా నిజాంపట్నంలో నాలుగు ఫిషింగ్ హార్బర్లు. విశాఖపట్నం జిల్లా భీమిలి, రాజయ్యపేట, విజయనగరం జిల్లా చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు నిధులు విడుదలయ్యాయి. శ్రీకాకుళం జిల్లా పలాస, పాలకొండలో మూడు మైరైన్ ఆక్వా హబ్‌ల ఏర్పాటయ్యాయి.

స్మార్ట్ సిటీ పథకం

విశాఖపట్నం నగరానికి రూ.2077.23 కోట్ల విలువైన 62 ప్రాజెక్టులు, కాకినాడకు 99 ప్రాజెక్టులు (రూ.1938.99 కోట్లు), తిరుపతికి 87 ప్రాజెక్టులు, (రూ.1695.70 కోట్లు), అమరావతికి 21

వేల్లూరు జయప్రకాష్ నారాయణ

ప్రాజెక్టులు (రూ.2046 కోట్లు) మంజూరయ్యాయి. అమృత్ పథకం కింద 32 పట్టణాలలో రూ3,334 కోట్లతో మంచినీటి కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల పనులు చేపట్టారు.

సమగ్ర శిక్షా అభియాన్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి, ఉపాధ్యాయుల శిక్షణకు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల ఉచిత పంపిణీకి గత మూడు సంవత్సరాల్లో కేంద్రం రూ.2420 కోట్లు మంజూరు చేసింది. 4,93,075 బౌద్ధ, క్రిస్టియన్, జైన్, ముస్లిం, పార్సీ, సిక్కు మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్, మెరిట్- కమ్-మీన్స్ స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందజేసింది.

గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహించడం కోసం రాష్ట్రంలో 13 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించారు.415 వన్ ధన్ వికాస్ కేంద్ర సమూహాలు కేటాయించి 152 క్లస్టర్లు ఏర్పాటు చేయడంతో 1,23,258 మంది గిరిజనులు ప్రయోజనం పొందారు. లంబసింగిలో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మితమైంది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద మత్స్యకారులకు 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు పీఎంఎంఎస్‌వై కింద రూ. 655.38 కోట్లు మంజూరయ్యాయి.

ముద్రా యోజన

ముద్రా యోజన ద్వారా రాష్ట్రంలో 60.82 లక్షల మందికి రూ.82,017 కోట్ల రుణ సాయం. డీడీయూ-జీకేవై ద్వారా గత ఆరేళ్లలో 82 వేల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 2,38,850 ఎంఎస్ఎంఈ లకు ఈసీఎల్‌జీఎస్ కింద 9250 కోట్ల రుణం మంజూరు చేసింది. ఈ-శ్రమ్ ద్వారా రాష్ట్రంలోని 79,54,498 అసంఘటిత రంగంలోని కార్మికులకు ఆర్థిక భద్రతతో పాటు సంఘటితరంగ కార్మికులతో సమానంగా ప్రయోజనాలు కల్పించారు. ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్-ధన్ పథకం కింద 1,70,262 మందికి లబ్ధి కలిగింది.

వ్యాసకర్త: ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ.

సకల గుణ భూషణుడు విభీషణుడు

విభీషణుడు లంకాధినేత రావణాసురునికి తమ్ముడు. విశ్రవసు, కైకసిలకు పుట్టిన మూడవ కుమారుడు.శైలూషడనే గంధర్వరాజు కూతురు సరమ ఈతని భార్య. సీతను అపహరించిన రావణుడికి పలు విధాల హితవు పలికి, ఆమెను రామునికి అప్పగించవలసిందిగా చెప్పి చూశాడు. రావణుడు ఆతని సలహాను పాటించకపోగా అవమానిస్తాడు. దాంతో విభీషణుడు రాముని శరణు వేడుతాడు. రామరావణ యుద్ధ సమయంలో రాముడికి అన్న ఆయువుపట్టు చెప్పి అన్న వధకు కారణం అయ్యాడు. రావణుడి తర్వాత లంకా సామ్రా జ్యానికి రాజు అయ్యాడు.

రాక్షసకులంలో జన్మించినా రత్నంగా, ధార్మిక జగతిలో శిరోమణిగా, రామాయణ గాథలో కీలకమైన వ్యక్తిగా సమాజానికి పరిచయమైన విభీషణుని మనోవిజ్ఞానం అత్యద్భుతం, భావితరా లకు ఆదర్శం. శ్రీరామచంద్రునికి అత్యంత ఆప్తుడు.

ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గక, ఎంతటి భోగాలకు ఆకర్షితుడు కాక ఏమాత్రం సడలక వ్యక్తిత్వంతో ధర్మ సాధన చేసి మహోన్నతుడయ్యాడు. తన కుటుంబం, లంకానగరం, అగ్ర జుడు రావణుడూ ధర్మం నీడలో బత కాలని కాంక్షించి దానిని కొనసాగించడం కోసం అహర్నిశలూ తపించాడు. బంగారు లంకను స్థాపించిన రావణు డంటే విభీష ణునికి అభిమానం, ప్రేమ, గౌరవం. రావణుడు అన్న అయినందుకు ఒకింత గర్వం. కానీ ఒక స్త్రీ వ్యామోహంతో లంకాపతనానికి పూను కున్నందుకు రావణుని వారించిన తీరు ధర్మజగతిలో ఓ మైలురాయి. మహావీరుడూ, ధర్మశాస్త్ర, నీతిశాస్త్ర సారమెరిగినవాడూ, సకల కళలలో ప్రావీణ్యం గలవాడూ, లంకను సర్వస్వతంత్ర సామ్రాజ్యంగా నిలబెట్టిన చక్రవర్తి.

రావణుడు దండకారణ్యం నుంచి సీతాపహరణం చేసుకొని వచ్చాడన్న వార్త వినగానే ఆగామి రోజుల్లో జరుగబోయే పీడను శంకించిన విభీషణుడు రావణుడు చనిపోయేంతవరకు ఆయన చేస్తున్న అధర్మయ క్రియను ఎత్తిచూపుతూనే ఉన్నాడు. తీరుమార్చుకోవా లని బతిమాలాడూ, వాదించాడూ, చర్చించాడూ, హెచ్చరించాడు. అయినా రావణుడు పంతం వీడలేదు.

సీతాన్వేషణకు లంక చేరిన హనుమ ధర్మబోధ చేయబోగా ఆగ్రహించిన రావణుడు ఆయనను తుద ముట్టించాలని ఆదేశించినప్పుడు, 'దూతను చంపడం అత్యంత దుర్మార్గమనీ, కాకపోతే అతను తమకు చేసిన నష్టానికి గానూ ఏదైనా శిక్ష విధించి వది లేయాలి. ప్రశాంతంగా ఆలోచించు! నీ శత్రువుకు నీవేంటో తెలియాలంటే దూతను వదిలేయడమే ధర్మం' అని విభీషణుడు సమాధాన పరుస్తాడు.

'స్త్రీ వల్లే ధనం, కీర్తి వస్తాయి. స్త్రీ వల్లే సర్వం తుడిచిపెట్టుకుపోతుంది. దేవతలకు కూడా లభించని అమరసుఖాలు మన లంకలో ఉన్నాయి. వాటిని అనుభవించే అదృష్టాన్నీ చేజేతులా పాడుచేసుకోవద్దు. నిన్నే నమ్ముకొని ఉన్న లంకానగరవాసుల్ని ఒక స్త్రీ కారణంగా మృత్యుఒడిలోకి నెట్టొద్దు. నేను నీకు ఆప్తుడనూ, మంత్రినీ. అహాన్ని వదిలి సీతమ్మను సగౌరవంగా శ్రీరామునికి అప్పగిద్దాం. అన్నింటినీ

లోకం తీరు

❋ తాత్వి'కత' ❋

ఒకసారి వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా వానలు కురిసి, ముసురు పట్టేసరికి పొలాలు నీటిలో మునిగాయి. ఇళ్లు తడిసి ముద్దయ్యాయి. ఊళ్లోకి నీరొచ్చి వీధులు బురదతో నిండాయి.

పొలానికి వెళ్లిన ఒక రైతు నీట మునిగిన పంటచేలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నాడు. శ్రమంతా బూడి దలో పోసిన పన్నీరయిందన్న ఉ క్రోషంతో ఆకాశం వైపు చూసి "ఛీ! చెత్త కాలం. పంటంతా నాశన మయ్యింది. ఈ కాలంలో అన్నీ కష్టాలే. జారు, బురద, ఇంటి గోడలు, పై కప్పులు కూలిపోవడం, పంటల నాశనం. అన్నీ ఇబ్బందే. ఇంత క్రూరమైన కాలం మరొకటి లేదు" అని అరిచాడు.

ఆ మాటలు విన్న వేసవి కాలం ఫక్కున

నవ్వింది.

ఆ నవ్వు చూసిన వర్షాకాలం "ఎందుకా నవ్వు? పోయినసారి ఎండలు మండినప్పుడు నిన్నూ ఒకడు తిట్టాడు. నేను నీలా నవ్వలేదప్పుడు" అంది.

"నన్నెందుకు తిడతాడు. నేనేం అపకారం చేశాను" అడిగింది వేసవికాలం.

"ఒకడు వడదెబ్బ తగిలి స్పృహ తప్పాడు. లేచి కూర్చున్నాక 'దరిద్రగొట్టు కాలం. ఒకటే మండే ఎండలు. చెరువులు, బావుల్ని

దోర్బల పూర్ణిమాస్వాతి

సమూలంగా నాశనం చేసే కోపాన్ని విడిచిపెట్టు. అన్నింటికీ ఆలవాలమైన ధర్మాన్ని పాటించు. కోపాన్నీ అహాన్ని, మైథిలినీ వదిలి రావణుడు కీర్తిని పొందాలనీ, అధర్మాన్ని వీడి ధర్మమార్గంలో నడవాలనీ భావించే ఈ విభీషణుడు నీ మంచే కోరుకుంటాడ'ని ప్రాధేయపడతాడు.

రావణుని మిగతా సోదరులూ, కుమారులు, రావణుని వైభవాన్ని చాటుతున్నామనుకొని రావణున్ని రెచ్చగొట్టడాన్ని సహించలేక 'రాచధర్మాన్ని నిలబెట్టాలనుకుంటే రాజుకు మంచే చెప్పాలి. అది కఠినంగా ఉన్నా సరే. అధర్మంతో రాక్షస వినాశనానికి పూనుకునే చర్యలను సమర్థించడం ఎంత మాత్రం మంచిది' కాదు అని హెచ్చరించాడు.

ఇలా ఎంతగానో చెప్పి అలసిన విభీషణుడు అక్కడ ఇమడలేక 'ధర్మమే నిలబడుతుందనీ, న్యాయమే గెలుస్తుంది' అని పరిమిత అనుచరులతో రాముని శరణు వేడాడు.అయితే శత్రు శిబిరం నుంచి వచ్చిన విభీషణుడికి ఆశ్రయం ఇవ్వడం సరికాదని అంగదుడు, సుగ్రీవుడు, ఇతర వానర ప్రముఖులు అభిప్రాయ పడగా, 'నీ అభిప్రాయం ఏమిటి అన్నట్లు' రాముడు హనుమ వంక చూస్తాడు. 'ఇవతలవారికి అపకారం చేసే బుద్ధితో వచ్చి ఆకాశంలో నిలబడిన వాడైతే ఆయన ముఖం అంత తేజోవంతంగా,నిర్మలంగా, ప్రశాంతంగా ఉండదు. అంత ధైర్యంగా నిలబడలేడు. ఆ ముఖంలో ఎలాంటి దోషభావం కానీ, శఠుడికి ఉండే బుద్ధికానీ కనపడడం లేదు. ఆయన మాటలలో దోషం ఎంచడానికి నాకు ఏమీ కనపడలేదు. ఇలాంటప్పుడు ఆయనలో వేరొక భావాన్ని ఆపాదించి శరణాగతిని తిరస్కరించవలసిన అగత్యం ఉందని అనుకోవడం లేదు. విభీషణుడికి మీ పౌరుష పరాక్రమాల గురించి, మీ ధర్మం గురించి, అటు అన్న పౌరుషమూ తెలుసు. మీ పౌరుష పరాక్రమాల ముందు రావణుడు నిలవులేడని విభీషణుడు నిర్ణయానికి వచ్చాడు. అలాగే, మీరు వాలిని సంహరించి సుగ్రీవుడికి పట్టాభిషేకం చేసిన విషయాన్ని విభీషణుడు విన్నాడు. అధర్మాత్ముడిని సంహరించి ధర్మాత్ముడికి పట్టాభిషేకం చేస్తారు అని నమ్మి ఇక్కడికి వచ్చాడు. మీరు ఆయనకి శరణు ఇవ్వవచ్చు అని నేను అనుకుంటున్నాను' అని వివరించాడు.

విభీషణుడు అందరి నమ్మకాన్నీ నిలబెడుతూ రావణుని జయించడానికి అనేక ఉపాయాలూ, రహస్యాలను రామునికి తెలిపి సహకరించాడు. చివరగా రావణుడు నేలకొరగడం చూసి తట్టుకోలేక విలపించాడు. అనుకున్నదంతా అయ్యిందనీ, ఒక స్త్రీ వ్యామోహంతో రావణుడంతటి వాడూ, అనంతమైన లంక పతనం అయ్యిందనీ బాధపడి రావణునికి అంతిమ సంస్కారం చేసి సద్గతులకై ప్రార్థించాడు విభీషణుడు. ★

ఎండబెట్టింది. ఒకటే వడగాల్పులు. ఎటూ వెళ్లలేము. తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకడం లేదు' అన్నాడు. అయినా నేను నీలా నవ్వలేదు" అంది వర్షాకాలం. ఆ మాటలు విన్న శీతాకాలం నవ్వు ఆపుకోలేక వాటి ముందుకొచ్చింది. "అలా అన్నాడా?" అడిగింది ఆశ్చర్యంగా.

"ఎందుకంత ఆశ్చర్యం? నవ్వు ఆపుకున్నది చాలు. నిన్నూ ఒకడు అన్నాడులే. నేను విన్నాను" అని చెప్పింది వేసవికాలం.

"నేనేం పాపం చేసాను?" అడిగింది శీతాకాలం.

"చలికి వణికిపోతున్న ఒకడు 'ఇదేమిటమ్మా ఇంత చెత్త కాలం. తొందరగా పొద్దుపోతుంది. ఎప్పటికీ తెల్లారదు. ఒకటే వణుకు, జలుబు. ఏ పనీ చెయ్యకుండా వేడికోసం కాసుకుంటే పనులెలా అవుతాయి. ఈకాలం ఎంత తొందరగా పొతే అంత మంచిది' అన్నాడమ్మా" చెప్పింది వేసవి కాలం.

వర్షాకాలం నవ్వాపుకోలేక "నీకూ అయిందా సత్కారం? అయితే మనం ఒకరి గురించి మరొకరు దెప్పుకోనక్కరలేదు" అంది.

అప్పుడు మూడు కాలాలూ తమ తప్పు తెలుసుకున్నాయి.

లోకులు కాకులు. ఎవరికి తోచింది వాళ్లు అంటూ ఉంటారు. పట్టించుకుంటే కాలం కూడా ముందుకు సాగలేదు. ★

❋ 'మొక్క'బడి ❋

సర్వం విషహరం 'కుప్పింటాకు'

మన చుట్టు గల పరిసరాలలో ఎన్నో రకాల మొక్కలను చూస్తూంటాం. వాటిలో కొన్ని మొక్కలు విషపూరితం. మరికొన్ని ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవి ఉంటాయి. అలాంటి వాటిలో కుప్పింటాకు ఒకటి.దీనిని పిప్పింటాకు, హరిత మంజిరి, నురి పిండి అనీ పిలుస్తారు. ఇది అరుదుగా దొరికే మొక్క. దీనివల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం..

పురాతన కాలంనుండి ఆయుర్వేదంలో కుప్పింటాకును ఉపయోగిస్తున్నారు. ఈ మొక్క ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడంవల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ఈ మొక్క ఆకుల నుండి తీసినరసంలో నిమ్మరసం కలిపి చర్మానికి రాయడం వల్ల గజ్జి, తామర వంటి వాటితో పాటు దురదలు, దద్దుర్లు తగ్గుతాయి. పురుగులు, తేలు వంటి వంటివి కుట్టినప్పుడు ఈ ఆకుల రసాన్ని రాస్తే ప్రాణాంతకంగా మారకుండా

ఉంటాయి. గోరుచుట్టును తగ్గించడంలోనూ కుప్పింటాకు ఎంతో సహాయపడుతుంది.

ఈ ఆకుల రసంలో, పసుపు కలిపి గోరు చూట్టూ రాసి కట్టుకట్టడం వల్ల గోరు చుట్టు సమస్య తగ్గుతుంది. ఈ ఆకుల రసంలో వెన్న కలిపి తీసుకోవడం వల్ల మూర్ఛ వ్యాధి తగ్గుతుంది. కీళ్ల నొప్పులతో పాటు తలనొప్పిని తగ్గించడంలోనూ కుప్పింటాకు ఉపయోగపడుతుంది. ఈ రసాన్ని నుదుటిపై రాసుకోవడం వల్ల తలనొప్పి త్వరగా తగ్గుతుంది. ఈ మొక్క పంటి నొప్పిని తగ్గిస్తుంది. అందుకే దీనిని పిప్పింటి ఆకు అని అంటారు.గ్లాస్ నీళ్లలో ఈ ఆకులు వేసి మరిగించి రాత్రంతాఉంచాలి. మరునాడు రోజు ఉదయాన్నే వడకట్టి తాగితే పన్ను నొప్పి తగ్గుతుంది. పంటి నొప్పిలన్నిటికీ ఇది మంచి ఔషధంగా పని చేస్తుంది. ఈ మొక్క వేర్లతో పళ్లను తోమితే దంతాలు తెల్లపడతాయి. చిగుళ్లనుంచి రక్తస్రావం ఆగిపోతుంది. నిద్రపోయే ముందు రెండు స్పూన్ల పిప్పింటాకు రసాన్ని తాగితే విరేచనం సాఫీగా అవుతూ మలబద్ధకనివారణ మవుతుంది. నులి పురుగులు కొట్టుకు పోతాయి.. కళ్లు ఎర్రబడటం, జ్వరం, వాంతులు, కఫం లాంటి వ్యాధులకు ఆయుర్వేద ముందుగా పిప్పింటాకు ఉపయోగిస్తారు. శ్వాస వ్యవస్థ బాగా పనిచేస్తుంది. కామెర్లకు కుడా ఈ కుప్పింటాకును ఉపయోగిస్తారు.

రెండు స్పూన్లు పిప్పింటాకు రసాన్ని నిద్ర పోయే ముందు తాగితే మల బద్ధకం, నులి పురుగులు అన్ని కొట్టుకు పోతాయి. విరోచనం సాఫిగా అవడమే కాక శరీరం శుభ్రం అవడానికి సహాయపడుతుంది.కురుపులు, మొటిమెలు, అవాంఛిత రోమాలు పోవడానికి కుప్పింట ఆకు, రాళ్ల ఉప్పు, పసుపు, నూరి రాస్తే త్వరగా నయం అవుతాయి. ఇది ఎటువంటి నేలలోనైనా సులువుగా పెరుగుతుంది. రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో, పొలాల దగ్గర, చేల దగ్గర ఎక్కడపడితే అక్కడ ఈ మొక్క పెరుగుతుంది కాబట్టి పెరట్లో నాటుకుంటే పనికి వస్తుంది. ★

ఇప్పుడు అర్థం అవుతోంది. ఎన్ని రకాల ప్రచారాలు జరిగినా, ఎన్ని ప్రయాణాలు చేసినా, ఆయన దృష్టి నుండి ఏదీ తప్పించుకుపోదు అని. ఆ రోజు రాత్రి రామకృష్ణ రిత్విక్‌ని పిలిచాడు.

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు.

"మీది ఏ ప్రాంతం?"

"గుంటూరు జిల్లా సర్".

"ఎప్పటి నుంచి గోవింద్ పత్రికకి రాస్తున్నావు?"

"ముప్పై సంవత్సరాలు దాటుతోంది".

"ఆ మధ్య కాలంలో నేను పత్రిక చదవటం కుదరలేదు. ఎయిటీస్‌కి ముందు రెగ్యులర్‌గా చదివేవాడ్ని... నీకు ఎలాంటి రచనలంటే ఇష్టం?"

"సెంటిమెంట్ సర్. కాస్త భావుకత ఇష్టం. అలాగే మానవీయ కోణం అంటే ఇష్టం".

"ఎంతవరకు చదువుకున్నావు?"

"ఇంటర్ మీడియట్ తర్వాత ఎప్పుడో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసాను సర్".

"చదువుకీ, రచనకీ సంబంధం లేదు రిత్విక్... అసలు ఏమీ చదువుకోని వారు కూడా గొప్ప తత్వాలు రాసారు. కావలసింది అనుభవం. జీవితాన్ని గురించిన ఎరుక కంటే అనుభవం ఏముంటుంది!"

"అవును సర్".

"కొంతమంది వస్తున్న టెక్నాలజీని అంత త్వరగా ఆహ్వానించలేరు. నిన్నటి వన్నీపోతున్నాయి అని గోల చేస్తారు. వారు మళ్లీ అన్నీ వాడుకుంటారు. కాకపోతే ఒక్కొక్కరికి ఒక్కో టాలెంట్ వుంటుంది. దాంతో బండి లాగిస్తుంటారు. అవునా?"

రిత్విక్ మాట్లాడలేదు.

"నాతో డిఫర్ అవుతున్నావా?"

"మీరు మాట్లాడుతుంటే వినాలనుంది సర్. ఇప్పుడు నేను చర్చకి సిద్ధంగా లేను. మీ అనుభవం నుండి నేను నేర్చుకోవాలనుకుంటున్నాను".

ఆయన తలూపాడు.

"మీ కుటుంబం గురించి చెప్పు" అన్నారాయన.

క్లుప్తంగా చెప్పాడు.

"ఆర్ యూ హ్యాపీ" అన్నాడు సూటిగా...

"సంతోషంగా వున్నాను సర్. వుండటానికి ప్రయత్నం చేస్తుంటాను".

"గూడ్" అన్నాడు.

ఆయన తనని అంచనా వేయటానికి ప్రయత్నం చేస్తున్నారా అనిపించింది. నిన్నటి ప్రతి ఇండస్ట్రియలిస్టూ, అలాగే విభిన్న రంగాల్లో పైకి వచ్చిన వారు మధ్య తరగతి, లేదా వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చినవారే అనే అభిప్రాయం రిత్విక్‌కి వుంది. క్రమంగా వారి స్థాయి పెరుగుతుంది. అప్పటి నుంచి వారి అభిప్రాయాలు మారు తుంటాయి. అయితే నాస్టాల్జియా మాత్రం వారిని వదిలిపోదు. మామూలు మనుషుల కంటే, రచయితల కంటే ఎక్కువ మందిని కలుస్తుంటారు. ఎక్కువ ప్రాంతాలకు వెళ్తుంటారు.

అంతే కాదు. ఇదే మనుషులతో పనులు చేయించుకుంటారు. అందుకే వారి బలాలూ, బలహీనతలు వారికి ఎక్కువగా తెలుస్తాయి. కొంత మంది మాత్రం మనుషుల మీద ప్రయోగాలు చేస్తుంటారు. ఎందుకో రామకృష్ణగారు అలా అనిపించటం లేదు అనుకున్నాడు రిత్విక్.

"నేను ఇంగ్లీష్ పుస్తకాలు చదివాను. వారి క్రాఫ్ట్ బాగుంటుంది. వాళ్లు పరిశోధన చేయందే రాయరు. బ్యురోక్రసి, వైట్ కాలర్ క్రైమ్స్, హాస్పిటల్స్, ఇండస్ట్రీస్ ఇలా అనేక విషయాలు రాస్తుంటారు. ఎలా మోసం చేయవచ్చో నేర్పుతున్నట్లుగా వుంటుంది".

"నాకు ఇంగ్లీష్ అంత బాగా రాదు సర్".

"తెలుగు రచయితల్లో చాలా మందికి రాదులే. అయినా నువ్వు ఇంతకాలం నుండి బండి



లాక్కురావటం విశేషమే" అన్నాడాయన.

కాస్త చివుక్కుమంది రిత్విక్‌కి.

"మన ఇండస్ట్రీస్ అన్నీ క్వాలిటీ ప్రొడక్ట్స్ అందిస్తున్నాయా సర్" అన్నాడు.

"విదేశాల్లో రోడ్లు ఎలా వుంటాయి సర్. మన దేశంలో ఎలా వున్నాయి. పెద్ద పెద్ద కంపెనీలు ఈ నాలుగు లేన్ల రహదారులు వేస్తున్నాయి. వంతెనలు కడుతున్నాయి. వాటి క్వాలిటీ గురించి చిన్న పిల్లలకు కూడా తెలుసు. అమెరికాలో అవకాశాలు ఇక్కడ రచయితలకు వున్నాయా? నాకు ఓ సబ్జెక్ట్ మీద పరిశోధన చేయాలని వుంది. నా మీద ఎవరు ఇన్వెస్ట్ చేస్తారు. ఏ పత్రిక ప్రచురిస్తుంది. ఇవన్నీ వున్నాయి. అసలు అమెరికా అంతా వున్న డాక్టర్లు, ఐ.టి వారు, ఇంజనీర్లు, సైంటిస్టులు మన ఇండియన్స్ కాదా సార్? ఇక్కడ రచయితలకు స్వేచ్ఛగా రాసుకునే అవకాశం లేదు. అందుకే ఇక్కడ బండ్లు నడుస్తుంటాయి" అన్నాడు.

"నువ్వు హర్ట్ అయ్యావా రిత్విక్".

"లేదు సర్. ఉన్న విషయాలు చెబుతున్నాను. కొంత మంది గ్లోబల్ స్టాండర్స్ కావాలంటారు. పది వేలలో ఓ థర్టీ సెకండ్స్ ఏడ్ ఫిల్మ్ రాగలదా? ఆలోచనలకు కొదవ లేదు. పిండి కొద్దీ రొట్టె అన్నారు అందుకే".

"నేను అర్థం చేసుకుంటాను. ఏమైనా నీతో మాట్లాడటం నాకు సంతోషాన్నిచ్చింది రిత్విక్".

"నాక్కూడా సర్" అన్నాడు.

* * *

పి. చంద్రశేఖర ఆజాద్
9246573575

"హారికా.. ఇదీ జరిగింది పెద్దాయన తన ధోరణిలో తను మాట్లాడారు. నేను అంత రియాక్ట్ కాకుండా వుండాల్సిందేమో కదా".

"అంటే అప్పుడప్పుడు నన్ను కోపంగా చూస్తూ, కళ్లు పెద్దవి చేస్తూ మాట్లాడినట్లు మాట్లాడారా?"

"అప్పుడు నా కళ్లు పెద్దవయ్యాయో, చిన్న వయ్యాయో నాకెలా తెలుస్తుంది. కాస్త దృఢంగా అని వుంటాను".

"అదే మార్చుకోవాలి. ఆయన అభిప్రాయం చెప్పినప్పుడు మీలానే ముఖం పెట్టారా? ప్రశాంతంగానే చెప్పారుగా. అసలు ఎవరికయినా కోపం ఎందుకు రావాలి? అసహనం ఎందుకు? ఎలాంటి విషయం అయినా చిరునవ్వుతో చెప్పవచ్చు. నిన్న ఎక్కడో చదివాను. "బీకేర్ ఫుల్" అని చెప్పటంలో తేడా వుంటుంది. అది నమ్రతగా చెబితే ఓ రకంగా వుంటుంది. సీరియస్‌గా చెబితే మీరు మంచి కోసం చెప్పినా నెగిటివ్‌గా తీసుకుంటారు".

"నాది పొరపాటు అంటావా?"

"మీరు మాట్లాడాక ఆయన ఏమన్నారు?"

"నిన్ను అర్థం చేసుకుంటాను అన్నారు".

"అదీ పెద్దవారి లక్షణం. మన పిల్లలకు ఇలా చెబితే అప్పటి నుండే అభిప్రాయ భేదాలు మొదలవుతాయి. ఎవరి కుటుంబంలో అయినా అంతే. ఈ రోజు మీ పాస్‌పోర్ట్ వచ్చింది" అంది హారిక.

"నేను గోవింద్ గారికి చెబుతాను" అన్నాడు.

* * *

డైరీ రాసుకుంటున్నాడు రిత్విక్.

"ఈ రోజు కొత్త అనుభవం. నేను నా ఎదురుగా వున్న వ్యక్తి వయసును మరిచిపోయాను. హారిక అన్నట్లు నేను అలా రియాక్ట్ కానవసరం లేదు. బహుశా వారు నాతో ఇంకేదో మాట్లాడాలనుకుని వుండవచ్చు. ఆ స్రవంతి తెగిపోయింది. నువ్వు సెంటిమెంట్ గురించి, భావుకత్వం గురించి ఎలా మాట్లాడతావు. అవన్నీ రాతల వరకే పరిమితమా అని వారు అనలేదు. వారి కళ్లల్లో అలాంటి భావం కనిపించక పోవచ్చు. ఇలాంటి వ్యక్తితో నాకు చర్చ ఎందుకు అని అనుకుని వుంటారు. అదలావుంటే హారిక ఇంకో విషయం ఎత్తి చూపింది. నాతో మాట్లాడినట్లు మాట్లాడారా అంది. పిల్లలకు ఇలా చెబితే వాళ్లు కూడా నెగెటివ్‌గా తీసుకోవచ్చు అని హెచ్చరించింది. ఇప్పటి వరకు నేను ఇలాంటి విషయాల మీద దృష్టి పెట్టలేదు. నాకు బ్లడ్ ప్రెషర్ వుంది...." రాస్తున్న వాడు ఆగిపోయాడు.

ఇప్పటివరకు టాబ్లెట్ వేసుకోలేదని అర్థం అయింది.

ఇంటి దగ్గర పరిస్థితి వేరు. అన్నీ హారిక చూసుకుంటుంది. వేళకి అన్నీ అమర్చుతుంది. బయటకు వెళ్తే ఫోన్ చేస్తుంది. వచ్చే ముందు మరీమరీ హెచ్చరించింది. టాబ్లెట్స్ వేసుకోవటం మరిచిపోకండి అని.

ఇప్పుడు అర్థం అవుతోంది. భార్య తోడు లేకపోతే ఒక్కరోజు కూడా బతకటం కష్టం. ఇంత వయసులో రామకృష్ణ గారు ఒంటరిగా వుండటం ఏమిటి? వారి భార్య వుందా? చనిపోయారా?

ఇంతకు ముందు గొప్ప సామ్రాజ్యాన్ని సృష్టించిన పెద్దాయనకి ఇప్పుడు గోవింద్‌గారి దగ్గర వుండవలసిన పరిస్థితి ఏం వచ్చింది. నష్టపోయారా? ఆస్తులన్నీ కరిగిపోయాయా? నేను అజ్ఞాతంలో బతకవలసి వచ్చింది అనటం గుర్తుంది. ఇందులో ఏదో మిస్టరీ వుంది. అది ఎప్పటికి తెలుస్తుందో తెలియదు. ఎవరి ద్వారా తెలుస్తుందో తెలియదు.

అతనికి గందరగోళంగా వుంది. డైరీ మూసాడు.

ముందు బ్యాగ్‌లోని టాబ్లెట్స్ అన్నీ చూసుకున్నాడు. ఇప్పుడు సమయం కాకపోయినా ముందు బి.పి. టాబ్లెట్ వేసుకున్నాడు. తలనొప్పిగా అనిపించింది. బయటకు వచ్చాడు. లాన్‌లో ఓ పక్కన నడుస్తుంటే సన్నటి చినుకులు పడుతున్నట్లు అనిపించి తల పైకి ఎత్తాడు. అప్పుడు వాటర్ ట్యాంక్ నిండిపోయినట్లుంది. చినుకుగా మొదలై ధారగా నీళ్లు కారుతున్నాయి.

మోటార్ స్విచ్ ఎక్కడ వుందా అని చూస్తున్నాడు. తోటమాలి ఇంకో పక్క నుండి పరిగెత్తుకు వచ్చి స్విచ్ ఆపి, రిత్విక్ దగ్గరికి వచ్చాడు. పక్కకు లాగాడు. అప్పటి దాకా అలానే నిలబడ్డాడు.

"తడిసిపోయారు. టవల్ తీసుకొస్తాను. ముందు తల తుడుచుకోండి. జ్వరం వస్తుంది" అన్నాడు కదలబోతూ...

"ఆగండి. నేను గదికి వెళ్తాను" అన్నాడు రిత్విక్.

"అయ్యగారికి ఈ విషయం చెప్పకండి బాబూ... తప్పయిపోయింది" అన్నాడు భయంగా.

"తప్పు మీది కాదు. ఎప్పుడు టాంక్ నిండు తుందో మీకు తెలియదు. అయినా మీరు పనిలో వున్నారు. ఇక్కడ నడవటం చినుకులు తగిలినా నిలబడిపోవటం నా తప్పు" అని లోపలకు వెళ్లి పోయాడు.

అప్పుడు రామకృష్ణ గారు హాల్లో వున్నాడు.

"వాట్ మై బాయ్... డ్రిజిలింగ్" అన్నాడు.

"లేదు సర్... వాటర్ ట్యాంక్ నిండింది...." అంటుంటే...

"అలానా... తల తుడుచుకురా. టీ తాగుదువు గాని" అన్నాడు.

చిరునవ్వుతో తలూపి గదిలోకి వెళ్తుంటే తలనొప్పి ఎగిరి పోయిందని పించింది.

* * *

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ....

ఇరవై ఏడుగురు ప్రధాన మంత్రులను అందించింది. యునైటెడ్ కింగ్ డమ్‌లో అరవై తొమ్మిదిమంది నోబెల్ ప్రైజ్ విన్నర్స్. ముగ్గురు ఫీల్డ్ మెడలిస్టులు. ఆరుగురు టర్నింగ్ అవార్డ్ విన్నర్స్... అంతేకాదు కనీసం నూట అరవై ఒలెంపిక్ విన్నర్స్ అక్కడ చదువుకున్నారు.

స్టీఫెన్ హాకింగ్, ఆస్కార్డ్ వైల్డ్, జె.ఆర్.ఆర్. టాల్ కీన్. డేవిడ్ కెమెరాన్ లాంటి విభిన్న రంగాలకు చెంది ప్రముఖులు అక్కడ నుండి ప్రపంచానికి చాలా అందించారు.

ఆ యూనివర్సిటీలో చదువుకోవాలనేది ఎంతో మంది కల. రసజ్ఞ అక్కడ చదువుతోంది.

నాలో నటన వుంది. అయితే ముందు నేను నిర్మాతని కావాలను కున్నాను. నా ఆలోచనలను ఇతరుల మీద రుద్దటం కాదు. నేను చేసే ఏ పని అయినా లాభనష్టాలు నాకు చెందాలి. కనీసం నా వల్ల ఇంకొకరు నష్టపోకూడదు. ముందు నా మీద ఇంకొకరి ఒత్తిడి వుండకూడదు. సినిమా అంటే వంద మంది వంద రకాల సలహాలు ఇస్తారు. ఇవన్నీ నాకు తెలుసు.

తను ఇప్పుడు మెడిసిన్‌లో ఎం.ఎస్. చేస్తోంది.

రసజ్ఞ ఆ యూనివర్సిటీలోకి అడుగు పెట్టిన ప్రతిసారి ఆమె పెదవుల మీద "ది లార్డ్ ఈజ్ మై లైట్" అనే వాక్యం కదులుతుంది.

రసజ్ఞ తెలుగు అమ్మాయి!

* * *

గోతవింద్ బుద్ధ, రిత్విక్ ఎదురెదురుగా వున్నారు.

"పాస్‌పోర్ట్ వచ్చిందని హారిక చెప్పింది సర్" అన్నాడు.

"అచ్చా... నేను అది మీ ఇంటి నుంచి తెప్పించే ఏర్పాట్లు చూస్తాను రిత్విక్" అన్నాడు.

అయిదు నిమిషాల తర్వాత "ఇప్పుడు నీకో దురదృష్టవంతుడయిన ఓ తండ్రి కథ చెప్పబోతు న్నాను" అనగానే అది ఎవరై వుంటారా అని కుతూహలం కలిగింది రిత్విక్‌కి. అప్పుడు ఆయన చెప్పటం మొదలుపెట్టాడు.

"మనం ముంబయ్ వెళ్తున్నప్పుడు ఓ ఆర్టిస్ట్ కలిసాడు గుర్తుంది కదా...."

"ఇంత త్వరగా ఎలా మరిచి పోతాను సర్".

"ఒకప్పుడు నాకు కూడా సినిమా అంటే ఇష్టం. నేను ఆ రంగంలో పని చేయాలనుకున్నాను. అప్పట్లో నేను కొన్ని కథలు రాసుకున్నాను. ఇప్పటికీ అవి నా దగ్గరున్నాయి".

అప్పుడు ఆశ్చర్యం కలిగింది.

''మీరు హీరో కావాలను కున్నారా?"

''అఫ్‌కోర్స్... నాలో నటన వుంది. అయితే ముందు నేను నిర్మాతని కావాలను కున్నాను. నా ఆలోచనలను ఇతరుల మీద రుద్దటం కాదు. నేను చేసే ఏ పని అయినా లాభనష్టాలు నాకు చెందాలి. కనీసం నా వల్ల ఇంకొకరు నష్టపోకూడదు. ముందు నా మీద ఇంకొకరి ఒత్తిడి వుండకూడదు. సినిమా అంటే వంద మంది వంద రకాల సలహాలు ఇస్తారు. ఇవన్నీ నాకు తెలుసు. అందుకే ముందు ఓ సినిమా తీయటానికి సరిపోయేంత డబ్బులు సంపాదించాలి అనుకున్నాను. ఇంకో విషయం... నేను పత్రిక పెట్టినప్పుడు నాతో ముగ్గురు మిత్రు లున్నారు. మేమందరం ఎవరే పనులు చేయాలో ముందుగా అనుకున్నాం. అయితే...." అని ఆగి కొద్ది సేపు ఆలోచనల్లోకి జారిపోయాడు.

తర్వాత మళ్లీ కొనసాగించాడు.

"హైదరాబాద్‌లో పత్రిక మొదలుపెట్టాం. కొద్ది సంవత్సరాల అనుభవంలో నాకు కొన్ని విషయాలు అర్థం అయ్యాయి. ప్రతి ఒక్కరికీ కొన్ని ఆలోచనలు వుంటాయి. వారికంటూ విజన్ వుంటుంది. ఎవరికి వారు తమ ఆలోచనే సరయింది అనుకుంటారు. నేనూ అంతే....

సినిమాగాని, పుస్తకంగాని, ఇంకో ప్రొడక్టు గాని జనంలోకి వెళ్లాక గాని అసలు ఫలితం తెలియదు. అప్పటి దాకా అది ప్రయోగమే. ఈలోగా చిన్న చిన్న ఇగోస్ మొదలు అవుతాయి. అందుకే నేను నిర్ణయం తీసుకున్నాను. ఇది మనందరికీ చిన్నది. అందరం పూర్తి కాలం పని చేసినా మనకు వచ్చేది తక్కువ. కొంతకాలం మనం నష్టాలను భరించాలి... అని అంటున్నప్పుడు ఓ ఫ్రెండ్ మధ్యలో అన్నాడు.

"ఇవన్నీ మనం ముందే అనుకున్నాం".

"అక్కడికే వస్తున్నా. కథల ఎన్నిక వేరు. ఓ సీరియల్ ప్రచురించాలి అనుకున్నప్పుడు మన నలుగురు ఏకాభిప్రాయానికి రావాలి. ముందు మనం రెండు మూడునెలలు చూద్దాం అంటున్నారు ఒకరిద్దరు. అప్పటికీ పుంజుకోకపోతే అది ఆపటం నాకు ఇష్టం వుండదు. అలాగే ఏ రచయితల్నీ మన పత్రికకు మీ రచన కావాలని అడగటం నాకు ఇష్టం లేదు. నేను ఎప్పుడూ పోస్ట్ మీద ఆధారపడతాను అన్నాను".

అప్పుడు ముగ్గురూ నన్ను చిత్రంగా చూసారు.

ఒకతను మాత్రం అన్నాడు...

"ఇది వ్యాపార లక్షణం కాదు గోవింద్".

"అవును. మనం ఈ రోజున పేరున్న వారితో రాయించుకోకపోతే మన పత్రికను ఎవరు కొంటారు? మనది ఇంకా చిన్న పత్రిక. అవసరమైతే మిగతా వారి కన్నా ఎక్కువ రెమ్యూనరేషన్ యిచ్చి రాయించుకుంటాం" అన్నాడు ఇంకో మిత్రుడు.

(సశేషం)

స్మృతిచిహ్నం



విదేశీ ఎండ మావుల
భ్రాంతుల్లో బతికేవానికి
స్వదేశీభావం
సంకుచితమనిపిస్తుంది.

మన దేశ చరిత్రలో
విజయాలను విస్మరించడం
దోషాలు వెతకడం
దేశద్రోహుల పని.

రాతిలో దేవుణ్ణి
ఎగతాళి చేసినవారు
రంగుగుడ్డలపై గుర్తులు
ముద్రించి సిద్ధాంతమంటారు.

స్మృతిచిహ్నాలు
నిర్మించేవారే
రాతి విగ్రహాలంటూ
ద్వేషిస్తున్నారు.

మన జెండాలెపుడూ
మోస్తూ ఉండాలంటే
ఆ కూలీ ఎప్పుడూ
కూలీగానే బ్రతకాలి.

కాలు జారిపడ్డవాడు
నేలలోనే లోపముందంటాడు
ఓట్లు రాని సెక్యులరిస్టు
మతతత్వమే కారణమంటాడు.

క్షణక్షణం పార్టీలు
మారినంత మాత్రాన
పుట్టుకతో వచ్చిన
బుద్ధులెక్కడికి పోతాయి.

గొప్ప గొప్ప సైద్ధాంతిక
భావాల పార్టీలు
కుక్కలు చింపిన
విస్తరిలా పేలికలైపోతున్నాయి.

హృదయం నిండా
స్వాభిమానముంటే
బానిస భావం
దగ్గరకు రాదు.

దురాక్రమణదారుల
భరతం పడదాం
మాతృభూమికి
మన్నన తీసుకువద్దాం.

దేశ సరిహద్దులు
కాపాడుకుందాం
సరిహద్దులు చెరిపేద్దాం
అనే మాటలు మానేద్దాం.

లౌకికవాదుల
విజ్ఞానం చూస్తే
కరిమింగిన
వెలగపండనిపిస్తుంది.

లోకం హడలిపోయే
అరుపులు ఆపండి
గుండెలో నిండిన
దైవశక్తిని మేల్కొల్పండి

మా మతం వారు
దైవప్రసాదాలు అంటరాదు
ఆ దేవుని డబ్బు మాత్రం
మాక్కావాలి.

- సింగంపల్లి

సాటిలేని ధీర లోకో పైలట్లు

వందేభారత్ కొత్త రైళ్లు. జూన్ నెలాఖరులోగా పట్టాలపైకి. అవీ సెమీ హై స్పీడ్ బండ్లు. ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ అనుసంధానాలు. 'భారత్‌లో తయారీ' అనేది ఎంత ప్రభావంతమో మనందరికీ తెలుసు. భారతీయ రైల్వే నిర్వహణలోని ఆ రైలుబండ్లలో పలుచోట్ల మహిళలే చోదకులు. దేశ రాజధాని ఢిల్లీ– పుణ్యక్షేత్రం వారణాసి నడుమ తొలి రైలును జెండా ఊపి ఆరంభించి నాలుగేళ్లు దాటింది. తెలుగు రాష్ట్రాలలోనూ ఆ సేవలు ఎంతగా విస్తరిస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. వనితా చోదకురాలు అనగానే, మొట్టమొదటగా మనముందు నిలిచే రూపు సురేఖా యాదవ్. దరిదాపు పాతికేళ్ల క్రితం తొలి 'మహిళల ప్రత్యేక రైలు'ను నడిపింది ఆమె! పుష్కరం కిందట అంతర్జాతీయ వనితా దినోత్సవ సందర్భాన పుణె– ఛత్రపతి శివాజీ టెర్మినల్ మధ్య 'డెక్కన్ క్వీన్ ట్రైన్'కూ తానే సారథి. సర్వసాధారణంగా మహిళా లోకో పైలట్ అనడంతోనే, ప్రతివారిలోనూ అప్పటి కప్పుడు ప్రత్యేక ఆసక్తి జత చేరుతుంటుంది. కార్యాలయాల విధుల నిర్వహణకే వారిని పరిమితం చేయరాదన్న పాలకవర్గ స్థిర సంకల్పం ఆ వెంటనే పగ్గాలనూ చేతికిచ్చింది. అతిపెద్ద రవాణా వ్యవస్థ చోదకత్వాన్ని వారికి అప్పగించడం అంటే... వనితల పాత్ర, ప్రాధాన్యాలను విస్తరించినట్లే. సవాళ్లను ఎదుర్కోవడం, సందర్భానుసారం ముందుకు దూసుకెళ్లడం వారికి అలవాటే. దక్షిణ మధ్య రైల్వే సహా అనేకచోట్ల, తెలుగు రాష్ట్రాలలో కూడా రైల్వే లోకో పైలట్‌గా లలనలు ఎంతగా దీక్షాదక్షత కనబరుస్తున్నారంటే....

సురేఖా యాదవ్

'భారతీయ భావి భాగ్య భాను దీప్తి నైతి నేను / భారతీయ నారి నేను, భాగ్య సుధా ధార విస్ఫూర్తిగా వెలిగిదెను' అనేలా వనితా చోదకత్వం రైల్వేలో వర్ధిల్లుతోంది. శారీరక పటుత్వాన్ని మించిన మానసిక దృఢత్వం వారి ఆకాంక్షలను నిత్యమూ ఫలప్రదం చేస్తోంది. సదా అప్రమత్తంగా ఉండటం, మార్గ మధ్యంలో ఎదురయ్యే అవరోధాలను సమర్థంగా దాటుకు వెళ్లడం ఆ లోకో పైలట్ల నిత్య కృత్యాలు. చూపులు సారించి, చెవులు రిక్కించి, సాంకేతిక మార్గదర్శకాలు అనుసరించి, వాటికి తమ సమయస్ఫూర్తినీ జోడించి డ్రైవ్ చేయాల్సి ఉంటుంది. గమనం మొదలు గమ్యం చేరేవరకు నిరంతర జాగ్రత్త వహించాల్సిందే. స్థితిగతుల ఆధారంగా ఎప్పటి కప్పుడు ఎక్కడికక్కడ తమవైన నిర్ణయాలు తీసుకోవాల్సిందే. వందలాది ప్రాణాల పరిరక్షణ విధి తమదేనని, అందుకే ఎంత క్లిష్టత అయినా తమ బాధ్యత ముందు చిన్నదిగా అనిపిస్తుందని వారు అంటుంటారు. లోకో పైలట్ సహాయకులుగా వ్యవహరించే వారూ సమర్థతకు పర్యాయంగా ఉంటుంటారు.

వనితారంగ కాంతిరేఖ

సందర్భం ఆధారంగా, సురేఖ అంకితభావాన్ని మనమిక్కడ ప్రస్తావించి తీరాలి. వందేభారత్ రైలును నడిపిన ప్రథమ పడతిగా ఆమె మొత్తం ఆసియాలోనే కీర్తిగడించారు. షోలాపూర్ – ముంబయిలోని టెర్మినస్ నడుమ కూడా పైలట్ కర్తవ్యాన్ని విజయవంతంగా నిర్వర్తించారు. తనది మహారాష్ట్ర ప్రాంతం. విధి నిర్వహణలో భాగంగా ఇదివరకే జాతీయ స్థాయి పురస్కారాలనూ అందుకున్నారు. ముంబై– లఖ్‌నవూ బండిని సైతం (స్పెషల్) నడిపి శభాష్ అనిపించుకున్నారు. ఆమెకి ఇప్పుడు యాభై ఏడేళ్ల పైమాటే. దేశంలోనే తొలి అధీకృత లేడీ లోకోపైలట్. స్త్రీ శక్తిని తన ముందు ప్రస్తావిస్తే 'ఏ1 బోయింగ్‌ను విదేశాలకు తీసుకెళ్లింది మహిళలే కదా! అది విమానయానం. రైల్వే పయనం వేళ ఝాన్సీ – గ్వాలియర్ నడుమ స్పెషల్ ట్రైన్ ఆపరేటింగ్, అలాగే ఆన్‌బోర్డ్ నిర్వహణనూ చేపట్టింది నారీమణులే మరి. రైల్వేలో డ్రైవింగ్ అంటేనే అత్యంత కీలకం. మా అంత నిబద్ధత ఇంకెక్కడా ఉండదు' అంటూ సంపూర్ణ

సుప్రియ

ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తపరిచారామె. 1998, 2001, 2002, 2004, 2005, 2011, 2018, 2013 సంవత్సరాలలో సత్కార, అభినందనల పరంపర స్వీకరించారామె.

ఝాన్సీ లక్ష్మీబాయి ప్రేరణతో...

సతారాలో బడి చదువు, అదే ప్రాంతంలో కళాశాల విద్య (పాలిటెక్నిక్), మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా... ఇదీ సురేఖ విద్యా నేపథ్యం. భర్తది పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం. కుమారులిద్దరూ ఇంజనీర్లు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె రవాణా సారథ్యం దాకా పురోగమించారంటే, అదంతా ఆమె శక్తి యుక్తి. లోకోమోటివ్ డ్రైవర్‌గా ఉన్నతి అందుకోవడానికి కారణం – చక్కని నిపుణత. తనకు బాల్యం నుంచీ ప్రేరణ ఝాన్సీలక్ష్మీబాయి. 'రవి సహస్ర ప్రభాసి చిరత్నరత్న కాంచన మది శిరోగ్రమున మెరసె/సమద శత్రు భయంకరోజ్వల కరాళ కాళి కరవాలమది కరాగ్రమున నొరసె' అన్నట్లు విజృంభించిన ఝాన్సీలోని సాహసిక ప్రవృత్తి తనకెంతో ఆరాధనీయం. మెడికల్ ఇంజనీరింగ్ డిప్లొమా చేసిన ఆమె గణితశాస్త్ర అంశాలనూ క్షుణ్ణంగా అధ్యయనం చేయడంతో పాటు, ఉపాధ్యాయ విద్య శిక్షణకూ సంసిద్ధులయ్యారు. అంతలో రైల్వే ఉద్యోగ ప్రకటన చూసి, దరఖాస్తు చేసి, ముంబయిలోని రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా లిఖిత, మౌఖిక పరీక్షలకు హాజరై కృతార్థురాలయ్యారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అనుభవాన్నీ సొంతం చేసుకున్నారు. ధారణ, ఏకాగ్రత, పరిశీలనా శక్తి, గణింపు పరిజ్ఞానం కలగలిసి... దేశ చరిత్రలోనే రికార్డు సాధించేలా చేశాయి. ట్రైనీ అసిస్టెంట్, ట్రైన్ డ్రైవర్, అసిస్టెంట్ లోకోమోటివ్ డ్రైవర్, అటు తర్వాత అసిస్టెంట్ డ్రైవర్, పూర్తి స్థాయి సారథ్యం; అవన్నీ అయ్యాక మోటరమ్ విమెన్‌గా పదోన్నతి – ఆమె ఉద్యోగ ప్రస్థాన మైలురాళ్లు.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

ప్రశంసలందిన మహిళాశక్తి

సెంట్రల్ రైల్వేకి సంబంధించి, లేడీస్ స్పెషల్ లోకల్ ట్రైన్‌కి మొదటి లోకో పైలట్‌గా సురేఖ ఎంత ఖ్యాతి సంపాదించారు. గడచిన మార్చిలో షోలాపూర్ – సీఎస్ఎంటీ వందేభారత్ రైలు బండిని నడిపిన స్త్రీ మూర్తి. అందుకే 'నారీశక్తి'గా కేంద్ర రైల్వేమంత్రి నుంచి ప్రత్యేక ప్రశంస అందుకున్నారు. అలాగే మరెందరో రైల్వే చోదక మహిళలు. లక్ష్మీదేవి, తనూజ, రమ్య, శ్వేత, ఇలా వివిధ ప్రాంతాలవారు. తెలంగాణకు సంబంధించి, హైదరాబాద్ మెట్రో రైలును ప్రధాని నరేంద్రమోదీ ఆరంభించి అదే బండిలో ప్రయాణించడం మనలోని ప్రతీ ఒక్కరికీ ఇంకా గుర్తే. ఆ బండిని నడిపిన లేడీ డ్రైవర్ సుప్రియ. నిజామాబాద్ స్వస్థలం. మరికొందరు మహిళా చోదకులూ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు విధుల్లో పనిచేస్తున్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రు రాలైన సుప్రియ అనంతరం భాగ్యనగరంలో ఎంటెక్ చేశారు. ఏడాదిన్నరపైగా కఠోర శిక్షణ దరిమిలా రైలు డ్రైవింగ్ బృంద సభ్యురాలయ్యారు. అదేవిధంగా వరంగల్ సింధూజ, మహబూబ్ నగర్ వెన్నెల, మరెందరో లోకో పైలట్లు. తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరంలోని లోకో పైలట్లలో దాదాపు సగంమంది వరకు వనితలే ఉన్నారు. వరంగల్‌కి చెందిన శ్రావణి ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ పట్టభద్రురాలు. కమ్యూనికేషన్స్ రంగ నిపుణురాలు. మరో చోదకురాలు పూజ సైతం ఇప్పటి ఉద్యోగ బాధ్యతలే తనకు సంతృప్తీ సంతోషాలూ ఇస్తున్నాయంటున్నారు.

సాహసోపేత చరిత

రైలుబండ్లు నడపటంలో శిక్షణ అత్యంత కఠినం. ఎంత కష్టమైనా, డ్యూటీలో ఉన్నప్పుడు సగర్వంగా ఉంటుందని పాతికేళ్లయినా నిండని మరో డ్రైవర్ ప్రియాంక చెప్తున్నారు. విసుగు అనిపించని కర్తవ్యం ఇదని నవ్య స్వానుభవం. కష్టతర ఉద్యోగమని మొదట్లో భావించిన తల్లిదండ్రులు ఇప్పుడు గర్వంగా ఉందంటున్నారని పావని మనోగతం. లోకో పైలట్లుగానే కాక స్టేషన్ కంట్రోలర్, ట్రాఫిక్ కంట్రోలర్, ఇతర బాధ్యతాయుత పనులు చేపట్టేందుకూ అమ్మాయిలు మరింత ముందుకొస్తున్న శుభతరుణమిది. ఆసక్తి, ఆ శక్తితో నవ్యోత్సాహం చూపుతున్న యువతులు ఇంకా మరెందరికో సమున్నత భవిష్యత్ ప్రదాతలు. 'మహిళా నీ చరితం సాహసోపేతం' అన్నారందుకే! ★



ధర్మశాలలో "చైనా వ్యవహారశైలి, మారుతున్న ప్రపంచ క్రమం" అనే అంశంపై జూన్ 8 నుంచి 10వ తేదీ వరకు చర్చలు జరిగాయి. ఈ మూడు రోజుల సమావేశాన్ని టిబెట్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్; సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ (సి.టి.ఎ) ఉమ్మడిగా ఏర్పాటు చేశాయి. చైనా వ్యవహారాలకు సంబంధించి 50 మంది మేధావులు పాల్గొన్న ఈ సమావేశం మీడియా దృష్టిని పెద్దగా ఆకర్షించ లేదు.

శత్రువులు పెరుగుతున్నా తీరుమారని చైనా

ప్రారంభ సమావేశంలో సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ (టిబెట్ అజ్ఞాత ప్రభుత్వం) అధ్యక్షుడు సికియాంగ్ పంపా సెరింగ్‌తో పాటు చైనా అణచివేతకు గురవుతున్న వివిధ జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు. సిడ్నీ (ఆస్ట్రేలియా) కేంద్రంగా పనిచేస్తున్న ఫెడరేషన్ ఫర్ డెమోక్రటిక్ చైనా (ఎఫ్‌డీసీ) ఛిన్ జిన్ అధ్యక్షత వహించారు. చైనా అంతర్గత రాజకీయాల గతిశీలత, విదేశీ వ్యవహారాలపై వీరు తమ చర్చల్లో ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. తైవాన్, హాంకాంగ్, ఇన్నర్ మంగోలియా, యూఘిర్ ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం చైనా అణచివేత విధానాలపై పోరాటానికి ఉమ్మడిగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది.

ముఖ్యంగా దౌత్యపరంగా చైనాకు వ్యతిరేక కూటమి ఏర్పాటు అవసరమన్న సంగతిని సికియాంగ్ పంపా సెరింగ్ గుర్తు చేశారు. ప్రస్తుతం రష్యా -ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతున్నప్పటికీ, ప్రపంచశాంతికి నిజమైన ప్రమాదం చైనాతోనే పొంచి ఉన్నదని వక్తలు అభిప్రాయపడ్డారు. మంగోల్స్, తూర్పు తుర్కిస్తాన్, మంచూ, హాంకాగ్, తైవాన్, టిబెటన్ ప్రజలు చైనా దాష్టీకానికి బలవుతున్నారని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా చైనా తన అణచివేత విధానాలను మానుకోకపోతే, బాధిత శక్తులన్నీ ఏకమై విరుచుకుపడటం ఖాయమని కూడా పేర్కొంది.

ఏమిటీ సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్?

సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ (టిబెట్ అజ్ఞాత ప్రభుత్వం-సీటీఏ)ను 1959లో దలైలామా ఏర్పాటు చేశారు. ఇది భారత్‌లోని ధర్మశాల కేంద్రంగా పని చేస్తుంది. 1960, సెప్టెంబర్ 2వ తేదీన టిబెట్ అజ్ఞాత ప్రభుత్వం దలైలామా నుంచి నియామక పత్రాన్ని పొందింది. ఏటా ఇదే తేదీన టిబెటన్లు ప్రజాస్వామ్య దినాన్ని పాటిస్తారు. ఇందులో భాగంగానే 2022, సెప్టెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా టిబెటన్లు 62వ టిబెటన్ ప్రజాస్వామ్య దినాన్ని పాటించారు. టిబెట్ ప్రజల స్వేచ్ఛ, టిబెట్ శరణార్థుల పునరావాసంపై ప్రధానంగా ఇది దృష్టి కేంద్రీకరిస్తుంది. ఈ దిశగానే కార్యకలాపాలు నిర్వహిస్తుంది. సీటీఏ ప్రధానంగా చైనా చేతిలో ధ్వంసమవుతున్న టిబెట్ సంస్కృతి పరిరక్షణకు పాటుపడుతోంది. టిబెట్ భాషలోనే మీడియాను నిర్వహించడం, టిబెటన్ తిరుగుబాటు దినం (1959, మార్చి10) నాడు సెలవు పాటించడం, టిబెట్ జాతీయగీతం 'గ్యాల్లు'ను ప్రవేశపెట్టడం, టిబెట్ అజ్ఞాత పోరాటం కోసం హాలీవుడ్ చిత్రాలను ఉపయోగించుకోవడం వంటివి కొనసాగిస్తోంది. ఇప్పటివరకు సి.టి.ఎ.ను ప్రపంచంలోని ఏదేశం గుర్తించలేదు. 1991లో అప్పటి యు.ఎస్. అధ్యక్షులు జార్జ్ బుష్... దలైలామా, ఆయన పాలనా యంత్రాంగాన్ని టిబెట్‌కు నిజమైన ప్రతినిధులుగా, 'టిబెట్‌ను ఆక్రమిత ప్రాంతంగా' గుర్తిస్తూ ఒక కాంగ్రెస్ చట్టంపై సంతకం చేశారు. అయితే బరాక్ ఒబామా, సి.టి.ఎ.కు మధ్యేమార్గాన్ని ప్రతిపాదించడమే కాకుండా దలైలామాను నాలుగుసార్లు కలుసుకున్నారు కూడా. ఇక మనదేశం విషయానికి వస్తే దలైలామాకు ఆశ్రయం కల్పించడంతో పాటు సెంట్రల్ టిబెట్ అడ్మినిస్ట్రేషన్‌తో కలిసి దేశంలో 45 సెటిల్‌మెంట్స్‌ను నిర్మించింది. టిబెటన్ రీ-సెటిల్‌మెంట్ అండ్ హాబిలిటేషన్ (టీఆర్ఆర్) కార్యక్రమం 1966లో ప్రారంభమైంది. ఈ సెటిల్‌మెంట్‌లు దక్షిణ భారతదేశం, డార్జిలింగ్, సిక్కిం ప్రాంతాల్లో ఉన్నాయి. వీటిని అధికారికంగా 'రక్షిత ప్రాంతాలు'గా ప్రకటించడంతో, వీటిల్లోకి ప్రవేశించాలంటే అనుమతి తప్పనిసరి. సిటీఏకు వివిధ

ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి విరాళాల రూపంలో నిధులు అందుతుంటాయి. సీటీఏ అధ్యక్షుడిని అజ్ఞాతంలో ఉన్న టిబెటన్లు నేరుగా ఎన్నుకుంటారు. ప్రస్తుత అధ్యక్షుడు సికియాంగ్ పంపా సెరింగ్. ఈయన పదవీకాలం ఐదేళ్లు. ఈ అజ్ఞాత ప్రభుత్వ పార్లమెంట్‌లో మొత్తం 45మంది సభ్యులుంటారు. మంత్రివర్గాన్ని 'కషగ్' అని పిలుస్తారు. ప్రస్తుతం సీటీఏకు ప్రపంచ వ్యాప్తంగా 13 నగరాల్లో కార్యాలయాలున్నాయి. అవి బ్రెజిల్, కాన్‌బెర్రా, జెనీవా, ఖాట్మండు, లండన్, మాస్కో, న్యూఢిల్లీ, ప్యారిస్, ప్రిటోరియా, సావ్ పావ్‌లో, తైపీ, టోక్యో,

వాషింగ్టన్.

డీఎన్ఏ నమూనాల సేకరణపై వ్యతిరేకత

టిబెట్‌లో పెద్ద ఎత్తున ప్రజల నుంచి చైనా డీఎన్ఏ నమూనాలను సేకరిస్తున్నట్టు హ్యూమన్‌రైట్స్ వాచ్ 2022 సెప్టెంబర్‌లోనివేదిక విడుదల చేసింది. ముఖ్యంగా కిండర్‌గార్డెన్ పిల్లలు, స్థానికుల నుంచి ఈ నమూనాలను సేకరించిందని, సీటీఏ అనుమతి లేకుండానే చైనా ఒక పద్ధతి ప్రకారం ఈ చర్యకు పాల్పడుతున్నదని ఆరోపించింది. పాఠశాలల్లో విద్యార్థులకు మాండరిన్ భాషను తప్పనిసరి చేశారు. ఈ నేపథ్యంలో చైనా ప్రభుత్వం బయో టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నదంటూ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఆందోళన వ్యక్తం చేశారు. టిబెట్‌లో మతస్వాతంత్ర్యాన్ని ఉక్కుపాదంతో అణచివేయడాన్ని, చిన్నపిల్లల్ని తల్లిదండ్రుల నుంచి, రెసిడెన్షియల్ స్కూళ్ల నుంచి ఒక పద్ధతి ప్రకారం వేరుచేయడంపై తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ చెక్ రిపబ్లిక్‌కు చెందిన సెనెట్ కమిటీ ఆన్ ఎడ్యుకేషన్, సైన్స్, కల్చర్, హ్యూమన్ రైట్స్ అండ్ పిటిషన్స్ 2023 మే 30న ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది. చైనా టిబెట్ ప్రజల డీఎన్ఏ నమూనాలను సేకరించడాన్ని స్విస్ పార్లమెంటరీ గ్రూపు మే 25న తప్పు పట్టింది. స్పెయిన్‌కు చెందిన 29 మంది సెనెటర్లు మొట్టమొదటిసారి 2023, ఫిబ్రవరి 21న ఇంటర్ పార్లమెంటరీ గ్రూప్ ఫర్ టిబెట్‌ను ఏర్పాటు చేశారు. టిబెట్‌లో మానవ హక్కులను గౌరవించడం, టిబెట్ సమస్యకు పరిష్కారం వంటి అంశాలపై ఈ ఇంటర్ పార్లమెంటరీ గ్రూప్ పనిచేస్తుంది.

సాంస్కృతిక విధ్వంసం

టిబెట్ బౌద్ధులు దలైలామా, పంచన్‌లామాలను సూర్యచంద్రులుగా పరిగణిస్తారు. ఆధ్యాత్మికంగా వీరిని తండ్రీకొడుకులుగా ఆరాధిస్తారు. ఈ నేపథ్యంలోనే 1995, మే 17న దలైలామా గెద్యున్ చోయ్‌కీ న్యీమాను 11వ పంచన్ లామాగా, ప్రస్తుత దలైలామా ప్రకటించారు. విచిత్రంగా ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకు ఆ బాలుడు కుటుంబం సహా, లహరీ కౌంటీలోని స్వగృహం నుంచి అదృశ్యమయ్యారు. ఇప్పటివరకు వారి జాడ తెలియలేదు.

ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న బౌద్ధ సన్యాసులు, 10వ పంచన్‌లామా జీక్యుబ్ తుల్కూ కూడా జాడ లేకుండాపోయారు. ఈ ఎంపిక ప్రక్రియలో సహకరిస్తామన్న చైనా కమ్యూనిస్టు పార్టీ మాట తప్పి, సొంతంగా గ్యాయిన్‌కైన్ నోబు అనే బాలుడిని పంచన్ లామాగా ప్రకటించింది. ఇతను కూడా లహరి కౌంటీకి చెందినవాడే. ప్రస్తుతం టిబెట్ బౌద్ధానికి ఇతనే చైనా అధికారిక పంచన్‌లామా! నిజానికి పంచన్‌లామా ముఖ్యంగా తాషిలుంపో మొనాస్టరీకి అధిపతిగా ఉంటారు.

ఇక దలైలామా విషయానికి వస్తే టిబెట్ ఆధ్యాత్మిక, మతపరమైన అంశాల్లో చైనా జోక్యాన్ని నిరసిస్తూ జపాన్ బుద్ధిస్ట్ కాన్ఫరెన్స్ ఫర్ వరల్డ్ ఫెడరేషన్ (జెబీసీడబ్ల్యుఎఫ్), 2023, జనవరి 1న ఒక ప్రకటన విడుదల చేసింది. 14వ దలైలామా వారసుడిని ఎన్నుకునే హక్కు టిబెటన్లకు మాత్రమే ఉండాలని స్పష్టంచేసింది. ప్రస్తుత దలైలామా వయస్సు 87 సంవత్సరాలు (2022, జులై 6నాటికి 87వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు). ఈ నేపథ్యంలో ఆయన వారసుడి ఎంపిక విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొన్న సమయంలో జపాన్ బౌద్ధ సంఘాలు పైవిధంగా ప్రకటించడం గమనార్హం. కానీ చైనా ప్రమేయంతో టిబెట్ సంస్కృతి "మరణ ప్రస్థానం" నిదానంగా కొనసాగుతుండటం ప్రస్తుత విషాదం.

జమలాపురపు విఠల్‌రావు

చైనా పట్ల ఎందుకు వ్యతిరేకత?

ప్రపంచ దేశాల్లో చైనాపట్ల వ్యతిరేకత వ్యక్తం కావడానికి ప్రధాన కారణం అక్కడి ప్రభుత్వ విధానాలే. అవినీతి, మానవహక్కుల ఉల్లంఘన, అనుచిత వాణిజ్య విధానాలు, సెన్సార్‌షిప్, హింస, సైనిక విస్తరణ, ప్రతి విషయంలో రాజకీయ ప్రమేయం, చారిత్రక సామ్రాజ్యవాద పోకడలు ప్రధాన కారణం. చైనా ప్రభుత్వ తిరోగమన విధానాలు, చుట్టుపక్కల దేశాలతో విరోధాన్ని తెచ్చిపెట్టడమే కాదు, శత్రువులను పెంచుతున్నాయి. పాశ్చాత్య మీడియా తనకు వ్యతిరేకంగా రాసే రాతలను 'సైనోఫోబియా' అని చైనా పేర్కొంటుంది. చైనా ప్రభుత్వ విధానాలు ఆ దేశాన్ని తిరుగులేని ఆర్థికశక్తిగా మలచిందంటూ వాదించే వారు అమెరికా ఇందుకు ప్రధాన కారణమన్న సత్యాన్ని గుర్తించాలి. చౌకధరకే శ్రామికశక్తి లభిస్తుందన్న కారణంగా అమెరికా అప్పట్లో తన దేశంలోని యూరప్ దేశాల సంస్థలను ప్రోత్సహించడంతో అవి అక్కడ పరిశ్రమలను స్థాపించాయి. ఫలితంగా నేడు చైనా ప్రపంచ 'తయారీహబ్'గా రూపొందింది. ఆర్థికంగా బలపడిన చైనా తన దాష్టీకాన్ని ప్రదర్శిస్తూ, కుతంత్రాలను అమలుచేస్తోంది. 1940 ప్రాంతంలో హంగరీ కమ్యూనిస్టు పార్టీ నియంత మట్యాస్ రకోసీ "సలామీ స్లైస్" విధానంలో అధికారంలో ఉన్న 'స్మాల్ హోల్డర్స్' పార్టీని క్రమక్రమంగా ధ్వంసం చేసి దేశాన్ని హస్తగతం చేసుకున్నాడు. ఇప్పుడు చైనా కూడా ఇతర దేశాలను కబళించడానికి ఇదే విధానాన్ని అనుసరిస్తోంది.

హాంకాంగ్ నుంచి భారత్ వరకు

హాంకాంగ్ 1997, జూలై 1న చైనా పాలనలోకి వచ్చింది. అప్పటికి 156 సంవత్సరాలపాటు అది బ్రిటిష్ కాలనీగా కొనసాగింది. విచిత్రంగా చైనా పాలనలోకి వచ్చినప్పటికీ ఎక్కువ మంది ప్రజలు తమను హాంకాంగ్ పౌరులుగానే పరిగణించడం గమనార్హం. 2014లో హాంకాంగ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో 42.3% మంది ప్రజలు తమను హాంకాంగ్ పౌరులుగానే చెప్పుకున్నారు. కేవలం 17.8%మంది మాత్రమే తమను చైనీయులుగా పేర్కొన్నారు. చైనా అనుసరిస్తున్న అణచివేత విధానాలు, చైనా ప్రధాన భూభాగానికి చెందిన ప్రజల ఆధిపత్య ధోరణి, మీడియా అణచివేత

విధానాలు 32 నుంచి 35శాతం వరకు హాంకాంగ్ ప్రజల్లో చైనాపట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోందని హాంకాంగ్ యూనివర్సిటీ సర్వే పేర్కొంది. ఇక తైవాన్ విషయానికి వస్తే సివిల్‌వార్ తర్వాత, తైవాన్‌ను ఆక్రమించుకుంటామని పీపుల్స్ రిపబ్లిక్ చైనా బెదిరించడంతో తైవాన్ ఎదురు తిరిగింది. ప్రస్తుతం తైవాన్‌లో 20 ఏళ్ల యువత ఎవరికీ చైనాతో కలిసిపోవడం ఇష్టం లేదు. తాము 'తైవానీయులు'గానే గుర్తింపు పొందడానికి ఇష్టపడుతున్నారు. చైనాతో వ్యతిరేకతకు ఇక్కడ చోటుచేసుకున్న 'సన్‌ఫ్లవర్ ఉద్యమమే' గొప్ప ఉదాహరణ. తైవాన్‌కు చెందిన ప్రముఖ ప్రజాస్వామ్య కార్యకర్త, రాజకీయవేత్త పెంగ్‌మింగ్ మిన్ ప్రకారం, చైనా ప్రధాన భూభాగానికి చెందిన ప్రజలు 'అనాగరికులు', 'వెనుక బడినవారు'గా చాలామంది తైవాన్ ప్రజల నిశ్చితాభిప్రాయం. తైవాన్ మెయిన్‌ల్యాండ్ ఎఫైర్స్ కౌన్సిల్ 2020లో నిర్వహించిన సర్వేలో 76 శాతం మంది తైవాన్ ప్రజలు, చైనా తమతో అమిత్ర వైఖరినే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం చైనా అధీనంలోఉన్న ఇన్నర్ మంగోలియా ప్రజల్లో చైనా అంటే తీవ్ర వ్యతిరేక భావం ఉంది. ఈ నేపథ్యంలో మంగోలియన్ జాతీయవాదులు, నియో-నాజీయిస్టులు, చైనావాపట్ల తీవ్ర శత్రువైఖరి ప్రదర్శిస్తున్నారు. 2011లో వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మంగోలియన్ జాతీయుల హత్య చివరకు ఇన్నర్ మంగోలియాలో కల్లోలానికి దారితీసింది. సంప్రదాయికంగా మంగోలియన్లకు చైనా అంటే పడదు. చైనా తన సహజప్రవృత్తిని అనుసరించి మంగోలియా సార్వభౌమత్వాన్ని అణచివేస్తుండటం అక్కడి ప్రజల్లోని కొన్ని వర్గాలకు ఎంత మాత్రం కొరుకుడుపడటంలేదు. 1949లో జిన్‌జియాంగ్ ప్రాంతాన్ని చైనా తన అధీనంలోకి తీసుకున్న తర్వాత, హాన్ చైనీయులు, స్థానిక తుర్కిష్ జాతి ప్రజలైన యూఘిర్ల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. ఇది చివరకు 1997లో ఘుల్జా సంఘటన, తర్వాత 2009లో ఉరుమ్‌ఖీ అల్లర్లు, 2014లో కున్‌మింగ్ దాడులు ఈ ప్రాంతాన్ని కుదిపేశాయి. ఆ తర్వాత చైనా ఈ ప్రాంతంలో అణచివేత చర్యలను కఠినంగా అమలుచేసి 'రీ-ఎడ్యుకేషన్' క్యాంపులు నిర్వహిస్తోంది. ఇక టిబెట్ విషయానికి వస్తే, పీపుల్స్ రిపబ్లిక్ చైనా టిబెట్‌ను పూర్తిగా ఆక్రమించుకోలేకపోయినా, 'టిబెట్ ఆటోనామస్ రీజియన్' పేరుతో కలిపేసుకుంది. 14వ దలైలామా, మావోజెడాంగ్‌ల మధ్య 14 అంశాలతో కూడిన శాంతి ఒప్పందం కుదిరింది. దీనిపై ఇద్దరూ సంతకాలు చేశారు. శాంతియుతంగా టిబెట్ విముక్తి కలిగించడమన్నది ఈ ఒప్పందం సారాంశం. కానీ చైనా ఈ ఒప్పందాన్ని ఖాతరు చేయకపోవడం 1959లో టిబెటన్ల తిరుగుబాటుకు దారితీసింది. దీన్ని సమర్థంగా చైనా అణచివేయడంతో దలైలామా భారత్‌కు పారిపోయారు. 1987- 89, 2008లో కూడా టిబెట్‌లో ఆందోళనలు చెలరేగాయి. అయితే ఈసారి 'హన్', 'హుయ్' చైనీయులకు వ్యతిరేకంగా వీరు ఘర్షణలకు దిగారు. వీటిని చైనా ప్రభుత్వం అణచివేసి, టిబెట్‌ను సైన్యంతో నింపేసింది. బౌద్ధ సన్యాసులు స్వాతంత్ర్యం కోసం ఆత్మాహుతులు చేసుకుంటున్నా చైనా పాలకుల మనసు కరగడం లేదు. సింగపూర్, మలేసియా, కంబోడియా, ఫిలిప్పైన్స్, ఇండొనేసియా, మయన్మార్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లో కూడా చైనా వ్యతిరేకత బలీయంగా ఉంది. 1960లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రచురించిన పుస్తకంలో భూటాన్‌లోని చాలా ప్రాంతాలు చైనాకు చెందినవేనని పేర్కొంది. అంతేకాదు భూటాన్ 'టిబెట్ ఉమ్మడి కుటుంబానికి' చెందినదని కూడా సిద్ధాంతీకరించింది. అందువల్ల ఇవన్నీ కలిపేసి 'ఐక్య కమ్యూనిస్టు సిద్ధాంతాలను' బోధించాలని కూడా పేర్కొంది. దీనికి స్పందనగా చైనాతో వాణిజ్య, దౌత్యపరమైన సంబంధాలను భూటాన్ రద్దు చేసుకుంది. ఇటీవలి కాలంలో మళ్లీ రెండు దేశాలు సంబంధాలను తిరిగి ప్రారంభించాలనుకున్నా, భూటాన్‌లో భారత్ పలుకుబడి బలీయంగా ఉండటంతో సాధ్యం కావడం లేదు. ఇక భారత్ చైనా సంబంధాలగురించి చెప్పాల్సిన అవసరమే లేదు. 2020లో గాల్వాన్ సంఘటన తర్వాత, జైపూర్‌కు చెందిన ఒక కంపెనీ 'రిమూవ్ చైనా యాప్స్' పేరుతో ఒక యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌లో విడుదల చేస్తే కేవలం రెండు వారాల్లోనే 5మిలియన్ల డౌన్‌లోడ్లు జరిగాయి. భారత్‌లో చైనా వ్యతిరేకతకు ఇంతకు మించిన గొప్ప ఉదాహరణ అవసరం లేదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

సింగపూర్, మలేసియా, కంబోడియా, ఫిలిప్పైన్స్, ఇండొనేసియా, మయన్మార్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లో కూడా చైనా వ్యతిరేకత బలీయంగా ఉంది. 1960లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రచురించిన పుస్తకంలో భూటాన్‌లోని చాలా ప్రాంతాలు చైనాకు చెందినవేనని పేర్కొంది.



ముక్తిదాయిని ప్రథమ ఏకాదశి

శ్రీమహావిష్ణువు దివ్యదేహం నుంచి వెలువడిన సత్వరూప సమున్నత శక్తి ఏకాదశి. ఏడాదికి ఇరవై నాలుగు ఏకాదశులు కాగా అధిక మాసంలో ఆ సంఖ్య 26కు పెరుగుతుంది. ఆషాఢ శుద్ధ ఏకాదశిని ప్రథమ/తొలి ఏకాదశి, మహాఏకాదశి, దివ్య ఏకాదశి అంటారు. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషపాన్పుపై ఆ రోజే యోగనిద్రకు ఉపక్రమిస్తాడని విష్ణు పురాణం పేర్కొంటోంది. అందుకే ఈ తిథిని హరివాసరం, శయనైకాదశి, సర్వేశామేకాదశి' అని వ్యవహరిస్తారు. శ్రీహరి యోగనిద్రలోనే అంతర్వీక్షణతో జగత్ రక్షణకోసం చింతిస్తూ స్థితికారకత్వాన్ని కొనసాగిస్తాడు. ఈ ధ్యాన పరంపర నాలుగు నెలల పాటు అంటే కార్తిక శుద్ధ ఏకాదశి వరకు కొనసాగుతుంది. ఈ కాలంలో యతీశ్వరులు చాతుర్మాస్య దీక్ష ఆచరిస్తారు.

విష్ణువు తన నుంచి వ్యక్తమైన యోగమాయతో మురుడు అసురునితో యుద్ధం చేస్తూ సింహవతి అనే గుహలో అలసటతో విశ్రమిస్తాడు. అది తెలిసిన అసురుడు మాయోపాయంతో శ్రీహరి మీదికి దండెత్తగా, ఆయన శరీరం నుంచి శక్తిరూపంలో ఉద్భవించిన యోగమాయ మురాసురుడిని సంహరిస్తుంది. దేవదేవుడు ఆ యోగమాయనే 'ఏకాదశి' తిథిగా అనుగ్రహించి, అది తనకు ఇష్టమైన ఏకాదశిగా తిథిగా పూజలందుకుంటుందని వరమిచ్చాడని పురాణగాథ.

ఆ రోజంతా ఉపవాసం ఉండి, విష్ణు నామ స్మరణతో రాత్రి జాగరణ చేస్తారు. సత్వగుణ ప్రధానుడైన పరమాత్మ సాన్నిధ్యాన్ని కోరేవారు సాత్వికాహార స్వీకరణతో ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలి. కడుపునిండా భోజనానికి బదులు సాత్వికాహారం తీసుకుని కూడా ఈ వ్రతాన్ని ఆచరించవచ్చని చెబుతారు. దీనినే 'ఏకాదశీ ఏకభుక్త వ్రతం' అంటారు. ఇతర వ్రతాలను కామ్యార్థసిద్ధికి ఆచరిస్తే ఈ వ్రత పరమార్థం మోక్షం. అందుకే దీనికి 'మోక్షవ్రతం' అని పేరు. అనాదిగా సాధువులు, భక్తజనులు 'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణు సాయుజ్యం పొందినట్లు పురాణాలు చెబుతున్నాయి. మహా పతివ్రత సతీ సక్కుబాయి ఈ ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. అంబరీషుడు, మాంధాత తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ఖగోళపరంగా చూస్తే సూర్యగమనంలో వచ్చే ప్రధాన మార్పులకు సంకేతాలు ఉత్తర దక్షిణాయనాలు. 'ఆయనం' అంటే ప్రయాణం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణించడమని అర్థం. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించడం ఉత్తరాయనం కాగా, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించడం దక్షిణాయనం. ఈ కాలంలో సూర్యుడు భూమధ్యరేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడని ఖగోళ శాస్త్రం చెబుతోంది. తొలి ఏకాదశినాడు దక్షిణాయనం ప్రారంభమవుతుంది. ఇప్పటి వరకు ఉత్తర దిక్కుగా ప్రయాణించిన సూర్యుడు, ఈ రోజు మొదలుగా దక్షిణ దిక్కుగా ప్రయాణిస్తాడు. .

చాతుర్మాస్యదీక్ష

శ్రీహరి యోగనిద్రలో ఉండే ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి చాతుర్మాస్య దీక్ష పాటిస్తారు. పూర్వకాలంలో అన్ని వర్గాల ప్రజలు ఈ దీక్షను చేపట్టేవారట. ఇప్పటికీ కొందరు పాటిస్తున్నా, మఠాధిపతులు, యతులు విధిగా ఆచరిస్తారు. దీక్షాపరులు నాలుగు నెలలపాటు (కార్తిక శుద్ధ ఏకాదశి వరకు) ఆహార నియమాలను కఠిన నిష్ఠతో పాటిస్తారు. ప్రయాణాలు చేయరు. సన్యాసి ఏ గ్రామంలోనూ ఒక్క రాత్రికి మించి బస చేయరాదని నియమం కాగా, ఈ నాలుగు నెలలు దానికి మినహాయింపు ఉంటుంది.

దీక్ష స్వీకరణకు అవాంతరాలు ఏర్పడితే పూర్ణిమ నాడు మొదలు పెట్టవచ్చని పెద్దలు చెబుతారు (ప్రస్తుతం అత్యధికులు గురుపూర్ణిమ నాడే ప్రారంభిస్తున్నారు). దీక్ష ప్రారంభం ఎప్పుడైనా కార్తిక శుద్ధ ద్వాదశి నాడే ముగుస్తుంది.

గోపద్మవ్రతం

గోపద్మ వ్రతాన్ని కూడా తొలి ఏకాదశి నాడే ఆరంభిస్తారు. కార్తిక శుక్ల ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు కొనసాగించాలని పురాణాలు చెబుతున్నాయి. పల్లెవాసులు,పశు సంపద గలవారు పశువుల పాకలో ఈ వ్రతాన్ని చేస్తారు. ఆ అవకాశం లేనివారు పూజాగదిలో నిర్వహిస్తారు. ఆయా ప్రదేశాలను శుభ్రపరచి బియ్యం పిండితో పద్మాల రంగవల్లిదిద్ది, పీఠంపై శ్రీమహావిష్ణువు లేదా శ్రీకృష్ణుని విగ్రహం ఉంచి అర్చిస్తారు.

రైతులకూ పండుగ

ఏరువాకలానే 'తొలి ఏకాదశి' రైతుల పండుగ. పైరుకు చీడపీడలు సోకకూడదని,అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు లేకుండా సేద్యం సాగాలని కోరుతూ ఈ పండుగను జరుపుకుంటారు. మొక్కజొన్న, జొన్న పేలాలను పొడి చేసి బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ రోజున కొద్దిసేపైన తప్పని సరిగా పొలం పని చేయాలన్నది ఒక నమ్మకం. కొత్త కూలీలను మాట్లాడడం లాంటి లావాదేవీలు నిర్వహిస్తారు. 'జీతగాళ్ల'ను కుదుర్చుకోవడం, ఉన్న వారిని కొనసాగించేలా ఒప్పందం చేసుకోవడం పల్లెసీమల్లో ఒకనాటి ముచ్చట. పితృదేవతలకు పేలాల పిండి ఇష్టమని చెబుతారు. వారికి నివేదించి ప్రసాదంగా తీసుకుంటారు. శాస్త్రీయ కోణంగా చూస్తే, వర్షరుతువు ఆరంభంలో ఉష్ణోగ్రతలను బట్టి శరీరం మార్పులకు లోనవుతుంది. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలిగిస్తుంది.'స్వామి కార్యం... స్వకార్యం' అన్నట్లు ఈ తిథినాడు దేవాలయాల్లోనూ, ఇళ్ల వద్ద పేలాల పిండిని ప్రసాదంగా పంచుతారు. ★

'చా'లా మంచి పని జరిగింది, చాలామంచి పని జరిగింది' అన్నాడు.'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభ్ భాయి పటేల్. సాధారణంగా గంభీరంగా ఉండే వ్యక్తి. నిర్వికారంగా ఉండే ఆ వ్యక్తి కె.ఎం, మున్షీతో అలా అన్నారు. బహుశ సంస్థానాలకు సంబంధించిన యేదో జటిల సమస్యకు పరిష్కారం దొరికిందేమో!

బ్రిటన్ జాతీయులు కుటిల రాజకీయాలలో నిష్ణాతులు. గత్యంతరం లేక భారత్ నుండి వెళ్లిపోతూ అనేక రాజకీయ కల్లోలాలు సృష్టించిపోయారు. సంస్థానాలు తమ ఇష్టానుసారంగా భారత్, పాకిస్తాన్ లలో విలీనం చేసుకోవచ్చు, లేదా స్వతంత్ర్యాన్ని ప్రకటించుకోవచ్చుననేది అందులో ఒకటి. ముస్లింలు, హిందువులు తనకు రెండు కళ్లు లాంటి వారనీ, హైదరాబాద్‌ను పాకిస్తాన్‌లో విలీనం చేస్తే హిందువులు బాధ పడతారనీ, భారత్‌లో విలీనం చేయడం ముస్లింలకు ఇష్టం లేదనీ ఈ పరిస్థితుల్లో తన రాజ్యం స్వతంత్రంగా ఉండటమే మంచిదని తెలివిగా ప్రకటించాడు. నిజాం వాస్తవంగా సంస్థానం లోని అధిక సంఖ్యాకులైన హిందువులు స్వతంత్ర భారత్‌లో విలీనం కావడానికే మొగ్గు చూపారు. వీరికి ప్రాతినిధ్యం వహించే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆర్య సమాజాలు అందుకు కృషి చేశాయి. 'మూడు కోట్ల చేతులు నీ మేడను పడతోస్తాయి, మెడనే విడదీస్తాయి, నీకు నిలుచు హక్కులేదు, నీకింక దిక్కులేదు' అన్నాడు దాశరథి. ఆగస్టు 15, 1947 నాటి నుంచి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆందోళనను తీవ్రతరం చేసింది. తీవ్రమైన దమనకాండ జరిగింది.'తన గాథను తానే స్మరించి, భోరున ఏడ్చింది ధరణి' అన్నారు సోమసుందర్.

లాయక్‌అలీ ప్రధాని కాగానే డమ్మీ మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసి దానిలో కొందరు హిందువులను (మాట వినే రామాచారి లాంటి వారిని) చేర్చి తాను మత సహనం గల వ్యక్తిగా ప్రచారం చేయించుకున్నాడు నిజాం. లాయక్ అలీ బయట నుండి గూండాలను జైలుకు తీసుకువెళ్లి జనవరి 11,1948న రాజకీయ ఖైదీలను విపరీతంగా కొట్టించారు. దీనితో రామాచారి రాజీనామా చేశాడు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేకమంది విద్యార్థులను విశ్వవిద్యాలయాల నుండి బహిష్కరించారు. ధన ప్రాణమానాలకు రక్షణ లేకపోవడం వలన లక్షల సంఖ్యలో ప్రజలు వలసపోయారు. ఈ అన్యాయాన్ని బయటపెట్టిన పత్రికల నోళ్లు మూయించారు. బయటనుండి కిరాయి పత్రికా విలేకరులను రప్పించి, తన గురించి అంతర్జాతీయ పత్రికలలో వచ్చేటట్లు చేసుకున్నాడు. భారత ప్రభుత్వంపై విషప్రచారం అందులో భాగం. 'పడమటి బొల్లిగద్దలు పొడిచి పొడిచి తిని విడిచిన అగ్ని సంస్కారం నోచని నగ్న శవాలను' చూశాను అన్నారు దాశరథి. ఈ దశలో న్యాయవాదులు చేసిన ఉద్యమం స్మరణీయమైనది.

ఖలీల్ జిమ్మా సిద్ధికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి. వినాయక్‌రావు విద్యాలంకార్ హైకోర్టులో ప్రముఖ న్యాయవాది, జాతీయవాది. 1948 ఫిబ్రవరిలో హైకోర్టు న్యాయవాదులందరూ వినాయక్ రావు నివాసంలో సమావేశమై, నిజాం హింసాకాండ గురించి చర్చించుకున్నారు. తరువాత 129 ప్రముఖ న్యాయవాదుల సంతకాలతో ప్రధాన న్యాయమూర్తికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. ఇది దాని సారాంశం.

'శ్రీయుత ప్రధాన న్యాయమూర్తి గారికి,
ఉన్నత న్యాయస్థానం, సర్కారే ఆలీ!

తమరి సమక్షంలో తమకు కొన్ని చేదు నిజాలను, యదార్థ దుస్థితిని నివేదించే పరిస్థితి ఏర్పడినందుకు చింతిస్తున్నాం. న్యాయవాదుల సంఘం (బార్) ప్రజలకు న్యాయమందించేందుకు కృషి చేస్తుంది. అవసరమైనప్పుడల్లా ప్రభుత్వానికీ, ప్రజలకూ మార్గదర్శకత్వం చేస్తుంది. మీకు ఈనాడు ఏర్పడిన విషమ పరిస్థితి తెలియనిది కాదు. అయినా మీ దృష్టికి కొన్ని వాస్తవాలను తీసుకురావలసిన బాధ్యత మాకుంది.

దేశంలో శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజల యోగక్షేమాలను చూడడం ప్రతీ ప్రభుత్వ ధర్మం. కానీ ఇక్కడి ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైంది. దాని పాలనా యంత్రాంగం నిరుపయోగంగా ఉంది. సంస్థానంలో కొంతకాలం నుంచి బహిరంగ దోపిడీలు, హత్యలు మామూలైపోయాయి. అయినా ప్రభుత్వం ప్రజారక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ఈ దుష్కృత్యాలను కప్పిపుచ్చుతోంది. ఫలితంగా సాయుధ గూండాలూ, దోపిడీ దొంగలూ దళాలుగా ఏర్పడి గ్రామాలను లూటీ చేస్తున్నారు. హత్యలూ, మానభంగాలు, దహనాలు కట్టుదిట్టంగా జరుగుతున్నాయి. పోలీసులు ప్రజలను కాపాడడానికి బదులు అక్కడక్కడా గూండాలకు అండగా ఉంటున్నారు. ఇక్కడ ప్రబలిన మత దురహంకార కార్యకలాపాలూ, అత్యాచారాల గురించి బాధ్యతాయుతమైన వ్యక్తులు, పత్రికలు ప్రభుత్వాన్ని హెచ్చరించినా ప్రయోజనం లేకుండాపోయింది. పైగా ప్రభుత్వమే మత కలహాల విషాన్ని వెదజల్లుతున్న సంస్థలకు విరాళాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఈ అన్యాయాన్ని ప్రశ్నించిన పత్రికలను నిషేధించి, అనేకమంది న్యాయవాదులను జైళ్లలో నిర్భంధించారు. ప్రభుత్వ

విధానాల ఫలితంగా ప్రజలు ఇళ్లు వదిలి ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. గ్రామవాసులు అడవులలో తలదాచుకుంటున్నారు. సంస్థాన పాలనా యంత్రాంగం స్తంభించిపోయింది.

ఈ పరిస్థితులు చక్కబడే వరకూ మేము న్యాయస్థానాలకు హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాం. సంస్థానాల్లో శాంతి భద్రతలను పునరుద్ధించే వరకూ కోర్టులను బహిష్కరిస్తాం. శాంతిభద్రతలు నెలకొనాలంటే బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఏర్పడాలి. ప్రజల క్షేమాన్ని కాపాడే ప్రభుత్వం కావాలని రాజ్యంలో అన్ని వర్గాలు కోరుతున్నాయి. అప్పటి వరకు మేము న్యాయస్థానాలలో పని చేయడం సాధ్యం కాదు. న్యాయస్థానాలను అవమానపరిచే ఉద్దేశం మాకు లేదు. మా క్లయింట్లకు ఇబ్బంది కలుగకుండా వేరే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ రాజ్యంలో శాంతిభద్రతలు నెలకొనే కాలం వస్తుందని విశ్వసిస్తూ మీ నుండి సెలవు తీసుకుంటున్నాం.'

హైదరాబాదు చరిత్రలోనే ఇది ఒక అపూర్వ ఘటన. సహాయ నిరాకరణోద్యమ కాలంలో కూడా విజయవంతంకాని కోర్టుల బహిష్కరణ ఇక్కడ సంపూర్ణంగా జరిగింది. సుమారు నాలుగు వందల మంది యూనిఫారమ్ ధరించి కాలినడకన హైకోర్టుకు ఊరేగింపుగా వెళ్లి ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞాపన పత్రం సమర్పించి తిరిగి వినాయకరావు గారింటికి బయలుదేరారు. ఈ చర్యను సమర్థిస్తూ

కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

నక్కకు నల్లకోటు దెబ్బ

మద్రాసు బార్ అసోసియేషన్ తీర్మానం చేసింది. ఆలిండియా రేడియో వార్తను ప్రసారం చేసింది. ఈ సాహసవంతమైన వనివలన హైదరాబాద్ నిజస్వరూపం ప్రపంచానికి తెలిసింది. దీనిని మించి న్యాయవాదులు మరో పటిష్టమైన పని కూడా చేశారు. సంస్థానంలో జరిగిన అత్యాచారాలకు సంబంధించిన సాక్ష్యాధారాలు సేకరించారు. ఈ రికార్డులు భారత ప్రభుత్వ వాదనకు అసాధారణ బలాన్నిచ్చాయి. కోర్టుల బహిష్కరణ వార్త సర్దార్ పటేల్‌ను కలిచి వేసింది. 'చాలామంచి పని చేశారని' ఆ సందర్భంలోనే అన్నారు.

సంస్థానంలో ప్రబలిన ఆరాచకత్వాన్ని కళ్లారా చూసిన మేధావివర్గం తల్లడిల్లి పోయింది. సదాశివ రావు అనే యువ న్యాయవాది మిత్రులు జె.వి.నర్సింగ రావు, మాధవరెడ్డి, బారిష్టర్ సహాబుద్దీన్‌లతో కలిసి ఆలోచించాడు. ఆర్థిక బలం లేని న్యాయవాదుల సంగతి ప్రధాన సమస్యగా మారింది. కాబట్టి రూ. 10,000 సహాయనిధిని పోగుచేయాలని ఆలోచించారు. కొందరు అది జరిగాకే కోర్టుల బహిష్కరణ చేపట్టాలని సూచించారు. జె.వి.నర్సింగరావు తన భార్య నగలు తాకట్టు పెట్టి ఆ మొత్తాన్ని తీసుకు వచ్చారు. దానితో పని ప్రారంభమయ్యింది. కె.వి. రంగారెడ్డి, దొంతి గోపాలరెడ్డి సహాయపడ్డారు. ఆందోళన సాగినంతకాలం ప్రతి నెల రెండు వేల రూపాయలు ఇవ్వడానికి, వనపర్తి రాజా రామేశ్వరావు ముందుకు వచ్చారు. తన ఇంట్లో న్యాయవాదుల సమావేశాలు జరుపుకోవడానికి కాశీనాథ్‌రావు వైద్య అంగీకారం తెలిపారు. ఈ సంస్థకు 'ప్లీడర్సు ప్రొటెక్టు కమిటీ' (పీపీసీ) అని పేరు పెట్టారు. వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షుడు. ఉపాధ్యక్షులుగా గోపాల రావు ఎక్బోటే, కార్యదర్శిగా ధరణీధర్, కోశాధికారిగా జె.వి.నరసింగరావులను ఎన్నుకున్నారు. వసంతరావు మధుఖేడ్కర్ ఇంటిని పీపీసీ కార్యాలయంగా నిర్ణయించారు. తరువాత ఆ ఇల్లు 'హైదరాబాద్ ఆనంద భవన్' అని పేర్గాంచింది. తనకు లోబడి పనిచేయాలని స్టేట్ కాంగ్రెసు కోరినా పీపీసీ నిరాకరించింది. ఏ రాజకీయ పక్షానికి చెందకుండా పనిచేసింది.

నియమిత కాలంలో జిల్లా, తాలూకా స్థాయులలో న్యాయవాదులు న్యాయస్థానాలను బహిష్కరించే స్థాయికి వచ్చారు. కొన్ని న్యాయస్థానాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఎక్కడ గృహ దహనాలు, లూటీలు, హత్యలు, మానభంగాలు జరిగినా సంస్థ సభ్యులు స్వయంగా వెళ్లి సమాచారం సేకరించి తీసుకువచ్చేవారు. ఈ సమాచార సేకరణలో లింగాయత్ నాఫ్సరెన్స్, స్థాయీ సంఘం, హిందూ దినపత్రిక విలేఖరి వామన్‌రావులు బాగా సహాయ పడ్డారు. జరిగిన అత్యాచారాలకు వ్యతిరేకంగా విజ్ఞప్తి పత్రాలను ప్రధాని నెహ్రూకు, ఏజెంటు జనరల్ కె.ఎం.మున్షీకి, కాంగ్రెసు అధ్యక్షులు బాబూ రాజేంద్ర ప్రసాద్‌కు పంపేవారు. ముఖ్యమైన ఫోటోలు, ఘటనలకు సంబంధించిన కాగితాలు ప్రభుత్వ శ్వేత పత్రానికి ఉపయోగపడ్డాయి.

హైదరాబాద్‌లో మజ్లిస్ ఇత్తేహదుల్ ముసల్మీన్ చేస్తున్న తీర్మానాలను, ఉపన్యాసాలను ఆంగ్లంలోనికి అనువదించి భారతప్రభుత్వానికి పంపించేవారు. అవే నాలుగు పెద్ద సంపుటాలు. ఇతర భారతీయ భాషల పత్రికలకు పీపీసీ రజాకారుల వార్తలను పంపేది. అయితే కొద్దికాలంలోనే నిజాం పాలకవర్గం పత్రికలపై నిషేధం విధించింది. ప్రభుత్వ వ్యతిరేక వార్తలు ప్రచురించారన్న కారణంగా 'రహనుమా' మూత పడింది. 'ఇమ్రోజ్' సంపాదకుడు షోయబ్ ఉల్లాఖాన్‌ను హత్య చేశారు.

న్యాయవాదుల నిరసనలు, ఊరేగింపులు సంఘటనా స్థలాలలో ప్రజలను విచారించడం వలన పాలక యంత్రాంగంలో కలవరాన్ని కలిగించాయి. న్యాయవాదుల గుర్తింపు రద్దు చేయాలని నిజాంకు నివేదించడం మొదలైంది. అయినా పీపీసీ కార్యకర్తలు నిర్భయంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. దానితో వారిని అరెస్టు చేయడం మొదలైంది. శ్రీరామచంద్ర ఖాదేకర్, వాసుదేవరావు, గౌసుద్‌కర్‌లను బాంబు కేసులో అరెస్టు చేశారు.

1948 సెప్టెంబరు నెలలో ప్రధాని మీర్‌లాయక్ అలీ ఓ ప్రకటన చేస్తూ 'సంస్థానంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉన్నాయి, కనుక భారతసైన్యానికి నిజాంపై దాడి చేయాల్సిన అవసరం లేదని' పేర్కొన్నారు. ఆ వెంటనే హైదరాబాదు లాయక్ అలీ ప్రకనటను ఖండిస్తూ వినాయకరావు (పీపీసీ అధ్యక్షుడు) దానిని ఖండించారు. 'ప్రధానమంత్రి లాయక్ అలీ సంస్థానంలో శాంతిభద్రతలు నెలకొన్నాయని ప్రకటించడం సత్యదూరం. గత ఆరుమాసాల నుండి న్యాయవాదులు ఎందుకు కోర్టులు బహిష్కరిస్తున్నారు? 15 జనవరి, 1948 నుండి 11 ఆగస్టు 1948 మధ్య జరిగిన సంఘటనలను మా సమితి విచారించింది. మజ్లిస్ సభ్యులు జరిపిన అత్యాచారాలను కొన్నిటిని తీసుకుంటే వాస్తవం బయటపడుతుంది. పైన పేర్కొన్న కాలంలో 353 గ్రామాల్లో ఘోర కిరాతకాలు జరిగాయి. 50 గ్రామాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గ్రామస్థులను చంపేశారు. ఆ అమానుష కిరాతకాలను వర్ణించాలంటే మాటలు చాలవు. ఒక్క గోర్జ గ్రామంలో 200 మందిని చంపి, 75 లక్షల రూపాయల ఆస్తిని దోచుకున్నారు. 500 మంది హిందువులను వరుసగా నిలబెట్టి ముస్లింలు కాల్చివేశారు. ఒక మతాన్ని దోచుకున్నారు. కాశీం రజ్వీ అనేక ప్రాంతాలను దోచుకుని లారీల్లో నింపుకొని విజయయాత్ర సాగించాడు. జనవరి నుండి ఆగస్టు వరకూ ఆయా ప్రాంతాల్లో జరిగిన ఘోర మారణకాండను కప్పిపుచ్చడం మాకు సాధ్యం కాదు. మానభంగాలు, మంగళసూత్రాలు లాక్కోవడం నిత్యం జరిగేదే. వీటన్నిటిని విస్మరించి ఇక్కడ శాంతి భద్రతలు నెలకొన్నాయని ప్రకటించడం ప్రపంచం కంట్లో దుమ్ము చల్లడమే. ప్రజలకు రక్షణ కల్పించ కుండా అత్యాచారాలను ఎదుర్కొనకుండా ప్రపంచాన్ని మభ్య పెట్టడం మీకు సాధ్యం కాదు' అని పేర్కొన్నారు.

లాయక్ అలీ ప్రకటనను ఖండిస్తూ వెలువడిన ప్రకటన తర్వాత పరిణామాలు వేగంగా మారి పోయాయి. వ్యతిరేక ప్రకటన వెలువడిన మరుసటి రోజు రాత్రి నిజాం పోలీసులు వినాయకరావు ఇంటిని చుట్టుముట్టారు. ఆయన నివసించే జామ్‌భాగ్‌లోని కింబట్‌లో అరెస్టు చేసి, చంచల్‌గూడాలో ఉంచారు. అప్పటికే అరెస్టు అయి ఆ జైల్లో ఉన్న స్వామి రామానంద తీర్థ 'మీరు కూడా వచ్చేశారా? అన్నారట. 'అవును మిమ్మల్ని విముక్తం చేయడానికి' అన్నారట వినాయకరావు. ఆపరేషన్ పోలో తరువాత న్యాయవాదులు, రాజకీయ ఖైదీలు విడుదలయ్యారు. పీపీసీ సేకరించిన సమాచారాన్ని ఎనిమిది పెట్టెలలో పెట్టి భారతీయ గూఢచారి విభాగాధిపతి నగర్‌వాలాకు స్వాధీనం చేశారు. ఈ అమూల్య చారిత్రకపత్రాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. ★

డాక్టర్ తౌఫీక్ అహ్మద్ ఈజిప్ట్‌కు చెందిన వైద్యుడు. ఒకప్పుడు అల్ కాయిదా, అల్ గమాల్ ఇస్లామియా అనే ముస్లిం మతోన్మాద సంస్థలలో సభ్యుడు. తాను ముస్లింలలో అరుదైన వాడిననీ, ఇప్పుడు ముస్లిం ఉగ్రవాదానికి దూరంగా ఉంటూ ప్రపంచమంతా తిరుగుతూ ఆ అంశం మీదనే ఉపన్యాసాలు ఇస్తున్నాననీ డాక్టర్ తౌఫీక్ తనని తాను పరిచయం చేసుకున్నారు. 1980 దశకంలో ఆయన జీవితమంతా వాటితోనే నిండి ఉంది. ఇప్పుడు ఆయన చేస్తున్నదంతా మితవాద ముస్లిం పంథాలకు భిన్నమైనది కాదు. అయితే ఒక మాజీ ఉగ్రవాది చెప్పే మాటలను ఇంతవరకు ఎవరైనా ఆలకించారా? ఈ కోణమే నన్ను పుస్తకం పట్ల ఆసక్తిని పెంచింది.

ఆ బుర్రల నిండా రక్తపు మడుగులు.. నెత్తుటి అడుగులు...

మొదట్లో రచయిత మనలని మనకు తెలియకుండానే మనని ఇస్లాం వైపు ఆకర్షితులను చేస్తున్నాడా అన్న అనుమానం కలిగింది. కొన్ని పేజీలు చదివిన తరువాత రచయిత నిజాయితీ అవగాహనకు వచ్చింది. అసలు ఉగ్రవాద ఇస్లాం ఇంత ప్రాణాంతక బెడదగా ఎలా రూపాంతరం చెందింది? ముస్లిం ప్రపంచం మీద ఇది ఎందుకు ఇంతగా స్వారీ చేయగలుగుతున్నది? డాక్టర్ తౌఫీక్ ఇలాంటి అంశాలను గాఢంగా చర్చించారు. ఆయన చేరిన జామా ఇస్లామియా అనే ఉగ్ర సంస్థకు నాయకుడు డాక్టర్ అయ్‌మన్ అల్ జవహరి. ఒసామా బిన్ లాడెన్ తరువాత అల్ కాయిదాకు నాయకత్వం వహించడానికి వెళ్లిన వ్యక్తి ఇతడే. కాబట్టి డాక్టర్ తౌఫీక్ అనుభవాలు చాలా లోతైనవి. అయినప్పటికీ తౌఫీక్ నెమ్మదిగా ఖురాన్ ప్రబోధాలకీ, వాస్తవంగా ఆ మత వ్యాప్తి పేరుతో జరుగుతున్న దానికీ ఎక్కడా పొంతన లేదన్న సంగతి గ్రహించారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే ఖురాన్‌కు ఉగ్రవాదులు ఎన్ని వక్రభాష్యాలు చెబుతున్నారో అర్థం చేసుకున్నారు. అప్పటి నుంచి ఇస్లాంను సంస్కరించాలన్న ఆశయంతో పనిచేశారు. ఖురాన్ మీద వచ్చిన వ్యాఖ్యానాలకు కొత్త వ్యాఖ్యానాలు రాశారాయన. చాలా మసీదులకు వెళ్లి తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ పుస్తకంలో రాసినవన్నీ ఒక ఉగ్రవాదిగా తాను నేరుగా చవిచూసిన అనుభవాల సారాంశం ప్రాతిపదికగా ఉన్నవే. హిజాబ్, భయోత్పాతం, పెట్రోడాలర్లు ఉగ్రవాద వ్యాప్తికి ఏ విధంగా దోహదం చేస్తున్నాయో నిశితంగా చర్చించారు డాక్టర్ తౌఫీక్. అంతేకాదు, ఉగ్రవాదం విస్తరింపచేయడంలో సెక్స్ ఆకర్షణల పాత్ర ఉందని ఆయన చెప్పారు. ఇది విస్మయం కలిగించేదే అయినా వాస్తవం.

ఐఎస్ఐఎస్ వంటి ముస్లిం ఉగ్రవాద ముఠాల మనస్తత్వం, నమ్మకాలు ఎలా ఉంటాయో చర్చించడమే ఈ పుస్తకం ముఖ్య ఆశయం. భూమి బల్లపరుపుగానే ఉంటుందన్న ఆలోచనకే ఇస్లాం ఇప్పటికీ కట్టుబడి ఉండడానికి ఉన్న నేపథ్యం ఏమిటో, మానని పుండులాగే అది ఎందుకు ఉండిపోయిందో రచయిత వివరించారు. ఎడారి మతాల ఆరాధనలోని మౌలిక సిద్ధాంతానికి అద్దం పట్టే ఒక ప్రకటనతో ఈ పుస్తకం ఆరంభించారు. దానిని అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు. ఆ తత్వం ఆధారంగానే ఒక చేతిలో కత్తినీ, ఇంకో చేతిలో ఖురాన్‌నూ ఉంచుకుని ప్రపంచంలో సగభాగాన్ని ఇస్లాం ఏలగిలిగింది. ప్రతి కాఫిర్‌ను, అంటే ఇస్లాం స్వీకరించని వారిని, చంపడమే తన బాధ్యత అని ఆ మతం విశ్వసిస్తుంది.

నిజానికి ఇస్లాం గడచిన రెండు దశాబ్దాల నుంచి కూడా తిరిగి లేవలేనంత పతనమైంది. ఇది ప్రపంచ మంతటా కనిపించిన పరిణామమే. స్విట్జర్లాండ్‌తో ఖలీఫా బంధం ఏర్పడిన తరువాతి పరిణామమిది. అయితే 1970 దశకం ఆరంభంలో చమురు ఎగుమతి దేశాల సమాఖ్యలో తలెత్తిన సంక్షోభంతో (అమెరికా రుచి చూసిన తొలి ఇంధన సంక్షోభం) ముడి చమురు ధర భగ్గుమంటూ చుక్కలను తాకింది. కొన్ని నెలల వ్యవధిలోనే బ్యారెల్ ఒక్కంటికి 12 డాలర్ల నుంచి 42 డాలర్లకు ఎగబాకింది. చమురు ఎగుమతి చేసే దేశాలకు ఇబ్బడిముబ్బడిగా లాభాలు వచ్చిపడ్డాయి.

ప్రధానంగా సౌదీ అరేబియాకు లాభాలు వెల్లువెత్తాయి. ఈ 'బల్లపరుపు' భూమి మీద ఒకప్పుడు దారిద్ర్యం అనుభవించిన దేశం సంపన్న దేశాల సరసన చేరింది. ఇదంతా ఒక దశాబ్దంలోనే జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలంతా సౌదీ సంపద దైవ ప్రసాదంగా నమ్మడం ప్రారంభించారు. చమురు బాగా అందుబాటులోకి వచ్చింది. ఈ వ్యవహారమంతా కొందరు అమెరికా, ఐరోపా బానిసలు చూసుకున్నారు. చమురు వెలికితీత కేవలం సౌదీని సంపన్నంచేయడమే కాదు, ఈజిప్ట్, పాకిస్తాన్, సూడాన్ వంటి సోదర ముస్లిం దేశాలకు కూడా అంతో ఇంతో మేలు చేసింది. క్షణాలలోనే ఇస్లాం పునరుద్ధరణ అనే పదబంధం ముస్లిం దేశాలలో విరివిగా వినపడడమూ మొదలయింది. ఆ వెంటనే ఇస్లామిక్ ఉగ్రవాదం అన్న పదం పదకోశంలోకి వచ్చి చేరింది. సౌదీలో పెరిగిన సంపద కొత్త యుగపు మిలిటెన్సీని తెచ్చింది. గతంలోను ఇలాంటి మిలిటెన్సీ ఉన్నప్పటికీ, ఇప్పటి మిలిటెన్సీకీ దానికీ ఉన్న తేడా ఒక్కటే. ఇది విశ్వవ్యాప్తం.

ఇంకొక లక్షణం– ఈ మిలిటెన్సీకి పెట్టుబడి, సిద్ధాంతం సౌదీ ఇవ్వగా, అమెరికా, యూరప్‌లు సర్వ హంగులూ, పరికరాలూ కూర్చాయి. అలాగే ప్రపంచం నలుమూలల నుంచి ఈ మిలిటెన్సీలో భాగం కావడానికి జనం వచ్చారు. వీటిలో కీలక పాత్ర పోషించినవి మాత్రం పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లే. అది ఎవరికీ అంతుపట్టనిదే అయినా, ఇందులో జన్నత్ మీద మోజు కూడా ఉంది. ఉగ్రవాదంలో భాగస్వాముల కోసం 72 మంది భోగస్త్రీలు పై లోకాలలో సిద్ధంగా ఉంటారన్న నమ్మకం ఒకటి. ఈ నమ్మకం ఏమాత్రం సడలిపోకుండా ఆ మత గురువులు నిరంతరం పాటు పడుతూనే ఉంటారు. ఇది తప్పనిసరిగా చదవ వలసిన పుస్తకమని ఎందుకు చెప్పాలంటే, ఒక ఇస్లామిక్ ఉగ్రవాది బుర్రలో ఏమి ఉంటుంది అన్న అంశాన్ని చర్చించడమే కాకుండా, ఈ బెడదతో పోరాడే వాస్తవ వ్యూహం గురించి కూడా ఈ పుస్తకం చెబుతుంది. ఇవన్నీ కూడా ఒక మాజీ ఉగ్రవాది అనుభవాలు కావడం ఇక్కడ ఆసక్తి కలిగించే అంశం. ఏ విధంగా చూసినా ఈ పుస్తకం అందించిన కొన్ని అంశాలు తప్పనిసరిగా అధ్యయనం చేయవలసినవే.

భూమ్మీద పుట్టిన ప్రతి ముస్లిం ప్రాథమిక లక్ష్యం ఏమిటి? ఇస్లాం ఆధిపత్యానికి ప్రపంచం మొత్తాన్ని దాసోహమనేటట్టు చేయడమే. అంతవరకు ఏ ఒక్క యువకుడు తప్పుదోవ పట్టినవాడని భావించ నక్కరలేదు. వాళ్ల ఏకైక అస్తిత్వమే ముస్లిం అనిపించు కోవడం. ముస్లిం మాత్రమే ముస్లిం. క్రైస్తవులు, యూదులు, బౌద్ధులు, హిందువులు కేవలం కాఫిర్లు. వీళ్లు ఎందుకు భూమ్మీద ఉన్నారంటే ముస్లింలు ఉపయోగించుకోవడానికే ఉన్నారు. ఇంకా చెప్పాలంటే ముస్లింలు లైంగిక అత్యాచారాలు జరుపు కోవడానికీ, ముస్లింల చేతిలో చావడానికీ మాత్రమే ఉన్నారు. కాబట్టి ముస్లింలకు వాళ్ల లక్ష్యాల మీద స్పష్టమైన అవగాహన ఉంది. ప్రతి ముస్లిం కుటుంబంలోని బిడ్డకు ఇదే చెబుతారు. ఇదే బోధిస్తారు.

వాళ్లు నమ్మేలా బోధిస్తారు తప్ప, ఆ బోధనల గురించి పిల్లలు ఆలోచించేటట్టు చేయడం వాళ్ల ఉద్దేశం కానేకాదు. ఆ అవకాశం ఇవ్వరు. దీనికి విరుద్ధంగా హిందువులు తమకు తామే సత్యాన్వేషకులుగా మాత్రమే భావించుకుంటారు. బోధనలు వినడానికే ఉన్నామని అనుకుంటారు. ఇవే కాకుండా ఇతరులు ఉగ్రవాదం వైపు ఆకర్షితులను చేయడానికి ముస్లింలు చేసే ప్రమాణాలు కూడా ఉన్నాయి. మనిషికి హద్దులు లేని శక్తి, కాఫిరులైన బానిసల ద్వారా లభించే ఎల్లలులేని లైంగిక సుఖం దక్కుతాయని ప్రమాణం చేస్తారు.

అన్ని కాఫిర్ దేశాలు నిర్మాణంలోనే సహనం కలిగి ఉంటాయి. లేకపోతే సహనం కలిగి ఉన్నట్టు కనిపించడానికి తపన పడతాయి. దీనినే ముస్లిం దేశాలు 'ఇస్లాంకి తాకత్' అని చెబుతాయి. అంటే మనం ఒదిగి ఉండే కొద్దీ, ముస్లిం దేశాలు ఇంకా ఇంకా ఒదిగి ఉండాలని కోరుకుంటాయి. సహనం, స్వేచ్ఛ వంటి అంశాలను ఇస్లామిస్టులు కేవలం బలహీనతగానే పరిగణిస్తారు. వీధులలో హిజాబ్‌లు ఎంత ఎక్కువగా కనిపిస్తే, ఇస్లామిక్ ఉగ్రవాదానికి అంత అవకాశం ఉందనే అర్థం. ఇందుకు సంబంధించి ఈ పుస్తక రచయిత లోతైన అవగాహనతో ఒక వ్యాఖ్య చేశారు. అది, హిజాబ్ విస్తరణకీ, ఇస్లామిక్ ఉగ్రవాదం వ్యాప్తికీ అవినాభావ సంబంధం ఉంది.

ఇండోనేషియా, ఈజిప్ట్, అల్జీరియా, బ్రిటన్ వంటి దేశాలలో హిజాబ్ ధారణ ముస్లిం యువతులకు అనివార్యం చేశారు. ఇస్లామిక్ ఉగ్రవాదం అక్కడే ఎక్కువగా కనిపిస్తున్నది. వాళ్ల పుస్తకాలు జిహాద్‌ను, హింసను బోధిస్తాయి. ఇలాంటి బోధనలకు మూలాలు మదర్సాలలో ఉంటాయి. వాళ్లు దేశంలో మరొక దేశం సృష్టిస్తారు. అది భారత్ కావచ్చు, అమెరికా, ఐరోపా కూడా కావచ్చు. వాళ్లు చేసేది ఇదే. వీళ్లు బలపడిన ఏ దేశాన్నయినా పరిశీలించండి! అక్కడ ఒక చిన్న పాకిస్తాన్, బుల్లి అరబ్, మినీ సిరియా కనిపిస్తాయి. ఆ ప్రాంతానికి ఇతరులను అనుమతించరు. ఒకవేళ లోపలికి ప్రవేశిస్తే మెడ మీద పడడానికి కత్తి సిద్ధంగా ఉంటుంది. ఇంకొకటి– వాళ్లు బలహీనులను చిన్నచూపు చూస్తారు. చైనా అంటే వాళ్లకి ఎంత గౌరవమో, అంత భయం. డేనిష్ పత్రిక ఒకటి మహమ్మద్ మీద 2005లో వ్యంగ్య చిత్రాలు ప్రచురించింది. ఇందుకు క్షమాపణ చెప్పిన తరువాత మాత్రమే అక్కడ ముస్లిం అల్లరి మూకలు రెచ్చిపోయాయి. వాళ్ల లక్ష్యసాధనలో లైంగిక అత్యాచారం పెద్ద ఆయుధం. ఇందుకు సంబంధించిన ఒక వాస్తవం ఉన్నది. ముస్లిమేతర దేశాలలో లైంగిక



'ఇన్‌సైడ్ జిహాద్: అండర్‌స్టాండింగ్ అండ్ కన్‌ఫ్రాంటింగ్ రాడికల్ ఇస్లాం'
రచయిత: డాక్టర్ తౌఫీక్ హమీద్.

అత్యాచారాలకు పాల్పడినవారిలో ముస్లింలే ఎక్కువ. డెన్మార్క్‌లో జరిగిన అత్యాచారాలు 75 శాతం, నార్వేలో 65 శాతం, భారత్‌లోను 65 శాతం ముస్లింలు చేసినవిగానే తేలింది. కానీ, ఎక్కడైనా సరే, ఏ సందర్భంలో అయినా సరే, ముస్లింలు తాము బలిపశువులుగా మిగిలిపోయామని వాదిస్తారు. ఇందుకు భారతీయ ముస్లింలు మినహాయింపు కాదు. వీళ్లు ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడానికి ప్రజాస్వామ్యాన్నే ఉపయోగించు కుంటారు. ఏదో శతాబ్దంలోకి మళ్లడానికి ఆధునిక మార్గాలను ఉపయోగించుకోవాలని చూస్తారు. వాళ్లతో కఠినంగా ఉంటే కనుక విజయం అవతలివారిదే అవుతూ ఉంటుంది.

రచయిత వృత్తి రీత్యా వైద్యుడు. అందుకే ఇందులో ఉపమానాలు, పోలికలు వైద్యశాస్త్రం, దాని పరిభాషలో ఉన్నాయి. కేన్సర్ అనే పదం ఇందులో తరచు కనిపిస్తుంది. ముఖ్యంగా ఇస్లాం గురించిన ప్రస్తావనలలో రచయిత కేన్సర్ అన్న పదమే ఎంచుకున్నారు. రచయితను బట్టి, వాళ్ల ప్రవృత్తులను బట్టి ఈ ధోరణి సహజమైనదిగానే తీసుకోవాలి. ఇమ్రాన్‌ఖాన్ క్రికెటర్. ఆయన తన ఉపన్యాసాలలో ఆ క్రీడకు సంబంధించిన పదబంధాన్ని ప్రయోగించడం తెలిసినదే. ఈ పుస్తకం ముస్లిం ఉగ్రవాదుల ఆలోచన, ఆచరణలకు సంబంధించి, దానిని ఎదుర్కొనడానికి ఉన్న పద్ధతుల గురించి గొప్ప అవగాహన కల్పిస్తున్నప్పటికీ, చాలా దేశాలు ఇస్తామిక్ ఉగ్రవాదంతో కఠినంగా వ్యవహరించడానికి ముందుకు రావడం లేదు. కారణం చమురు దిగుమతుల మీద భయంతోనే.

దేశంలో ఏ మూల ఉన్న ముస్లిం సమాజంతో వైరం పెంచుకున్నా, ఆరేబియా దేశాల నుంచి చమురు ఆగిపోతుందని వీళ్లందరి ఊహ. చమురు ఎగుమతి దేశాలతో గొడవ పెట్టుకోవడమన్న ఆలోచన కూడా వీరికి రాదు. అందుకే ఈ పుస్తక రచయిత ఇలాంటి అంచనాకు వచ్చి ఉండవచ్చు. ఎప్పుడైతే పుడమితల్లి చమురు నిల్వలను ఇవ్వడం మానేస్తుందో, అప్పటి నుంచి ఇస్లామిక్ ఉగ్రవాదం కూడా నశించిపోవడం మొదలవుతుందని ఆయన అంచనా.

రచయిత చదువుకున్నది వైద్యశాస్త్రం. దీనితో ఒక ముస్లిం ఉగ్రవాదిగా ఎదగడంలో కనిపించే పరిణామాలను చాలా చక్కగా విశదీకరించారు. ద్వేషం అనే లక్షణం దగ్గర మొదలై, అంతిమంగా ఉగ్రవాదిగా మారే క్రమాన్ని, ఆ దశలను విశ్లేషించారు. సహజమైన ఆలోచనలను చంపుకుని చావులు, హింస పట్ల ప్రదర్శించే మానవీయమైన స్పందన కూడా ఇంకిపోయి, ఆ దశకు ఎలా చేరుకుంటారో కూడా రచయిత చెబుతారు. ఒక సీనియర్ ఉగ్రవాది తనకు చెప్పిన మాటలను రచయిత ఉటంకించారు. 'ఒకరి మెదడు గాడిద కంటే తక్కువేమీ కాదు. ఆ గాడిద మీద నీవు అల్లా సౌధం వరకు రావచ్చు. లోపలికి ప్రవేశించి నప్పుడు మాత్రం ఆ గాడిదని అక్కడ వదిలిపెట్టాలి' అన్నాడట. ఒక ముస్లిం ఉగ్రవాది ఆలోచనలో ఎంత పాశవికత ఉంటుందో తెలుసుకోవడానికి ఈ పుస్తకం చదవడం అవసరం. అప్పుడే దానిని ఎదుర్కొనే మార్గాలు బోధపడతాయి. అందుకే దీనిని ప్రతి ఇస్లామేతరుడు చదవడం అనివార్యం.

('ఆర్గనైజర్' ప్రచురించిన అమిత్ అగర్వాల్ సమీక్ష అధారంగా)

దేవభూమిపై రాకాసి ము

మొన్న గోహత్య. నిన్న లవ్ జిహాద్ ఉదంతం. రేపు ఏం జరగబోతున్నదో? దేవభూమి ఉత్తరాఖండ్ భవిష్యత్తు ఏమిటి? పురోలా పట్టణం ఎందుకు అంతగా అట్టుడికినట్టు ఉడుకుతోంది? హిందువులకు అతి పవిత్రమైన చార్‌ధామ్ క్షేత్రాలు ఉన్న ఈ రాష్ట్రంలో జనాభా సమీకరణాలు మారడంతో ఎలాంటి పరిణామాలు ఏర్పడతాయో అనుభవంలోకి వచ్చింది. లవ్ జిహాద్ ఘటనతో మేల్కొని 'దేవభూమి రక్షా అభియాన్' ఉద్యమం ప్రారంభించడం దేశ ప్రజలను ఆకర్షించింది. ఉత్తరాఖండ్‌లో ఆ పరిణామాల గురించి తెలుసుకుందాం..

దేవతలకు కొలువైన రాష్ట్రం ఉత్తరాఖండ్ అని హిందువులు విశ్వసిస్తారు. ఇది హిమాలయ పర్వత శిఖరాల చెంత ఉన్న చిన్న రాష్ట్రం. అత్యంత పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రాలకు నెలవు. పవిత్ర గంగానదికి పుట్టినిల్లు. అందుకే అది దేవభూమి. దేవభాషగా ప్రసిద్ధి పొందిన సంస్కృతం అధికారిక భాషల్లో ఒకటిగా ఉన్న ఏకైన రాష్ట్రం కూడా ఉత్తరాఖండే. అడవులు, పర్వతాలు, నదులు, హిమవాహినులతో పర్యాటకులను ఎంతగానో ఆకర్షించే ఈ రాష్ట్రంలో పవిత్ర చార్‌ధామ్ యాత్రలో భాగమైన హరిద్వార్, హృషీకేశ్, బదరీనాథ్, కేదారనాథ్ ఉన్నాయి. భారత్‌తోపాటు ప్రపంచ దేశాల్లోని హిందువులు జీవితంలో ఒక్కసారైనా చార్‌ధామ్ యాత్ర చేయాలనే సంకల్పంతో ఇక్కడికి వస్తుంటారు.

ధార్మికంగా ఎంతో ప్రధానమైన పుణ్యక్షేత్రాలున్న ఉత్తరాఖండ్‌లో సహజంగానే హిందువుల జనాభా ఎక్కువ. కానీ గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన పరిణామాలు ఇక్కడి ప్రజలను ఆందోళనలోకి నెట్టాయి. జనాభా లెక్కలు క్రమంగా మారిపోయాయి. సాధారణంగా ఉపాధి అవకాశాలు అధికంగా ఉండే ప్రాంతాలకే వలసలు ఉంటాయి. కానీ అతి తక్కువ అందునా ఆధ్యాత్మిక, పర్యాటక ఆదాయం మాత్రమే ఉండే ఉత్తరాఖండ్‌కు ఇతర మతాల వారు రావడం అనుమానాలకు ఆస్కారం ఇచ్చేదే. ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి ఎక్కువగా వలసవస్తున్నారు. వీరిలో బంగ్లాదేశీయులతో పాటు మైన్మార్ రొహింగ్యాలు కూడా ఉండటం గమనించ వచ్చు.

కొన్ని సంవత్సరాలు నిశ్శబ్దంగా జరిగిన వలసల దుష్ప్రభావం ఉత్తరాఖండ్‌లో స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వ, అటవీభూముల అక్రమణలు పెరిగాయి. వ్యాపారాలు కూడా క్రమంగా స్థానికుల నుంచి వలస వచ్చిన వారి చేతిలోకి వెళ్లిపోతున్నాయి. ఉత్తరాఖండ్‌లో ఒకప్పుడు నేరాలు, హింస చాలా తక్కువ. దాదాపు లేవనే చెప్పాలి. దొంగతనం తెలియదంటే అతిశయోక్తి కాదు. యాత్రికులు ఎవరైనా వస్తువులు మరచిపోతే తిరిగి వచ్చేవరకూ అక్కడే భద్రంగా ఉండేవి. ఇలాంటి ప్రాంతంలో గత కొన్నేళ్లుగా నేరాలు పెరిగాయి.

లవ్ జిహాద్ కలకలం

ఉత్తరాఖండ్‌లో ఎన్నడూ లేని విధంగా 2011లో గోహత్య జరిగింది. గోమాతను చంపి, గర్భంలోని దూడను బయట పడేయడం ఆందోళనకు గురి చేసింది. ఇది కుట్ర పూరితంగా జరిగిందని అందరికీ స్పష్టంగా అర్థమైపోయింది. తాజాగా జరిగిన మరో పరిణామం ఉత్తరాఖండ్ ప్రజలను ఉలిక్కి పడేలా చేసింది.

డెహ్రాడూన్‌కు 145 కిలోమీటర్ల దూరంలోని ఉత్తరకాశీ జిల్లాలోని చిన్న పట్టణం పురోలా. మే 26న ఇక్కడి మార్కెట్‌లోని దుకాణదారుల్లో ఒకరి కుమార్తె 9వ తరగతి చదువుతున్న బాలిక అపహరణకు గురైంది. ఉవేద్‌ఖాన్ అనే యువకుడు ఆమెను ఎత్తుకెళ్లాడని గుర్తించారు. ఇందుకు జితేంద్ర సైనీ సహకరించాడని తేలింది. వీరిద్దరిలో ఒకడు పంచర్లు వేసేవాడు, మరొకడు దుప్పట్లు నేసేవాడు. ఉవేద్‌ఖాన్ బాలికకు ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ట్రాప్ చేశాడు.

ఈ కిడ్నాప్ ఘటనతో పురోలా ప్రజలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయారు. అక్కడి వ్యాపారులు, స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగి బంద్‌కు పిలుపునిచ్చారు. కొందరు వ్యక్తులు బయటి నుంచి వచ్చి వ్యాపారాలు చేస్తున్నవారి దుకాణాలను ధ్వంసం చేశారు. ఈ ఆందోళనలో భయపడ్డ కిడ్నాపర్ ఐదు రోజుల తర్వాత బాలికను వదిలేశాడు. అక్కడికి దగ్గర్లోని వికాస్‌నగర్‌లో ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు.

గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తే తాజాగా జరిగింది 'లవ్ జిహాద్' అని స్పష్టంగా అర్థమైపోయింది. బయటి వ్యక్తులు వచ్చిన తర్వాతే తమ పట్టణంలో నేరాలు మొదలయ్యాయని స్థానికులు గుర్తించారు. నవ్‌గావ్, చిన్యాలిసోర్, మోరీ తదితర ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఘటనలు వెలుగు చూశాయి. దాదాపు రెండేళ్ల క్రితం మోరీలో ఒక హిందూ అమ్మాయిని అపహరించి ఓ దుకాణంలో బంధించారు. ఆమె ఏడుపు బయటకు వినిపించడంతో కుట్ర బయటపడింది. ఇక్కడ ఒక్క లవ్ జిహాదే కాదు.. భూ జిహాద్, వ్యాపార్ జిహాద్ కూడా కొనసాగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఇంతటితో వదిలేస్తే మరింత ప్రమాదమని గ్రహించారు.

ాకల కన్ను

హిందువులుగా పేర్లు మార్చుకొని..

ఉత్తరాఖండ్‌లోనే వెలుగు చూసిన మరో ఘటన ఇది. మహ్మద్ సలీక్ డెహ్రాడూన్‌లో జూనియర్ అడ్వకేట్. ఇతని సోదరుడు బంగ్లాదేశ్ లో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. ఈ ఇద్దరు ఉత్తరప్రదేశ్ బిజ్నోర్‌కు చెందినవారు. సలీక్ తనను లక్కీరాణాగా పరిచయం చేసుకొని ఓ హిందూ అమ్మాయిని ప్రేమలోకి దింపాడు. ఇతని తమ్ముడు కూడా హిందూ పేరు పెట్టుకుని మరో అమ్మాయితో ప్రేమ నటించాడు. మరో విచిత్రం ఏమిటంటే వీరిద్దరూ ఆ యువతులను ఇటీవల విడుదలైన కేరళ స్టోరీ సినిమాకు తీసుకెళ్లి, హిందూ అమ్మాయిలను ముస్లింలు ఎలా ట్రాప్ చేస్తున్నారో చెబుతూ వారి నమ్మకాన్ని పొందారు. సలీక్ పెళ్లి చేసుకుంటానంటూ ఆ యువతితో పలుమార్లు శారీరకంగా కలిశాడు.

ఈ కుట్రలో సలీక్ తల్లిదండ్రులు కూడా పాల్పంచుకున్నారు. తండ్రి బిజ్నోర్‌లో అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది. ఇద్దరు యువతుల కుటుంబాలను ఒప్పించి అక్టోబర్ 4న పెళ్లి కూడా కుదుర్చుకున్నారు. అయితే వీరు చేసిన ఒక చిన్న పని కుట్రను బయటపెట్టింది. మహ్మద్ సలిక్ పండిత్వాడి ఏరియాలో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. తన పేరు లక్కీరాణా అని, తన తండ్రి పేరు దినేష్ రాణా అని పరిచయం చేశాడు. యజమానికి అడ్వాన్స్ చెల్లించేందుకు ఆన్‌లైన్ పేమెంట్ చేశాడు. ఇందులో అతని పేరు మహ్మద్ సలీక్ అని కనిపించింది. యజమానికి అనుమానం వచ్చి పోలీసులు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. హిందూ అమ్మాయిలను ట్రాప్ చేసేందుకు ఇలా పేర్లను మార్చుకుని నాటకం ఆడుతున్నట్లు తేలింది. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. బంగ్లాదేశ్‌లో ఉన్న అతని తమ్ముడిని విచారించేందుకు పిలిచారు.

దేవభూమి రక్షా అభియాన్

పురోలా లవ్ జిహాద్ ఘటనతో ఇతర ప్రాంతాల వారిని, ముఖ్యంగా మతోన్మాద జిహాదీ శక్తులను రాష్ట్రం నుంచి బయటకు పంపించాలనే డిమాండ్‌తో 'దేవభూమి రక్షా అభియాన్' పేరుతో ఉద్యమం మొదలైంది. పురోలా, ఉత్తరకాశీ సహా అన్ని పట్టణాలు, ప్రాంతాలు అట్టుడికిపోయాయి. విజయవంతంగా బంద్‌లు జరిగాయి. స్వధర్మాన్ని, ప్రాంతాన్ని రక్షించుకోవాలని, దేవభూమి పవిత్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి స్వామి దర్శన్‌భారతి మార్గదర్శనం చేస్తున్నారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్ మద్దతు పలికాయి. ముఖ్యంగా స్నెక్ బాగ్, జాఖడ్, నగ్తీబ్బ, తట్యూర్, సక్లానా, దంతా, పురోలా, బార్కోట్, ఉత్తరాక్షి ప్రాంతాల్లో చొరబాట్లు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. తమ ప్రాంతాల నుంచి బయటివారు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. వీరి చెరలోని ప్రభుత్వ, అటవీ భూములను విడిపించాలని డిమాండ్ చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దుతు ఇచ్చారు. రాష్ట్రానికి చెందిన పార్టీలు, రాజకీయాలకు అతీతంగా తమ మద్దతును ప్రకటించాయి.

ఈ ఉద్యమానికి సంబంధించిన వార్తలు ఉత్తర భారతదేశ మీడియాలో విరివిగా వెలువడినా దక్షిణాది మీడియా దాదాపు పట్టించుకోలేదు. మన తెలుగు పత్రికలు, టీవీ ఛానల్స్ దాదాపు ఈ వార్తలనే ఇవ్వలేదు. మరోవైపు కొన్ని జాతీయ మీడియా సంస్థల ఏకపక్ష వార్తా కథనాలతో అక్కడ ముస్లింలకు వ్యతిరేకంగా గొడవలు ఏవో జరుగుతున్నాయనే అపోహలు ఏర్పడ్డాయి.

మహా పంచాయత్

ఉత్తరాఖండ్‌లో జరిగిన ఈ పరిణామాలు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పురోలాతో పాటు అనేక ప్రాంతాల్లో రాష్ట్ర పోలీసు యంత్రాంగం 144 సెక్షన్ విధించి కర్ఫ్యూ అమలు చేసింది. మరోవైపు తమ ప్రాంతంలో ఇతర ప్రాంతాల వ్యక్తుల చొరబాట్లు, లవ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా దేవభూమి రక్షా అభియాన్, పురోల ప్రధాన్ సంస్థాన్‌తో పాటు స్థానికులు జూన్ 15న పురోలాలో మహాపంచాయత్ నిర్వహించాలని తలపెట్టారు. దీనికి ఉత్తరకాశీ జిల్లా యంత్రాంగం అనుమతి నిరాకరించింది. మరోవైపు దీనికి పోటీగా ముస్లిం వర్గాలు జూన్ 18న డెహ్రాడూన్‌లో మరో మహాపంచాయత్ తలపెట్టారు. డెహ్రాడూన్, వికాస్‌నగర్, హరిద్వార్, రూర్కీ, హల్ద్వానీ, ఉదమ్‌సింగ్‌నగర్‌లకు చెందిన ముస్లింలు ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దీనికి కూడా అధికారులు అనుమతి ఇవ్వలేదు.

లవ్ జిహాద్‌పై చర్యలు తీసుకుంటామని సీఎం పుష్కర్ సింగ్ ధామి హామీ ఇవ్వడంతో రెండు వర్గాలు మహాపంచాయత్‌లను రద్దు చేసుకున్నాయి. అనేక స్థాయుల్లో చర్చలు జరిగిన తర్వాత దీన్ని రద్దు చేసుకున్నారని జిల్లా పోలీసు యంత్రాంగం తెలిపింది. ఎవరైనా వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్నిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ఘటనల్లో పాలనా యంత్రాంగం సక్రమంగా వ్యవహరించింది. ఎవరైనా దోషి అయితే అతనిపై చట్టం పనిచేస్తుంది. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు.

ఓవైసీ జాగ్రత్త

ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తమ రాష్ట్రంలో మత కల్లోలాలను రెచ్చగొడుతున్నారని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింఘ్ ధామి విమర్శించారు. శాంతియుత వాతావరణాన్ని భంగపరచడాన్ని సహించబోమని చెప్పారు. ఘర్షణలు జరుగుతున్న ఉత్తరకాశీ జిల్లా పురోలా పట్టణంలో మహా పంచాయత్ నిర్వహణకు అనుమతించ కూడదంటూ ఒవైసీ చేసిన ట్వీట్‌ను తప్పు పట్టారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రావత్ ఓవైసీవి విద్వేషపూరిత ప్రసంగాలని ఆరోపించారు. ఆయన జాగ్రత్తగా మాట్లాడాలని, అలా చేస్తేనే రాష్ట్రంలోని రానిస్తామని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడేలా మదర్సాల్లో పిల్లలకు మంచి విలువలు నేర్పించాలని మౌల్వీలకు సూచించారు. హిందూ మత నాయకులు మాత్రం తప్పుడు పనులు చేసేలా ఎన్నడూ యువతను రెచ్చగొట్టబోరని అన్నారు.

రోటీ-బేటీ-చోటీ

మత మార్పిడుల కుట్రలు మూడు రకాలుగా జరుగుతున్నాయని ఉత్తరాఖండ్ ప్రజలు గుర్తించారు. రోటీ: ముందుగా ఆహార అలవాట్ల మీద దాడి.. బేటీ: అమ్మాయిలను అపహరించడం.. చోటీ: అంటే శిఖ, ధార్మిక విశ్వాసాలను కించపరచడం.. ఉత్తరాఖండ్ ప్రజలకు వచ్చిన చైతన్యం దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా కనువిప్పు కలిగించాలి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, పెద్దకాకాని ఇతర పుణ్యక్షేత్రాల్లో అన్యమతస్తుల చొరబాట్లు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి విషయాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



జీవితాన్ని సార్థకం చేసేదే గురుపూజ

‘అఖండ మండలాకారం వ్యాప్తమ్ యేన చరాచరమ్
తత్పదమ్ దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః’

వ్యక్తి, సమష్టి, సృష్టి, పరమేష్టి అన్నీ అఖండ మండలాకారంలో అనుబంధంతో పెనవేసుకున్నాయి. అంటే ఈ సృష్టిలో వ్యక్తి, సమాజం, ప్రకృతి (పర్వతాలు, నదులు, కొండలు, కోనలు, వృక్ష సంపద) పశు పక్ష్యాదులు భగవంతుడు మధ్య ఉన్న ఈ సంబంధాన్ని ఎవరి పాదాల దగ్గర కూర్చొని తెలుసుకొని అనుభూతిని పొందుతున్నామో ఆ గురు చరణాలకు నమస్కరిస్తున్నాము. ఈ సృష్టి అంతా కూడా ఒకే దైవీశక్తి నుండి ప్రకటిత మయిందనేది సత్యం. ఈ సత్యాన్ని దర్శింప చేసేవారే గురువు.

“అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానంజన శలాకయ
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః”

అజ్ఞానం అనే చీకటి నుండి జ్ఞానం అనే వెలుతురును ప్రసరింపజేసేవాడే గురువు. ఇది భారతీయ గురు పరంపర. పూజ్యశ్రీ వ్యాస భగవానుడు మన సమాజానికి ఆది గురువు. ఆషాడ పూర్ణిమను గురుపూర్ణిమ పేరుతో వేలాది సంవత్సరాలుగా మన సమాజం పండుగలా జరుపుకుంటున్నది.

“వ్యాసాయ విష్ణు రూపాయ – వ్యాస రూపాయ విష్ణవే”

అని విష్ణు సహస్ర నామం చెప్పింది. వ్యాస మహర్షిని శ్రీ మహావిష్ణువు అవతారంగా భావిస్తారు.

ఆషాడమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా పరిగణిస్తారు. ఇది వేదవ్యాసుని జన్మదినం. ఇతడు పరాశర మహర్షికి, సత్యవతికి, కృష్ణ వర్ణం (నల్లరంగు)తో ఒక ద్వీపంలో జన్మించాడు. కనుక కృష్ణ ద్వైపాయనుడిగా ఖ్యాతిగాంచాడు. తన తండ్రి పరాశర మహర్షి సంకల్పించి, పోగుచేసిన వేద రాశులను, జ్ఞానాన్ని నిత్య కర్మలలో, క్రతువులలో వాటి వాటి ఉపయోగాన్ని బట్టి ఋగ్,యజుర్, సామ, ఆధర్వణ అను నాలుగు వేదాలుగా ఏర్పరచినందువల్ల వేద వ్యాసుడు అనే పేరుతో సార్థక నామధేయుడైనాడు. తదుపరి బ్రహ్మ ఆశీస్సులతో, సరస్వతి కటాక్షంతో విఘ్నాధిపతి గణేశుడు రాయగా చతుర్వేదాలలోని సారం ప్రతిబింబించే విధంగా ఘనతకెక్కిన మహా భారత ఇతిహాస కావ్యాన్ని రచింపజేశాడు. అందుకే మహాభారతం పంచమ వేదం అయింది. వీటితోపాటు అష్టాదశ పురాణాలను మరెన్నో పురాణేతిహాసలను ప్రసాదించిన పూజ్యుడు.

గురు అన్న రెండు అక్షరాలలో ‘గు’ అనగా తమస్సు లేదా చీకటి. ‘రు’ అనగా చీకటిని తొలగించే వాడు. గురువు వ్యక్తిలోని అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి, జ్ఞానం అనే జ్యోతితో వెలుగు నింపేవాడు అని అర్థం.

భారతదేశంలో గురుపరంపర అనాదిగా వస్తున్నది. త్రిమూర్తులు, నారద ముని నుండి ఈ పరంపర ప్రారంభమైనదని చెప్తూ ఉంటారు. శ్రీరామ, శ్రీకృష్ణ అవతారాలలో కూడా ఈ పరంపర కొనసాగింది.

ఆధునికయుగంలో గురుశిష్య పరంపరలోని త్యాగం, సమర్పణను ఆధారంగా తీసుకొని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఒక సంస్థగా సంఘటిత సమాజ నిర్మాణం కోసం కాషాయ జెండా (భగవాధ్వజం)ను గురువుగా స్వీకరించింది. ఇది ఒక పవిత్రమైన, వినూత్నమైన పద్ధతి. కాషాయ జెండా మన భారతీయ సంస్కృతిలోని త్యాగం, సమర్పణలకు ప్రతీక. భారతదేశ చరిత్రలోని ఉత్థాన, పతనాలకు సాక్షి. దేశ సౌభాగ్యానికి ఆధారం సంఘటిత సమాజమే. సంఘటిత సమాజానికి ఆధారభూతమైన వాడు సాధారణ వ్యక్తి. అందుకే సర్వసాధారణ వ్యక్తులలో త్యాగం, నిస్వార్థ భావన నిర్మాణం చేసేందుకు భగవాధ్వజాన్ని గురువుగా స్వీకరించింది సంఘం. ఇదే సృష్టి వికాసానికి ఆధారం.

తేల్ జలే బత్తీ జలే – లోగ్ కహే దీప్ జలే.

నూనె, ఒత్తి మండుతున్నాయి. కాని ఆ కాంతిని చూసేవారు దీపం మాత్రమే వెలుగుతున్నదని అంటుం టారు. ఇది ప్రకృతి నియమం. కాని వాస్తవానికి వెలుతురును ప్రసాదిస్తున్న నూనె, ఒత్తి రెండూ పేరుకు కూడా సోచుకోకుండా సర్వోన్నత సమర్పణాభావాన్ని ఆకళింపు చేసుకొన్నాయి. విత్తనం నుండి చెట్టు మొలకెత్తుతుంది. అది మహా వృక్షంగా విస్తరిస్తుంది. కాయలు, పండ్లు వస్తాయి. అందులోనుండి విత్తనం లభిస్తుంది. ఇందులో విత్తనం మట్టిలో కలిసిపోయి నష్టపోయిందని ఒక దృష్టికోణం. కానీ విత్తనం తనకు తాను సమర్పించుకొని ఒక చెట్టుగా వికసించి తన జీవితాన్ని సార్థకం చేసుకుందని ఇంకో దృష్టికోణం. అసలు సృష్టి

వి.భాగయ్య
అఖిలభారత కార్యకారిణి సభ్యులు, ఆర్ఎస్ఎస్

అంతా కూడా ఈ సమర్పణ భావం మీదనే ఆధారపడిందని చెప్పవచ్చు. సృష్టిలో చెట్లు చేమలు, సూర్యరశ్మి సహకారంతో మానవ సమాజం అంతా ఉత్పత్తి చేస్తున్న బొగ్గుపులుసు వాయువును తీసుకొని తమ ఆహారాన్ని తయారుచేసుకుంటాయి. దాని ద్వారా మానవ సమాజానికి అత్యంత అవసరమైన ప్రాణవాయువును అందజేస్తున్నాయి. ఇలాంటి సమర్పణ భావం ప్రతి వ్యక్తిలో నింపడమే గురుపూజ విశిష్టత.

'శివోభూత్వా, శివం త్యజేత్' శివుడిని పూజించడం అంటే తాను స్వయంగా శివునిగా తయారుకావడమే. గురుపూర్ణిమ రోజున కాషాయ ధ్వజాన్ని పూజిస్తూ ప్రతి వ్యక్తి తన శరీరాన్నీ, బుద్ధినీ, మనస్సునీ, తన సంపూర్ణ సంపత్తిని (తనకు అవసరమైనమేరకు మాత్రమే వాడుకుంటూ మిగిలిన దానిని) సమాజ సేవకు సమర్పణ చేయడమే నిజమైన గురుపూజ. తాను సంపాదించిన శారీరక శక్తికి, బుద్ధిపరమైన శక్తికి, ధనశక్తికి తాను యజమాని కాదు, కానీ కేవలం ధర్మకర్త మాత్రమే అనే భావన ప్రతి హిందువుకి ఉండాలి. అందుకని వ్యక్తి తన నిత్యజీవితంలో త్యాగం, అహంకార సమర్పణయే నిజమైన గురుపూజ.

గురుపూజ వలన వ్యక్తి జీవితం సార్థకమవుతుంది. వ్యక్తి సమర్పణ భావన వల్ల సమాజం సంఘటితం అవుతుంది. సంఘటిత సమాజం వలన సత్యం, న్యాయం, ధర్మాలకు రక్షణ చేకూరి మన జాతి శక్తిమంతమవుతుంది. భారతదేశం శక్తిమంతవుతుంది.

ఒక స్వామీజీకి ధనికుడైన శిష్యుడు ఉండేవాడు. ఒకసారి ఆ శిష్యుడు స్వామిజీ దగ్గరకు వచ్చి స్వామీజీ! నేను నా ధనాన్ని మొత్తం సమాజానికి దానం చేసేసాను అని అన్నారు. యావత్ ధనాన్ని దానం చేశావా? అని ఆశ్చర్యంగా స్వామీజీ అనడంతో వారిని తమ వెంట తీసుకెళ్లి దానం చేసిన తన ఇల్లు, బంగారం మొదలైన ఆస్తినంతా చూపెడుతున్నారు. అపుడు స్వామీజీ "నిజమే నీ సంపదనంతా దానం చేసావని పదేపదే చెప్పుకొంటున్నావు. దానివలన నీలో నేనే దానం చేసాను అనే భావన పెరిగి సమర్పణ భావం లోపిస్తున్నది. కనుక నేను ఇదంతా దానం చేసాననే భావనను మనసులో నుండి తొలగించుకో. ఎందుకంటే నీకున్న సంపద అంతా భగవంతుడు నీకు ప్రసాదించినదే. నీవు ఆ సొమ్మును సంపాదించడంలో భగవంతునికి ఒక ఉపకరణంగా మారావు. ఈ భావన తోనే నీకు మోక్షం లభిస్తుంది" అని శిష్యునికి ఉద్బోధించారు.

స్వయంసేవకులలో ఈ సమర్పణ గుణాన్ని నిర్మాణం చేయడం ద్వారా సమాజంలో కూడా ఈ భావనను నింపడమే గురుపూజ పరమార్థంగా సంఘం భావిస్తున్నది.

గురుపూజ వలన వ్యక్తి జీవితం సార్థకమవు తుంది. వ్యక్తి సమర్పణ భావన వల్ల సమాజం సంఘటితం అవుతుంది. సంఘటిత సమాజం వలన సత్యం, న్యాయం, ధర్మాలకు రక్షణ చేకూరి మన జాతి శక్తిమంతమవుతుంది. భారతదేశం శక్తిమంతవుతుంది. శక్తిమంతమైన భారతదేశమే ప్రపంచశాంతికి ఆధారం అని యోగి అరవిందులు అన్న మాట ఎప్పటికీ స్మరణీయం. ఆచరణీయం కూడా. ★

గాంధీ శాంతి బహుమతి



యాభై కోట్ల పుస్తకాలకు అపురూప పురస్కారం

సనాతన ధర్మ సూత్రాల ఆధారంగా హిందూ ధార్మిక గ్రంథాలను ప్రచురిస్తూ, సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలలో మార్పునకు దోహదం చేసిన గోరఖ్‌పూర్ గీతా ప్రెస్ 2021 గాంధీ శాంతి పురస్కారానికి ఎంపికైంది. ప్రధాని నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల సంఘం ఆ పురస్కారానికి గీతా ప్రెస్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. అహింసా మార్గంలో, గాంధీజీ విధానాలతో గీతాప్రెస్ గొప్ప సామాజిక మార్పునకు దోహదం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గడచిన వందేళ్లుగా సాంస్కృతిక, సామాజిక రంగాలలో పరివర్తనకు గీతాప్రెస్ చేసిన సేవ అమోఘమైనదని కూడా ఆయన ట్వీట్ చేశారు. ఈ పురస్కారం పేరుతో కోటీ రూపాయలు నగదు అందిస్తారు. అయితే తాము నగదు స్వీకరించబోమని పురస్కారాన్ని మాత్రమే అందుకుంటామని నిర్వాహకులు చెప్పారు.

ప్రపంచంలోనే హిందూ ధార్మిక గ్రంథాలను ప్రచురించే అతి పెద్ద సంస్థ గీతా ప్రెస్. ఇది ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ కేంద్రంగా పని చేస్తున్నది. జయ్‌దయాళ్ గోయెంకా, ఘనశ్యామ్‌దాస్ జలాన్, హనుమాన్‌ప్రసాద్ పోద్దార్ అనేవారు ఏప్రిల్ 29, 1923న ప్రచురణాలయాన్ని స్థాపించారు. సనాతన ధర్మ ప్రచారానికి అనుగుణంగా గ్రంథాలను అచ్చువేసే లక్ష్యంతోనే ఈ సంస్థను నిర్మించారు. వీరిలో గీతాప్రెస్ వెలువరించే 'కల్యాణ్' పత్రికకు హనుమాన్ ప్రసాద్ పోద్దార్ జీవితకాల సంపాదకులుగా పనిచేశారు. గీతాప్రెస్ కార్యాలయంలో 3500 రాతప్రతులు ఉన్నాయి.

గ్రంథ ప్రచురణలో గీతా ప్రెస్ అరుదైన రికార్డును సాధించిందనే చెప్పాలి. ఆ సంస్థ 41.7 కోట్ల పుస్తకాలు ప్రచురించింది. హిందీతో పాటు మరాఠీ, గుజరాతీ, ఒడియా, సంస్కృతం, తెలుగు, కన్నడ, నేపాలీ, ఇంగ్లిష్, బెంగాలీ, తమిళం, అస్సామీస్, మలయాళం వంటి 14 భాషలలో కూడా పుస్తకాలు

వెలువరిస్తున్నది. 16.21 కోట్ల శ్రీమద్ భగవద్గీత ప్రతులను గీతాప్రెస్ అచ్చువేయడం కూడా చరిత్రాత్మకమే. 11.73 తులసీదాస్ కృతులు, పురాణాలు, ఉపనిషద్ వ్యాఖ్యల మీద పుస్తకాలు మరో 2.68 కోట్ల ప్రతులు ప్రచురించింది. మరొక దిగ్భ్రాంతి కలిగించే అంశం గీతాప్రెస్ తన ప్రచురణల కోసం విరాళాలు అడగదు. వ్యాపార ప్రకటనలు తీసుకుని డబ్బు వసూలు చేయదు. ప్రజలు, కొన్ని సంస్థలు ఆ ఆర్థిక భారాన్ని స్వచ్ఛందంగా మోస్తున్నాయి. అలాగే అచ్చు పనికి కావలసిన అన్ని వస్తువులను ఆయా సంస్థలు లాభాపేక్ష లేకుండా గీతా ప్రెస్‌కు అందిస్తుంటాయి. ఒక ట్రస్ట్ ఈ వ్యవహారాలను చూసుకుంటుంది. వేతనాల విషయంలో వివాదం చెలరేగి 2014 డిసెంబర్‌లో గీతా ప్రెస్ సమ్మె జరిగింది. ఆ సందర్భంలో ముగ్గురు ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. తరువాత చర్చలతో సమ్మె విరమించి, తొలగించిన ముగ్గురిని కూడా తిరిగి విధులలోకి తీసుకున్నారు. ఆ కారణంగా మూడు వారాలు పని నిలిచిపోయింది. వందేళ్ల చరిత్రలో అంతకాలం కార్యాలయం మూసివేయడం అదే మొదటిసారి.

శ్రీమద్ భగవద్గీత, రామచరిత మానస్, రామాయణం, పురాణాలు, ఉపనిషత్తులతో పాటు పలు ఆధ్యాత్మిక, ధార్మిక గ్రంథాలను గీతా ప్రెస్ వెలువరిస్తూ ఉంటుంది. బాలలలో ధర్మం పట్ల అవగాహన పెరగడానికి కూడా కొన్ని పుస్తకాలు వెలువరించింది. కేవలం పిల్లల కోసం ఈ సంస్థ 11 కోట్ల పుస్తకాలు ప్రచురించింది. 'కల్యాణ్' అనే మాసపత్రికను కూడా గీతా ప్రెస్ నిర్వహిస్తున్నది. ఈ పత్రిక కూడా ధర్మం, ఆధ్యాత్మికత, యోగా, విజ్ఞానం వంటి అంశాలతో వెలువడుతున్నది.

గాంధీ శాంతి పురస్కారాన్ని 1995లో నెలకొల్పారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఈ పేరుతో గుర్తు చేయడం కేంద్ర ప్రభుత్వం ఆశయం.

ఈ పురస్కార గ్రహీతలు భారతీయులై ఉండాలన్న నియమం లేదు. కోటి రూపాయల నగదు, సన్మానం, స్మరణిక గ్రహీతలకు అందిస్తారు. ఇంతవరకు ఈ పురస్కారం ఇస్రో, రామకృష్ణ మిషన్, వివేకానంద కేంద్ర, అక్షయపాత్ర, ఎకాల్ అభియాన్ ట్రస్ట్, సులభ్ ఇంటర్నేషనల్ అందుకున్నాయి. 2019లో ఒమన్ సుల్తాన్ కబూస్ బిన్ సయీద్ అల్ సయీద్‌ను ఈ పురస్కారం వరించింది. 2020లో బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబూర్ రెహమాన్‌ను మరణానంతరం ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

ఇలా ఉండగా హిందూ ధార్మిక గ్రంథాలు వెలువరించే గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి పురస్కారం అందించాలన్న న్యాయ నిర్ణేతల సంఘం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పు పట్టింది. అయితే మొదట కాంగ్రెస్ తమ ప్రశ్నకు సమాధానం చెప్పాలని బీజేపీ ఎదురుదాడికి దిగింది. కాంగ్రెస్ హిందూ వ్యతిరేక పార్టీయా కాదా అన్న సంగతి తేల్చాలని బీజేపీ కోరింది. భగవద్గీతతో కాంగ్రెస్‌కు సమస్య ఉంది కాబట్టే, గీతా ప్రెస్‌తో ఆ పార్టీకి పేచీ ఉన్నదని బీజేపీ నాయకురాలు, కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి విమర్శించారు. గీతా ప్రెస్ వ్యవస్థాపకులలో ఒకరైన పోద్దార్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని గోవింద్ వల్లభ్ పంత్ సిఫారసు చేసిన సంగతిని కూడా మీనాక్షి గుర్తు చేశారు. పోద్దార్ అంటరానితనాన్ని తీవ్రంగా నిరసించారు. అందుకేనా కాంగ్రెస్ ఆయనను వ్యతిరేకిస్తున్నది అని లేఖి వ్యంగ్యంగా ప్రశ్నించారు. గాంధీ శాంతి పురస్కారం గీతా ప్రెస్‌కు ఇవ్వాలన్న కేంద్రం నిర్ణయాన్ని ముస్లిం లీగ్‌ను సెక్యులర్ పార్టీ అన్నవాళ్లు తప్ప, వేరెవరూ విమర్శించలేదని మరో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ విమర్శించారు. కాగా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గీతా ప్రెస్‌ను అభినందించారు.

ఈ పురస్కారం గురించిన ప్రకటన జూన్ 18న వెలువడింది. ఈ ఎంపిక అత్యంత అసంబద్ధంగా ఉందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాంరమేశ్ వ్యాఖ్యానించారు. యథాప్రకారం తమ నోటి దురుసును ప్రదర్శిస్తూ, ఈ పురస్కారం ఎంపిక సావర్కర్, గాడ్సేలను ఎంపిక చేసినట్టు ఉందని జైరామ్ అన్నారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం అభిప్రాయాన్ని మరొక కాంగ్రెస్ నాయకుడు ఆచార్య ప్రమోద్‌కృష్ణం కొట్టి పారేశారు. గీతాప్రెస్‌ను పురస్కారానికి ఎంపిక చేసినందుకు విమర్శలు కురిపించడమంటే అది హిందూ వ్యతిరేకతకు పరాకాష్ట అని ఆయన అభివర్ణించారు. ఉన్నత స్థానాలలో ఉన్నవారు స్థాయి మరచి మాట్లాడితే అది చిరకాలం చెరిగిపోదని ఆయన హెచ్చరించారు. రాహుల్, ప్రియాంకా గాంధీ వాద్రా, మల్లికార్జున ఖర్గేలను ఉద్దేశించి ప్రమోద్ ఈ మేరకు ట్వీట్ చేశారు. ★

SURYA FOUNDATION

B-3/330, Paschim Vihar, New Delhi - 110063, Tel. : 011-25251588, 25253681
Email : suryainterview@gmail.com | Website : www.suryafoundation.org

Surya Foundation runs several social projects concerning National development. It includes Think Tanks, Village Development, Promotion of Yoga and Naturopathy, Personality Development Camps for youth, Surya Bharati books in the field of education and managing schools for tribal boys and girls on PPP model.

For the implementation of all these projects, we are looking for energetic and disciplined youth who are Sangh cultured. After the necessary training, they will be employed for various projects.

Please submit an application based on the following information, if you are desirous to join Surya Foundation.

Categories	Qualification	Initial Salary
Engineers, Fresher & Experienced	B.Tech.	3 - 3.6 L Per Annum
	M.Tech.	3.6 - 4 L Per Annum
MBA	MBA	3 - 4.2 L Per Annum
Post Graduate & Graduate	MCA, B.Ed., M.Ed., MSW, M.Sc., M.Com., M.A.	2.4 - 3 L Per Annum
	B.Com. with three years experience in Accounts, Purchase & Store	3 L Per Annum
	B.Sc., BCA, BBA, BA, B.Com. (Pursuing / Passed)	1.5 - 1.8 L Per Annum
Miscellaneous	Yoga instructors, Naturopathy therapists / practitioners, Martial Arts Teacher, Music Teacher, Stenographer (Hindi & English), Script Writer (Hindi & English), Data Entry Operator & Clerk	According to qualifications

In the aforementioned categories, exceptionally talented students can be offered even higher salaries. Increment / promotion will be based on qualifications and job performance outputs on an annual basis.

Graduate Management Trainee (GMT)

Qualifications : Boys who have passed the 10th, 11th or 12th examinations in 2023 can apply. They should have obtained a minimum of 60% marks in the previous class, with 75% marks in mathematics. During the 6-month initial training at Surya Training Center, accommodation and meals will be provided free of cost, along with a monthly scholarship of ₹ 5,000. Afterwards, candidates will be sent for On Job Training (OJT) or Practical Campus Training (PCT). Along with OJT / PCT, the opportunity to pursue graduation and MBA / MCA will be provided. During OJT / PCT, along with accommodation and studies, a monthly stipend of ₹ 8,000 in the 11th class, ₹ 10,000 in the 12th class, ₹ 12,000 in the 1st year of graduation, ₹ 15,000 in the 2nd year of graduation, ₹ 18,000 in the 3rd year of graduation, ₹ 22,000 in the 1st year of MBA / MCA, and ₹ 27,000 in the 2nd year of MBA / MCA will be given. After completion of MBA/ MCA, the monthly salary / stipend will be ₹ 40,000 which can be more based on work performance.

Please send your resume / CV with detailed bio-data to the following address. You can also send your resume / CV via email.

B-3/330, Paschim Vihar, New Delhi - 110063 | Email : suryainterview@gmail.com

Last date of Application : 15th July, 2023

కథ

అంతరాలు

"చిన్నా! మరొక్కసారి ఆ నంబర్‌తో ట్రాక్ చేస్తావా నాన్నా! చాలా పెద్దపెద్దవి, అన్ని రకాలు ఒళ్లో పెట్టడానికి జాగ్రత్తగా తయారుచేసి పంపాను నాన్నా! నేను ఇక్కడ కొరియర్‌ని అడిగితే, చేరింది అంటున్నారు నాన్నా"

"వస్తే చెప్తా కదా! అయినా కొరియర్ పంపాక వెంటనే ఆ ట్రాకింగ్ నంబర్ పంపలేదు. సరే! ఇప్పుడు పంపావుగా.. ఇప్పుడు మరోసారి వెళ్లి చూస్తాలే!"

* * *

"ఏమయ్యింది నాన్నా! చేరాయా?"

"ఆ! చేరాయి. ఏవీ అక్కరకు రాకుండా బూజుపట్టి, అన్నీ విరిగిపోయి. నువ్వు నమ్మవని ఇదిగో ఇప్పుడే ఫొటో కూడా పెట్టాను"

"అయ్యో! ఏమంటున్నావురా? ఎంత జాగ్రత్తగా ఎంత పెద్దపెద్దవి చేసాను. అదే కొరియర్ ద్వారా ఎన్నోసార్లు పంపాను కదా! అప్పుడు బాగానే ఉన్నాయిగా! మరి ఇప్పుడు ఇలా ఎందుకయ్యాయి? అస్సలు కొంచెం కూడా పనికిరాకుండా ఉన్నాయా?"

"వీడియో కాల్‌లో చూపించమంటావా? మా అత్తమ్మా వాళ్లు ప్రతీ ఒక్క ఐటం జాగ్రత్తగా, శ్రద్ధగా విడివిడిగా పాక్ చేసి పంపారు. అవి ఉన్నాయిలే !"

"అవునా? పోనీలే! శ్రీమంతానికి అవయినా ఆదుకున్నాయి. మరి నేను పంపిన చీర అందిందా?"

"ఆ! అందింది"

"ఆ రోజు కనీసం ఆ చీర అయినా కట్టుకోమను. నేను పంపిన చీర కట్టుకుని, మీ అత్తగారు పెట్టిన చీర ఒళ్లో పెట్టించుకుని, కట్టుకున్నాక దానిలో ఫలహారాలు పెట్టించుకో"

"ఎలా కట్టుకుంటుంది అమ్మా? నాకు బట్టలు పంపలేదుగా! నాకు లేకుండా తను ఒక్కతే కట్టుకుని కూర్చుంటుందా?"

వాడి మాటలకు హతాశురాలినైనాను.

"అది... నేను ఇక్కడ తీసుకుంటే, నీకు సరిపోక పోతే ఇబ్బంది అవుతుంది కదాని, ఇది ఆడవారి ఫంక్షన్ కదా, నీకు... నిన్నడిగి అమెరికాలో నీ దగ్గరకు వచ్చినపుడు తీసుకుంటే బావుంటుంది అనుకున్నారా!"

"సరేలే! నన్నడిగితే నేను నంబర్ చెప్పేవాడిని కదా! మా అత్తమ్మా వాళ్లు పంపించారులే! ఈ ఫంక్షన్ ఈరోజు జరుగుతుంది అని ఎప్పటి నుండో చెబుతున్నా. వాళ్లు చాలా రోజుల నుండే ప్లాన్ చేసుకుని, శ్రద్ధతో, ప్రత్యేకంగా అన్నీ ముందుగానే షాపింగ్ చేసుకుని పంపారు. సరే అదంతా వదిలేయి. రేపు పది గంటలకు ఇక్కడ ఫంక్షన్ మొదలవుతుంది. అక్కా బావ ద్వారా లింక్ పంపుతాను. అందులో జాయిన్ అయి చూడండి"

"ఒళ్లో పెట్టాక అవి తీయకముందే ఎవరైనా జాగ్రత్తగా పట్టుకుని, దేవుడి దగ్గర ముందు దండం పెట్టుకోవాలి"

"అమ్మా! చాదస్తం చేయకు. ఇది మేముండే అపార్ట్‌మెంట్. కింద హాల్లో ఈ ఫంక్షన్ జరుగుతుంది. అక్కడినుండి ఇంట్లోకి కిలోమీటర్ దూరం ఉంటుంది. కాబట్టి అది కుదరదు"

"సరే నాన్నా" అతి కష్టంపై గొంతులో నా ఏడుపు వినపడకుండా జాగ్రత్త పడ్డాను. గొంతులో పలకకుండా జాగ్రత్తపడ్డా, కాని మదిలో వేదన సుళ్లు తిరుగుతోంది.

'అమ్మా! అన్నంలోకి కూర లేదని నా దగ్గర చెప్పడానికి ఎందుకు బాధ పడుతున్నావు? నీ చేతితో పచ్చడి మెతుకులు తిన్నా పరమాన్నమేనమ్మా!' అంటూ, అనుకోకుండా బయట నుండి వచ్చి, 'ఆకలి' అన్నప్పుడు నేను బాధపడుతుంటే ఓదార్చిన 'చిన్నా' నేనా ఈ మాటలంటూన్నది.

'అమ్మా! ఎక్కడికైనా నడిచీ, నడిచీ ఈ వయస్సులో ఎంతో కష్టపడుతున్నావు. ఇక ఇప్పటి నుండి నువ్వు ఈ వెహికిల్ మీద వెళ్లు' అంటూ, రోడ్డుకు దూరంగా ఉన్న కాలనీ నుండి, ప్రతీ అవసరానికి ఆయన లేనప్పుడు, ప్రతీవారం గుడికి పరుగు పరుగున వెళ్లే నన్ను చూసి, నా కష్టం చూడలేక నాకు వాహనం నడిపే శిక్షణ ఇచ్చి, నేను సెకండ్ హాండ్ వాహనమో, చిన్నపాటి స్కూటీనో కొనుక్కుంటా నని అన్నా వినకుండా వాడే పెళ్లిరోజు కానుకగా బైక్ కొనిచ్చిన నా కడుపున పుట్టిన కొడుకేనా ఇలా



అతిథులు

నామని సుజనాదేవి



మాట్లాడుతున్నది?

'ఎప్పుడూ ఏదో అవసరం అని ఇప్పటివరకు ఎన్నిసార్లు అడిగినా కనీసం గాజులు కూడా చేయించ లేదు' అంటూ శ్రీవారితో అన్న మాటలు విని, వాడికి డబ్బు ఆవశ్యకత ఎంత ఉన్నా, నా పుట్టినరోజుకు బహుమతిగా నాకిష్టమైన సింహం మూతి బంగారు కడియాలు చేయించిన నా బంగారం చిన్నానేనా ఇన్ని మాటలు అన్నది? ఈ విషయం జీర్ణించుకోవడానికి, ఆ బాధ నుండి బయటపడడానికి చాలా సమయమే పట్టింది.

వద్దన్నా ఉబికుబికి వస్తున్నాయి కన్నీళ్లు. కడుపులోకి ముద్ద దిగడం లేదు. కంటి మీదకు కునుకు రావడంలేదు. అతిథులకు మర్యాదలు పాటించినట్లు నా కడుపున పుట్టినవారికి కూడా పాటించాల్సి వస్తుందా? ఎందుకు పెళ్ళికాగానే కన్నవారికి, కన్నబిడ్డలకు మధ్య ఇంతగా దూరం పెరిగిపోతుంది? నా కలలన్నీ కళ్ల ముందే పేకమేడల్లా కూలిపోతున్నాయి.

ఇది ఒకరు తీర్చగలిగే బాధ కాదు. కేవలం వాడు ఒక్కమాట, 'ట్రాన్స్‌ఫోర్ట్‌లో అలా జరిగితే ఎవరం ఏం చేస్తాం? దాంట్లో నీ తప్పేం ఉంది? బాధ పడకమ్మా... అవి పాడయినా నీ దీవెనలు, ఆశీస్సులు మాపై ఉన్నాయి కదా! అది చాలదా?' అంటే బావుండేదేమో?

"ఏంటి? ఇంకా దాని గురించే బాధపడు తున్నావా?"

"బాధపడక, మీరు చేసిన పనికి ఎంత వేదన పడుతున్నానో చూశారా? మీకు ఏమీ తెలియదు. మీ బిజీలో అన్నీ లైట్‌గానే తీసుకుంటారు. నేను ఎప్పటి నుండో మిమ్మల్ని అడుగుతున్నా. అమెరికాలో జరిగే శ్రీమంతం కదా! కొంచెం ముందే అన్నీ పంపాలని. మీరు విన్నారా? 'పిచ్చిదానా! ఇప్పుడు అమెరికా హైదరాబాద్‌లా అయిపొయింది. మరీ ముందు పంపితే ఫలహారాలు తాజాగా ఉండవు. అయినా మనబ్బాయికి మనం బట్టలు ఇక్కడ నుండి పంపడమేంటి? వాడికి సైజు ఎక్కువ, తక్కువ అయితే వేలుపోసి కొన్నవన్నీ దండగ. మనం పాప పుట్టగానే అక్కడికి వెళతాం కదా, అప్పుడు ఇద్దాంలే, నువ్వు టెన్షన్ పడకు' అన్నారు. చివరికి మాటపడ్డది నేను" ఏడుస్తూనే గయ్యిమని లేచాను శ్రీవారి మీదకు.

"ఇది మరీ బావుంది. ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్లు ఇదెక్కడి చోద్యం? ఆ ట్రాన్స్‌పోర్ట్ వాడిని కొప్పడ్డా. వాడు, 'పెద్దపెద్దవి కావడం వల్ల అలా జరిగిందేమో' అన్నాడు! వాడు చేసిన తప్పుకు మనం ఎలా బాధ్యులమవుతాం. అయినా మన గాడిద అర్థం చేసుకోవాలిగా!"

ఎంత ఓదార్చినా నేను పడ్డ బాధ వర్ణనాతీతం. వాడి ప్రతీమాట నా గుండెల్లో గునపాల్లా గుచ్చు కున్నది. అంటే, నేను పట్టించుకోలేదని, వారిపై ప్రత్యేక శ్రద్ధతీసుకోలేదని (ప్రయారిటీ), ఒక్కరికే బట్టలు వంపి, వాడికి పంపలేదని వాడు అన్నమాటలు నా మననును ముక్కలు చేసాయి. అందరూ పెళ్లయ్యాక మగపిల్లలు మారతారు అంటే నేను, 'నా కొడుకు మాత్రం అలా ఎన్నటికీ కాదు' అంటూ ఛాలెంజ్ చేసింది. కాని ఇప్పుడు శతకోటి బోడి కోతుల్లో ఒకడిగా, నా కొడుకు కూడా చేరబోతు న్నాడా? అంటే ఇంతకాలం నేను నా కొడుకుపై పెట్టుకున్న నమ్మకం, నా గర్వం పటాపంచలు కానున్నాయా?

కూతురు కళ్యాణి, అల్లుడు రవితేజ కూడా అమెరికాలో వీడికి ఒకరోజు ప్రయాణదూరంలో ఉంటారు. వెంటనే కళ్యాణికి ఫోన్ చేసాను.

"అమ్మలూ! ఇక్కడ కొరియర్లో ఫలహారాలు పంపితే, అక్కడికి చేరేసరికి విరిగిపోయాయట. బాధనిపించిందిరా. కొంచెం శ్రమ అనుకోకుండా ఎలాగయినా ఒడిలో పెట్టడానికి బయట కొంటావో, నువ్వు చేస్తావో కాని కనీసం ఒక్కోటి ఐదు వచ్చేలా, ఐదు రకాలు చేసి శ్రీమంతం రోజు తీసుకెళ్లవే"

"ఐదురకాలంటే చాలాకష్టం అమ్మా! ఎంతోపని ఉంటుంది. రేపు మేము బయలుదేరాల్సిందే! ఇంత హడావిడిగా కావు. అయినా నువ్వేం బాధ పడకు. నేను మంచి పెద్దపెద్ద బహుమతులు కొన్నాలే"

"అయ్యో! మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాను అనుకోకుండా ఎలాగైనా వీలుచేసుకుని, కొంచెం చేసి తీసుకెళ్లవే"

"సరేలేమ్మా! నువ్వేం బాధపడకు. నేను ఎలాగూ రెండురకాలు చేశా, మిగతావి అరేంజ్ చేస్తాలే. ఆఫీస్ టైం అవుతుంది, ఉంటాను" అంటూ పెట్టేసింది. కొంచెం భారం తగ్గింది.

* * *

నిజంగా కాలమెంత అద్భుతమైనది. మనసు గాయాలని మాన్పడంలో కాలానికి మించిన వైద్యుడు మరొకరు ఉండరు, అన్నది నిరూపిస్తూ కాలం కరిగి నాకు మనవరాలు పుట్టింది. నాకు అమెరికా వెళ్లాలని లేకపోయినా, కోడలి తల్లికి ఆరోగ్యం బాలేకపోవ డంతో, కోడలికి ఈ సమయంలోనైనా సహాయం చేయకపోతే, మళ్లీ రేపు కొడుకు ఎప్పుడైనా ఈ విషయంపై నా బాధ్యత నిర్వహించలేదని అంటాడని భయపడి ప్రయాణానికి సిద్ధం అయ్యాను.

మనవరాలికి పేరు కోసం శ్రీవారు, నేను కల్సి పుస్తకాలు తిరగేస్తూ తెగ కసరత్తు చేసాము.

"నార్మల్ డెలివరీ అయితే అమ్మవారి పేరు పెట్టుకుంటానని మొక్కుకున్నా కదా! 'త్రైలోక్య' పేరు బావుంది కదా! మూడులోకాల అమ్మవారు. నేనయితే ఈ పేరు నిర్ణయిస్తున్నా" అన్నాను శ్రీవారితో మంచిపేరు దొరికిన సంతోషంతో.

"మన ఇలవేల్పు, నాపేరు, మానాన్న పేరు శివుడి పేర్లే కదా! అయినా శివుడిలోనే అర్ధనారీశ్వర రూపంలో అమ్మవారు కూడా ఉందికదా! అందుకే శివుడి పేరు మీద ఉన్న పేర్లే పెట్టాలి. లేదంటే నేను ఒప్పుకోను" శ్రీవారి పంతం.

అయితే అప్పుడు మాకు తెలియదు, మేమిద్దరం ఊహించని సంఘటన జరగబోతుందని.

తెల్లవారి చిన్నా ఫోన్ చేసి మాట్లాడుతూ, "ప్రవ్యకి కొంచెం జాండీస్ వస్తే ఇంక్యుబేటర్ లో పెట్టారు" అన్నాడు.

"ప్రవ్య ఎవరు?" మా ఇద్దరి నోట్లలో నుండి ఒకేసారి వచ్చింది.

"ఇంకెవరమ్మా? నాబిడ్డ" అన్నాడు వాడు.

"ఆ!" ఇద్దరం నోర్లు తెరిచాం.

"అదేంటి! పేరు పెట్టేసావా? కనీసం ఒక్కమాట కూడా చెప్పలేదు. మేము ఎంతో కష్టపడి మంచిపేర్లు ఎంపికచేసి పెట్టాము. నువ్వింత పని చేస్తావను కోలేదు"

"అబ్బా! అమ్మా వదిలేయ్! ఇక్కడ పాపపేరుతోనే అన్నీ రిజిస్టర్ అవుతాయి. వీసా, కార్డ్ అన్నీ ఆ పేరుతోనే వస్తాయి. కాబట్టి పెట్టాల్సి వచ్చింది"

"సరే!" అంటూ నీరసంగా పెట్టేసాను. ఎదురుగా మేము రాసిన పేర్లున్న డైరీ వెక్కిరిస్తూ కనబడింది. నిజంగానే పెళ్లయ్యాక ప్రతిబిడ్డకు తల్లితండ్రులు మూడో వ్యక్తులే (థర్డ్ పర్సన్స్) అవుతారు. వారికి వీరు, వీరికివారు ఇంట్లోని అతిథులే అవుతారని పించింది.

* * *

ముందు చిన్నా దగ్గరకు వెళతాము, తర్వాత అందరం కలుద్దాం అని కళ్యాణి, తేజలను విమానాశ్రయానికి రావద్దన్నాను.

వాడికి డ్రెస్సులు, కోడలికి చీరలు, మనవరాలికి గౌనులు, బంగారుగొలుసు, కొన్ని ఫలహారాలు అన్నీ ముందుగానే ప్లాన్‌తో, ప్రత్యేక శ్రద్ధతో అన్నీ పాక్ చేయించుకున్నాను. ఏవీ వాడికి చెప్పలేదు. రెండు విమానాలు ఎక్కి, దిగి అమెరికా చేరుకున్నాము. విమానాశ్రయానికి వచ్చేవాడిని చూడడానికి కళ్లు ఆత్ర పడ్డాయి. మనసు వేగిరపడింది. అక్కున చేర్చుకుని కన్నీరవ్వడానికి మది ఉవ్విళ్లూరింది. అవును మరి! ఇంతకుముందు వాడు కేవలం నాకు కొడుకు అంతే! కాని ఇప్పుడు వాడూ మరో బిడ్డకు తండ్రి.

ఫోన్లో టచ్‌లో ఉన్నవాడు రాగానే సుడిగాలిలా నన్ను చుట్టేసాడు. నాలుగేళ్లుగా చూడని, నా రెండుకళ్లు నా మాట వినక సమ్మెచేసి, గంగా గోదారులను రెండుకళ్లల్లో సాక్షాత్కరింపజేసాయి.

వాడి కళ్లూ సజలాలయ్యాయి. ఈలోగా కళ్యాణి వాళ్లు కూడా ఫోన్ చేయడంతో మావారు ఇద్దరినీ దగ్గరకు తీసుకుని ముందుకు నడిపించారు.

"ఇక్కడే అమ్మా ఫంక్షన్ జరిగింది. ఇక్కడి నుండి మన ఇంటికి దూరం కాబట్టి నువ్వు చెప్పినట్లు దేవుడి పటం ఇక్కడికి తెచ్చి ఇక్కడే దండం పెట్టించాను" ఇంటికి వెళుతుంటే కింది హాలు చూపించాడు.

వాడన్నది నిజమే! చాలాదూరం. 9 నెలల నిండు చూలాలు నడవలేదు.

"చిట్టితల్లి పేరేంటిరా? నోరు తిరగదు"

"ప్రవ్య. అంటే ఒక అర్థం శివుడు, నాన్న పేరు. మరో అర్థం చాలా తెలివైనది అంటే నీలాగా. అందుకే ఆ పేరు పెట్టా" అపార్థం చేసుకున్నందుకు కళ్లు సజలాలయ్యాయి.

మనవరాలిని చూడగానే ముద్దుల్లో ముంచేసాను. కోడల్ని అక్కున చేర్చుకున్నాను. స్నానపానాదుల్తై, మాటాముచ్చట తీరి కాస్త స్థిమితపడ్డాక, మనసాగక బ్యాగులు ఓపెన్ చేసి నేను తెచ్చినవి వాడి ముందు ఉంచాను.

"చిన్నా! ఈ సారి శ్రద్ధగా, ప్లాన్‌గా, నిర్లక్ష్యం చేయకుండా అన్నీ జాగ్రత్తగా తీసుకొచ్చారా!" పదాలు నాకు తెలియకుండానే ఒత్తిపలికినట్లు అయ్యాయేమో! వాడు చటుక్కున నావైపు చూసాడు.

"అమ్మా! ఆరోజు నేను మాట్లాడిన మాటలు నిన్ను బాధించాయి కదా! నాకు తెలుసు. కాని నేను అప్పుడు చాలా టెన్షన్ లో ఉన్నాను. ఒక్కడిని, ఖర్చు ఎక్కువ కావడం వల్ల రెండుజాబ్‌లు చూసుకోవాలి. మీటింగ్స్ అటెండ్ కావాలి. వారంవారం ఈమెను చెకప్‌కి డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలి. ఇవన్నీ ఒక ఎత్తయితే, నువ్వు ప్రేమతో పంపిన లడ్డూలు, ఫలహారాలు అన్నీ విరిగిపోతే చాలా బాధనిపించింది. నాకు నువ్వు సెంటిమెంట్ అమ్మా! పరీక్షల్లో పాసయినా, ఉద్యోగం వచ్చినా, ప్రమోషన్ వచ్చినా ఏదైనా నువ్వు చెప్పినట్లుగా ముందు దేవుడికి చెప్పాక నీకే చెబుతాను. నీచేతి నుండి స్వీట్ తిన్నాకే ఏదైనా! అది నా కూతురుకు కూడా అందాలని ఎంతో ఆశపడ్డా! అందుకే నువ్వు శ్రద్ధగా, జాగ్రత్తగా పాక్ చేయలేదని కోపం వచ్చింది.

పైగా అప్పుడు ఫంక్షన్ రెండు రోజుల్లోకి వచ్చింది. ఆ ఏర్పాట్లు చూసుకోవాలి. అన్ని టెన్షన్స్ ఉన్నాయి. అందులో ఆ చిరాకు నీపై చూపించానేమో? బాధ పడ్డావామ్మా? మాకు ఇవ్వేమీ అక్కర లేదు. కేవలం నీచేయి నాతలపై ఉంచి చేసే దీవెనలు చాలమ్మా? నువ్వే చెప్పావుగా, ఇంతకు ముందు ఒకసారి, నువ్వు నన్ను కోప్పడితే నేను అలిగినప్పుడు, ఏమన్నావో గుర్తుందామ్మా? 'అరేయ్! నేను కోప్పడితే ఇంకా అలా అన్నం తినక అలుగుతావా? ఎప్పుడైనా అత్మీయులపైనే కోపం వెళ్లగక్కుతాం. దారిన పోయే దానయ్యపై కోపం వ్యక్త పరుస్తామా? అంటే ఎవరు కోపంగా నీపై అరుస్తారో వారు నీ ఆత్మీయులన్న మాట. వారికి నీపై ఆ అధికారం, ప్రేమ ఉందన్న మాట' అన్నావు కదా! మరి నేను అయినా నీ కొడుకునే కదా! నా కోపం నీమీద తీర్చుకున్నానంటే నీకు ఆత్మీయుడననే కదా!"

నాకు ఎక్కడో చదివిన కథ గుర్తొచ్చింది.

ఒక పక్షి తనకు ఆశ్రయం ఇవ్వాల్సిందిగా ఒక చెట్టు మీద ఉన్న మరో పక్షిని అడుగుతుంది. ఆ పక్షి, 'నేను ఆశ్రయం ఇవ్వను. పొమ్మంటుంది' అది ఆ పక్కనే ఉన్న మరో చెట్టుపైనున్న పక్షిని అడిగితే అది ఆశ్రయం ఇస్తుంది. ఇంతలో విపరీతమైన వర్షాలు వచ్చి మొదట ఆశ్రయం ఇవ్వని పక్షి చెట్టు, గూడు కూలి వరదల్లో కొట్టుకు పోతుంటూంది.

అది చూసి ఆశ్రయం అడిగిన పక్షి, 'నీకు మంచి శాస్తి జరిగింది. నాకు ఆశ్రయం ఇవ్వమంటే ఇవ్వనన్నావు. పరోపకారం చేయకపోతే ఇలాంటి దుర్గతే పడుతుంది' అంటుంది అక్కసుగా. దానికా పక్షి, 'మిత్రమా! నాకు ఈ విషయం ముందే తెలుసు. వర్షానికి, జడివానకు నా చెట్టు నాకే ఆశ్రయం ఇవ్వలేదని. కాని నీకు ఆశ్రయం ఇస్తే, నీగతీ నాలాగే అయి నీ బ్రతుకు కడతెరుతుందని తెలుసు. అందుకే ఆశ్రయం ఇవ్వలేదు. నువ్వు నేను ఆశ్రయం ఇవ్వకపోతే, పక్కచెట్టులో ఆశ్రయం పొందుతావని అది చాలా దృఢమైన చెట్టు కాబట్టి నీ జీవితం నిలబడుతుందని తెలిసే అలా చేసాను మిత్రమా! సెలవు" అంటూ కనుమరుగయిపోతుంది.

అంటే ఎప్పుడైనా మన కనులు కూడా మనల్ని మోసం చేయవచ్చు. ఎదుటి వారి మనసు పసిగట్టడంలో మన మనసు మనల్ని మోసం చేయవచ్చు. అందుకే ఎవరిలోనైనా మంచినే చూడు. మనమూహించని మంచి ఆ తిరస్కారంలోనో, ఆ కోపంలోనో ఉండవచ్చు, అన్న అద్భుతమైన నీతికథ అది.

నేను చెప్పిన పాఠం నాకే చెబుతున్న నాకొడుకు నా ముందు, 'ఇంతింతై వటుడింతై...' అన్నట్లు కనబడి నీళ్లు నిండిన నాకళ్లక మసగ్గా కనబడుతుంటే, ఆప్యాయంగా అక్కున చేర్చుకున్నాను. దేవుడి గదికి ఉన్న చిరుగంటలు గాలికి మృదుమధురంగా మోగాయి. ★



గ్రాండ్ స్లామ్ టెన్నిస్‌లో సెర్బియన్ థండర్ నొవాక్ జోకోవిచ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. 23 గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఆధునిక టెన్నిస్ దిగ్గజాలు రోజర్ ఫెదరర్, రాఫెల్ నడాల్ సాధించలేని గ్రాండ్ రికార్డును జోకోవిచ్ 36 సంవత్సరాల వయసులో సాధించాడు. 2023 సీజన్ ఫ్రెంచ్ ఓపెన్ సింగిల్స్ టైటిల్ మూడోసారి కైవసం చేసుకోడం ద్వారా ఈ రికార్డు సృష్టించాడు. పారిస్‌లోని రోలాండ్ గారోస్ స్టేడియం వేదికగా జరిగిన టైటిల్ సమరంలో నార్వే ఆటగాడు కాస్పర్ రూడ్‌ను మూడు సెట్ల పోరులో అధిగమించాడు.

జోకోవిచ్ 'గ్రాండ్' సలామ్!

గ్లోబల్ గేమ్ టెన్నిస్‌లో నొవాక్ జోకోవిచ్ సాధించినన్ని అరుదైన ఘనతలు, అసాధారణ విజయాలు మరే ఆటగాడు సాధించలేదు. గాయాలు, శారీరక, సమస్యలు.. చివరకు కరోనా వైరస్ సైతం జోకోవిచ్ సంకల్పం, పట్టుదల, అంకితభావం ముందు చిన్నబోయాయి. రోజర్ ఫెదరర్, రాఫెల్ నడాల్ లాంటి దిగ్గజ ప్రత్యర్థుల నుంచి ఓ వైపు గట్టి పోటీ ఎదుర్కొంటూ, వ్యక్తిగత సమస్యలతో మరోవైపు సతమతమైనా, పడుతూ లేస్తూ తన కెరియర్‌ను కొనసాగిస్తూ వచ్చిన జోకోవిచ్ అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ద్వారా గ్రాండ్ స్లామ్ టెన్నిస్ శిఖరంగా నిలిచాడు. వింబుల్డన్ వండర్ రోజర్ ఫెదరర్, ఫ్రెంచ్ ఓపెన్ థండర్ రాఫెల్ నడాల్‌ల ప్రాభవం అడుగంటడంతో జోకోవిచ్‌కు ఎదురేలేకుండా పోయింది. గ్రాండ్ స్లామ్ టెన్నిస్‌లోని నాలుగు (వింబుల్డన్, ఫ్రెంచ్, ఆస్ట్రేలియన్, అమెరికన్ ఓపెన్) రకాల టోర్నీలలోనూ నిలకడగా రాణిస్తూ...కెరియర్ ట్రిపుల్‌ను సాధించడం ద్వారా జోకోవిచ్ తనకు తానే సాటిగా నిలిచాడు.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

పచ్చిక కోర్టుల్లో జరిగే వింబుల్డన్, ఎర్రమట్టి కోర్టులో జరిగే ఫ్రెంచ్ ఓపెన్, నేర్పు, ఓర్పులకు పరీక్షగా నిలిచే యూఎస్ ఓపెన్, విపరీతమైన బౌన్స్‌తో కూడిన సింథటిక్ కోర్టుల్లో జరిగే ఆస్ట్రేలియన్ గ్రాండ్ స్లామ్ పోరులో ఒక్కసారి విజేతగా నిలిచినా గొప్ప ఘనతగానే భావిస్తారు. అయితే.. జోకోవిచ్ మాత్రమే ఈ నాలుగు రకాల ట్రోఫీలను ఒకే ఏడాదిలో మూడు వేర్వేరు సందర్భాలలో సాధించడం ద్వారా కెరియర్ గ్రాండ్ స్లామ్ పూర్తి చేయగలిగాడు.

ఇప్పటి వరకూ నడాల్ 22, రోజర్ ఫెదరర్ 21 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ మాత్రమే సాధించగా..ఈ ఇద్దరు మొనగాళ్లను జోకోవిచ్ అధిగమించడం ద్వారా 23 టైటిల్స్ నెగ్గిన తొలి ప్లేయర్‌గా తనకుతానే సాటిగా నిలిచాడు. ఓపెన్ శకంలో, అదీ 1968 తర్వాత నాలుగు వేర్వేరు గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌ను కనీసం మూడుసార్లు చొప్పున గెలిచిన తొలి ఆటగాడిగా జోకోవిచ్ చరిత్ర సృష్టించాడు. 2016లో తొలిసారిగా ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచిన జోకోవిచ్ మరో క్లే కోర్టు టైటిల్ కోసం 2021 వరకూ వేచిచూడక తప్పలేదు. కేవలం రెండేళ్ల విరామంలోనే మూడోసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ అందుకోగలిగాడు.

జోకోవిచ్ తన రెండు దశాబ్దాల కెరియర్‌లో 10 సార్లు ఆస్ట్రేలియన్, 3 సార్లు యూఎస్ ఓపెన్, 7 సార్లు వింబుల్డన్, 3 ఫ్రెంచ్ ఓపెన్‌లతో కలుపుకొని మొత్తం 23 గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌తో అగ్రస్థానంలో నిలిచాడు. అంతేకాదు, 378 వారాల పాటు ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో నిలవడం ద్వారా మరో ప్రపంచ రికార్డు సాధించాడు.

ఇది జోకోవిచ్ దశాబ్దం

గత దశాబ్ద కాలంగా ప్రపంచ పురుషుల టెన్నిస్‌లో జోకోవిచ్ ఆధిపత్యమే కొనసాగుతోంది. 2011 నుంచి 2023 మధ్యకాలంలో జోకోవిచ్ 20 గ్రాండ్ స్లామ్, 31 మాస్టర్స్, 4 ఏటీపీ టైటిల్స్ నెగ్గడం ద్వారా నడాల్, ఫెదరర్ లాంటి ప్రత్యర్థులపై తిరుగులేని ఆధిక్యం సాధించగలిగాడు. 2023 గ్రాండ్ స్లామ్ సీజన్‌లో ఇప్పటికే రెండు టోర్నీలలో విజేతగా నిలిచిన జోకోవిచ్ మిగిలిన రెండు (వింబుల్డన్, యూఎస్ ఓపెన్) టైటిల్స్ నెగ్గినా ఆశ్చర్యపోనక్కరలేదు. ఇప్పటికే 23 టైటిల్స్‌తో గ్రాండ్ స్లామ్ శిఖరంగా నిలిచిన జోకోవిచ్‌ను గత దశాబ్ద కాలపు అత్యుత్తమ ఆటగాడిగా టెన్నిస్ అభిమానులు పరిగణించడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు.

రికార్డు స్థాయిలో ప్రైజ్ మనీ

అత్యంత ఖరీదైన క్రీడ టెన్నిస్‌లో ఆదాయం సైతం అదేస్థాయిలో ఉంటుంది. గత 20 సంవత్సరాల కాలంలో జోకోవిచ్ 23 గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌తో సహా మొత్తం 94 ట్రోఫీలు, ఓ డబుల్స్ ట్రోఫీ సాధించాడు. ఈ విజయాలకు తోడుగా రికార్డు స్థాయిలో ప్రైజ్‌మనీ దక్కింది. ప్రస్తుత 2023 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ విజయం వరకూ జోకోవిచ్ వెయ్యి కోట్ల (169,762,762 అమెరికన్ డాలర్లు)కు పైగా ఆర్జించాడు. ★

బి.ఎస్.శర్మ. 9246101884

ధర్మరక్షకుడు, పాలనాదక్షుడు

శ్రీ శివాజీ వీరచరిత్ర గ్రంథకర్త డా॥ కోటంరాజు చంద్రశేఖరరావ్. వీరు సంస్కృత భాషా బోధకులు, సంస్కారవంతులు. శివాజీపై వీరికున్న విశేష భక్తి ప్రపత్తులు, 'శివభారతం' (గడియారం వేంకటశేష శాస్త్రి కావ్యం) చదివిన స్ఫూర్తి, ఓగేటి అచ్యుతరామ శాస్త్రి ఉపన్యాసాల ప్రభావం వెరసి ఈ బృహత్ గ్రంథం - 'శ్రీ శివాజీ వీరచరిత్ర' నిర్మాణం జరిగినట్లు వారి మాటల్లో తెలుస్తుంది.

తెలుగులో లోగడ శివాజీ జీవిత చరిత్ర పుస్తకాలు, చారిత్రక నవలలూ, అనువాద గ్రంథాలు వెలువడ్డాయి - అయితే ఇంత బృహత్ గ్రంథం తెలుగువారి చేతుల్లోకి తెలుగు భాషలో రావడం ఇదే ప్రథమం.

1695లో కృష్ణాజి అనంత్ సభాసద్, 1810లో చిట్నీస్ బఖర్ వ్రాసిన మరాఠీ గ్రంథాలను, ఎన్.ఎస్.టకాఖల్ వ్రాసిన "The life of Shivaji Maharaj" వంటి ప్రసిద్ధ పుస్తకాలను పరిశీలించి రాసిన గ్రంథమిది. అంతేకానీ దేనికీ ఇది అనువాదం కాదన్నారు రచయిత.

ఈ గ్రంథంలో 33 అధ్యాయాలున్నాయి. ఓ చక్కటి భావ గర్భితమైన సంస్కృత శ్లోకం - తాత్పర్యం ప్రతీ అధ్యాయానికి మొదటా, చివరా ఇవ్వటం విశేషం. సందర్భోచితంగా ఇచ్చిన ఈ 66 శ్లోకాలు వ్యక్తిత్వ వికాస పాఠాలు.

వీర శిఖామణికి వ్యాస విరచితమైన దుర్గాసప్తశతి ఆధారంగా ఇచ్చిన వీరహారతితో ఈ 'వీరరస' గ్రంథానికి నాంది పలికారు రచయిత.

శివాజీ పుట్టిన తేదీపై ఉన్న వివాదాలకు తెరదించుతూ ఓ తిథిని 19.2.1630గా ధృవీకరించారు.

ఇందుకు ఆధారంగా శివాజీ సమకాలీకులైన జ్యోతిష్య శాస్త్రవేత్తల చేతి వ్రాతలను ఉటంకించారు. జాతక చక్రం - రాశి ఫలితాలను విపులంగా ఇచ్చారు రచయిత. పాఠకులచే ఆసక్తికరంగా చదివించే జాతక వివరాలు అవి. ఆ తరువాత ఓ మూడు పేజీలలో దేశ విదేశీ ప్రముఖులు శివాజీని ప్రస్తుతించిన ఆంగ్ల వాక్యాలను సేకరించి ఇచ్చారు. ఆ పిదప అగ్నిధార ఖండకావ్యంలో మహాకవి దాశరథి వ్రాసిన హృద్యమైన పద్యాలను అందించారు. పాఠకులచే మళ్లీ మళ్లీ చదివిస్తాయి ఈ పద్యాలు.

'పూర్వీకులు' అనే పేరిట మొదలైన తొలి అధ్యాయంలో దాదాపు 50 పేజీలలో భోంస్లేల ఆవిర్భావ గాథ - వంశవృక్షం - ఖిల్జీల కుటిలత - గోరాసింగ్ ఉదారత-రాణి పద్మిని జోత వర్ణించిన తీరు హృదయాలను తాకింది. అక్కడే హిందీ మహాకవి పండిత్ నరేంద్ర మిశ్రా రాసిన కవిత్వాన్ని మూడున్నర పేజీలలో పరుగెత్తించారు. "జిస్ కే కారణ్ మిట్టి భీ చందన్ హై రాజస్థానీ" అంటూ కథ చెప్పి, కన్నీరు పెట్టించారు.



శ్రీ శివాజీ వీరచరిత్ర

రచన : శ్రీ కోటంరాజు చంద్రశేఖరరావ్

ప్రతులకు : సాహిత్యనికేతన్, బర్మత్‌పురా

పుటలు: 24+678 = 702

వెల: రూ. 600/-

రాజపుత్ర స్త్రీలకు 'జోహార్' చెప్పారు రచయిత.

పరిశోధకులకు పనికి వచ్చే ఎన్నో గ్రంథాలలోని అంశాలను రచయిత ఓ చోట చేర్చటం ఈ గ్రంథంలోని అన్ని అధ్యాయాలలోనూ కనిపిస్తుంది.

1921లో ప్రచురితమైన 'భారత్ ఇతిహాస సంశోధక మండలి' వాసుదేవ్‌శాస్త్రి ఖరేలు అందించిన వివరాలు, అవసరమైనచోట పేర్కొన్నారు. శివాజీ తండ్రి షహాజీ బాల్యాన్ని, జీజాబాయితో ఆమె వివాహ గాథను సహితం రచయిత సేకరించి అందించటం ఆసక్తిదాయకం. 1630లో శివాజీ జన్మించకముందే తండ్రి షహాజీ తుకాబాయ్‌ని వివాహం చేసుకోవటంతో ప్రథమ అధ్యాయం పూర్తి చేసారు రచయిత. రెండవ అధ్యాయంలో పండరిపుర భక్తి ఉద్యమం (1271-1640) వివరించారు. ఓ 10 పేజీలలో జ్ఞానదేవుని ఆవిర్భావం. ఆయన యాత్రా విశేషాలు, ఆయన ప్రసాదించిన సాహిత్యం, భగవద్భక్తితో ప్రజల హృదయాలను గెలిచినవారు చూసిన మహత్యాలను వివరంగా ఇచ్చారు. జ్ఞానదేవుని ఈ మహిమలు ఆశ్చర్యంగా చదువుతారు.

ప్రధాన ఘట్టమైన శివాజీ జననం 3 అధ్యాయంలో 12వ పేజీలలో వర్ణించిన తీరు అద్భుతం. ఇక్కడే పారవశ్యంతో పాఠకులకు బహుమతిగా దాదాపు 18 'శివభారత' పద్యాలను ఇచ్చారు. ఆ తర్వాత శివాజీ విద్యాభ్యాసం, దీక్షాధారణులు తల్లి జిజాబాయి కుమారుని వ్యక్తిత్వాన్ని ఎలా తీర్చిదిద్దినదో వివరించారు. రామాయణ, భారత, భాగవత కథల ఆధారంగా బాల శివాజీలో గురుభక్తి, స్త్రీల పట్ల పూజ్యభావన, బ్రాహ్మణభక్తి, ఇంద్రియ నిగ్రహం సత్య సౌశీల్యాలను తల్లి ఎలా బోధించినదో అందించారు రచయిత. ఇది, తల్లిదండ్రులందరికీ స్ఫూర్తినిచ్చే ఘట్టం.

తల్లితోపాటు దాదాజీ కొండదేవ, తండ్రి షహజీల నుంచి శివాజీ ఎలా యుద్ధ విద్యలలో ఆరితేరినదీ చదువవచ్చు.

ఐదవ అధ్యాయమైన 'సర్వాజ్య స్థాపనకు పునాది'లో శివాజీ దిన దిన ప్రవర్ధమానుడైన ఘట్టాలను, గిరిసీమల్లో పెరుగుతూ, అక్కడి నివాసులతో స్నేహం చేస్తూ - తన అనుచరులను, తనకై ప్రాణాలైనా అర్పించే 'మావళీ'లను ఎలా తయారు చేసుకొని, కథను కొనసాగించారు.

రాజ్యవిస్తరణ తరువాత, శివాజీ రాజ్య అభివృద్ధిపై దృష్టిపెట్టడం - భక్త తుకారాం, సమర్థ రామదాసుల సాంగత్య విశేషాలు 8,9,10 అధ్యాయాలలో ఆసక్తిగా చదివిస్తాయి.

అన్ని అధ్యాయాలు ఒక ఎత్తు అయితే 13వ అధ్యాయం ఒక ఎత్తు - దాదాపు 36 పేజీలలో సాగిన వీరశివాజీ - అఫ్జల్ ఖాన్‌ని వధించిన 'వీరగాథ' చాలా హృద్యంగా రచయిత వర్ణించారు. రచయితకు స్ఫూర్తిదాయకులైన 'ఓగేటి'వారు ఈ కథను కళ్ళకు కనిపించినట్లు

చెప్పేవారని ప్రసిద్ధి. కోటంరాజు కూడా ఈ ఘట్టాన్ని అలాగే వర్ణించారు. ఈ సంఘటన గురించి రిచెర్డ్ టెంపుల్ అనే చారిత్రక వేత్త అన్నట్లుగా "అఫ్జల్‌ఖాన్ వధ అనేది మహమ్మదీయ దురాక్రమణదారులపై హిందూ జాతీయవాదం కొట్టిన తొలి దెబ్బగా ఎప్పటికీ గుర్తిండిపోతుంది"– శివాజీ అనే వీరసింహం విసిరిన 'పంజాదెబ్బ' తర్వాత శివాజీ పేరు మారుమ్రోగిపోయింది. ఈ వీరచరిత్ర, మరాఠీల వీరత్వం 14వ అధ్యాయం నుంచి 18వ అధ్యాయం వరకూ వర్ణించిన తీరు పాఠకులను రోమాంచితులను గావిస్తుంది. ఆ తర్వాత అధ్యాయాలలో శివాజీకున్న ప్రత్యేక యుద్ధరీతులను, యుద్ధనీతులను ఉటంకించారు రచయిత. తగ్గవలసినచోట తగ్గటం, విజృంభించాల్సిన చోట విజృంభించటం, రహస్య ఒప్పందాలు, అవసరమైతే సంధి ప్రస్తావనలు – ఇది శివాజీ తీరు. ఆ శక్తి యుక్తులతోనే 'సింహఘడ్' కోటను చేజిక్కించుకొన్నాడు వీరశివాజీ.

1674వ సంవత్సరంలో జరిగిన శివాజీ పట్టాభిషేక విశేషాలు 26వ అధ్యాయంలో 30 పేజీలలో కొనసాగింది. "రాష్ట్రాయ స్వాహా...ఇదం నమమ" అని భావించే వ్యక్తి ఛత్రపతి శివాజీ ఎందుకు అయ్యాడో, పట్టాభిషేకానికి ఎందుకు అంగీకరించాడో దానికి భవానీమాత ఆశీస్సులు ఎలా లభించిందీ, కాశీ పండితుడైన గాగాభట్టు ప్రేరణ విశేషాలు ఆసక్తి కలిగించాయి.

ఈ సందర్భంలోనే శివాజీ జీవితం మీద కుట్రతో చేసిన చరిత్ర వక్రీకరణలను, ఆంగ్లేయుల 'కుతంత్రాల'ను వేదనతో, ఆవేశంతో రచయిత వర్ణించారు. "ఆంగ్లేయులు, నెహ్రూ ఇస్లామిక్ కాంగ్రెస్ పెంచి పోషించిన దగుల్బాజీ చరిత్రకారుడు జాదూనాథ్ సర్కార్"ని నానా చివాట్లు పెట్టారు. ఆ దగుల్బాజీ చేసిన కుట్రలను ఆధారాలతో వివరించారు. "సర్కార్ లాంటి నీచులను భారతీయ విద్యారంగంలో ప్రవేశపెట్టిన" నెహ్రూని మోహమాటం లేకుండా విమర్శించారు రచయిత. క్రోధంతో, కసితో కొందరు కుహనా చరిత్రకారులు చేసిన నిందలకు శివాజీపై ప్రచారంలో ఉన్న కువిమర్శకులకు ధీటుగా జవాబు చెప్పారు రచయిత.

శివాజీ పాలనా విధానం సర్వకాలాలకు, సర్వరాజ్యాలకు, నాయకులైన వారందరికీ స్ఫూర్తి కలిగిస్తుంది. శివబా మహారాజు నివసించే రాయ్‌ఘడ్‌లో తన ప్రభుత్వాన్ని 18 శాఖలుగా విభజించి, ఎలా కార్యనిర్వహణ గావించారో– విరేక్ సభల వంటివి, ఎలా ప్రజాసేవకై అంకితమయ్యాయో వివరించారు. శివాజీ పరిపాలనా యంత్రాంగంలోని మెలకువలు అష్ట

తండ్రికే చేటు చేయటానికి సిద్ధమైన శంభాజీ దుర్వర్తన, హిందువులపై కపటోపాయంతో వ్యవహరించి, దేవాలయాలను ధ్వంసం చేయించిన ఔరంగజేబు దౌష్ట్యగాథలు – పాఠకులచే కన్నీరు పెట్టిస్తాయి. మతమార్పిడికి కుట్రలు, మన పండుగలపై నిషేధం, నదీస్నానాలపై సహితం పన్ను, ఉదయపూర్ చుట్టు ప్రక్కల వున్న 172 దేవాలయాలను కూల్చివేసిన విషాద గాథలు గుండెలు పిండేలా చేస్తాయి.

ప్రధాన వ్యవస్థ 27వ అధ్యాయంలో వివరింగా చూడవచ్చు.

తండ్రికే చేటు చేయటానికి సిద్ధమైన శంభాజీ దుర్వర్తన, హిందువులపై కపటోపాయంతో వ్యవహరించి, దేవాలయాలను ధ్వంసం చేయించిన ఔరంగజేబు దౌష్ట్యగాథలు – పాఠకులచే కన్నీరు పెట్టిస్తాయి. మతమార్పిడికి కుట్రలు, మన పండుగలపై నిషేధం, నదీస్నానాలపై సహితం పన్ను, ఉదయపూర్ చుట్టు ప్రక్కల వున్న 172 దేవాలయాలను కూల్చివేసిన విషాద గాథలు గుండెలు పిండేలా చేస్తాయి.

మొగల్ ప్రభుత్వంపై 'సర్జికల్ స్ట్రయిక్' చేసి ధనరాశిని దారి మళ్లించి, శివాజీ చాకచక్య గాథలో మొదలుపెట్టిన 32వ అధ్యాయంలో శివాజీ అస్వస్థత – ఆత్మీయులకు వీడ్కోలు మత్యుదేవత ముందుకొచ్చిన వేళ శివాజీలో నెలకొన్న మనఃస్థైర్యం ప్రశాంతతకు మూలం అతని ఆధ్యాత్మికతే అని విశ్వసించారు రచయిత.

"పురాణపురుషులైన రాజర్షుల అడుగుజాడనే శివాజీ అనుసరించడమే దీనికి కారణం అంటారు రచయిత. రామనామం జపిస్తూ, మృత్యుదేవత వడిలో ఒదిగిన శివాజీ నిష్క్రమణ – ఆ తర్వాత జరిగిన అంత్యేష్టి విషయాలు, వివరించిన రచయిత శివాజీ మిగిల్చిన సంపదల జాబితాను ఆసక్తికరంగా వివరించారు. గ్రంథంలోని చివరి అధ్యాయంలో శివాజీ గుణశీలాలను వర్ణించారు.

కోటంరాజు చంద్రశేఖరరావ్ 5 సంవత్సరాల తపః ఫలం ఈ చరిత్ర గ్రంథం. అనేక గ్రంథాలను పరిశీలించి రాసిన 'శివాజీ చరిత్ర'; దానితోపాటు 'ఆడక ఆడునట్టి గడియారము వోలె కైత వ్రాసే' గడియారం వేంకట శేషశాస్త్రి శివభారతం; ప్రతీ అధ్యాయంలో ఆద్యాంతాలలో పరిశోధించి సందర్భానుసారంగా కూర్చిన సుభాషితమాల– భావసహితం – వెరసి శ్రీ శివాజీ వీరచరిత్ర పుస్తకాన్ని త్రిమూర్తి, త్రిమాతా స్వరూపంగా తయారు చేసారు కోటంరాజు. బహుభాషా శాస్త్ర కోవిదులైన వారు మాత్రమే ఇటువంటి బృహత్ పరిశ్రమ చేయగలరు. హిందూ స్వాభిమానాన్ని, పౌరుషాన్ని తట్టిలేపే జాగృత గీతం ఈ గ్రంథం. పరిశోధకులకు అరచేతి ఉసిరికాయ. ఛత్రపతి చరిత్రను వక్రీకరించిన జాదూగాళ్లపై ఝుళిపించిన కొరడా! మహమ్మదీయ ఉక్కు సంకెళ్ళనుంచి హిందూ సమాజాన్ని విముక్తం చేసిన సింహ వీర పరాక్రముని చరిత్ర పఠనం – పాఠనాలు చారిత్రకావసరం. రచయిత కోటంరాజు చంద్రశేఖర్‌రావ్ తెలుగు పాఠకులకు ఇచ్చిన కానుక ఈ శ్రీ శివాజీ వీరచరిత్ర. చదవండి! చదివించండి! ★

ఆ కలం ఆగిపోయింది

నివాళి

జర్నలిజంలో దాదాపు మూడు దశాబ్దాలు నిరంతరాయంగా సేవలందించిన ఆ కలం ఆగిపోయింది. ప్రముఖ జర్నలిస్ట్ గోపరాజు మల్లపరాజు (59) జూన్ 14వ తేదీన మృతిచెందారు.

మల్లపరాజు సుమారు 30 ఏళ్లుగా ఈనాడు దినపత్రికలో వివిధ హోదాల్లో విజయవాడ, గుంటూరు, తిరుపతి, హైదరాబాద్‌లో పనిచేశారు.

జాగృతితో మల్లపరాజు బంధం విడదీయ లేనిది. కొద్దికాలం పాటు ఆయన 'విశ్వేశ్వరప్రసాద్' పేరుతో జాగృతిలో జాతీయ, అంతర్జాతీయ, ప్రత్యేక అంశాలపై అనేక వ్యాసాలు రాశారు.

మల్లపరాజు

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా గురజాలకు సమీపంలో గల గంగవరం మల్లపరాజు స్వస్థలం. వృత్తిరీత్యా హైదరా బాద్‌లో స్థిరపడ్డారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మల్లపరాజు మృతి పట్ల జాగృతి వారపత్రిక నివాళులు అర్పిస్తున్నది.

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నది.

తెలుసుకుందాం

వేంకటేశ్వరస్వామి దేవాలయం-తిమ్మాపూర్

కామారెడ్డి జిల్లా, బీర్కూర్ మండలం, తిమ్మాపూర్ గ్రామంలో ఈ దేవాలయం కొలువుదీరింది. 2016 ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి రూ. 23 కోట్లు కేటాయించారు. ఆ నిధులతో దేవాలయం చుట్టూ రాజగోపురాలు, మాడ వీధులు, ప్రాకారాలు, కొండ మీదకు రోడ్డు, కల్యాణ మండపం, వసతి గృహాలు నిర్మించారు. ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు.

కథ

గుడ్డివాడి సాయం



లక్ష్మీకాంతమ్మకు డెబ్భై ఏళ్లు. పొరుగూరులో ఉన్న మనవడికి ఒంట్లో బాగా లేదని కబురు వచ్చింది.

మిట్ట మధ్యాహ్నపు టెండను కూడా లెక్క చేయకుండా, మనవన్ని చూడాలని హడావిడిగా బయల్దేరింది.

కొంతదూరం వెళ్లేసరికి ఆ దారిలో సంత ఒకటి జరుగుతున్నది.

ఆ సంతలో ఎడ్లనూ, ఆవులనూ కొందరు తోలుకుపోతూంటే, మరికొందరు అక్కడ అమ్మేందుకు వాటిని తీసుకొస్తున్నారు.

అంతటా జనం రద్దీ, పశువుల తొక్కిసలాట, కాలు కదిపి నాలుగడుగులు వేయడానికి కూడా లక్ష్మీకాంతమ్మకు భయంగా ఉంది.

అంతలో ఒక పాతికేళ్ల వ్యక్తి జనం మధ్య నుంచి ఆమె వైపు వచ్చాడు.

లక్ష్మీకాంతమ్మ అతనితో 'నేనీ సంత మధ్య నుంచి బయటపడి, మా కూతురున్న గ్రామానికి త్వరగా పోవాలి!' అన్నది, ఏమైనా సాయం చేస్తాడేమో అన్న ఆశతో.

'అయితే, నేను మీకు తోడుగా ఉండనా?' అన్నాడు ఆ వ్యక్తి.

'అంతకన్నా కావలసిందేముంది, బాబూ! నువ్వు ముందు నడువు' అంటూ కాంతమ్మ అతని చేయి పట్టుకున్నది.

అతను అన్నిటికి తెగించినవాడిలా సంతలో

పద్యం

పసుల వన్నె వేరు పాలెల్ల ఒక్కటి
పుష్పజాతి వేరు పూజ ఒకటి
దర్శనంబులారు దైవంబు ఒక్కటె
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : మనుషులంతా ఒక్కటే. పశువులు వేరువేరు రంగులలో ఉన్నప్పటికీ అవి ఇచ్చే పాలు మాత్రం తెల్లగానే ఉంటాయి. అలాగే మనుషులు వివిధ వర్ణాల వారైనా మనసులు ఒకటిగా మసలుకోవాలంటాడు వేమన. పూవులు వేరువేరు రంగులతో ఉన్నా పూజకు వినియోగపడటంలో అవన్నీ ఒక్కటే గదా! అని అర్థం.

శ్లోకం

ॐ

'అశ్వమేధ సమం విద్యుః'

'దరిద్రాయ కృతం దానం
శూన్యలింగస్య పూజనం
అనాథ ప్రేత సంస్కారం
అశ్వమేధ సమం విదుః'

భావం : బీదలకు దానం చేయడం, శిథిల గుడిలోని లింగాన్ని పూజించడం, అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారం నిర్వహించడం అశ్వమేధ యాగంతో సమాన ఫలాన్నిస్తాయి.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

అరుణం	తగినది
ఉచితం	జెండా
ఎద	కాలు
కేతనం	కాంతి
చరణం	హృదయం

ణ–౦౩౧౧; ఐం–౦౩౧౨; క్ష–౦౩౧౩; ఱ–౦౩౧౪; ళ–౦౩౧౫ : ణఐఱ్ళ్ష

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

మహేంద్ర మోహన్ చౌదరి

అస్సాంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు. ఏప్రిల్ 12, 1908న అస్సాంలోని నాగావ్‌లో జన్మించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1932, 1941, 1945లో మూడుసార్లు జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యానంతరం 1970 నుండి 1972 వరకు అస్సాం ముఖ్యమంత్రిగా పనిచేశారు. పంజాబ్ గవర్నర్‌గానూ సేవలందించారు. కూడా పనిచేశారు. డిసెంబర్ 27, 1982న తుదిశ్వాస విడిచారు.

నడవసాగాడు. పశువుల్ని తోలుకు పోతున్న వాళ్లు, చిన్న చిన్న బళ్ల వాళ్లు, దుకాణాల వాళ్లు.. అతన్ని 'అదేం సోకూ? ఏ బండి చక్రాలకిందో, పశువుల కాళ్లకిందో పడిపోవాలని ఉందా?' అంటూ తిట్టసాగారు.

అతను అదేమీ లెక్క చేయకుండా కొద్దిసేపటికి కాంతమ్మతోపాటు సంత అవతలకి చేరాడు.

అంతవరకూ మౌనంగా ఉన్న కాంతమ్మ.. అతన్ని 'ఏమిటీ గుడ్డివాడిలా నువ్వూ, నీ నడకా? నేను ప్రాణాలతో ఈ సంత నుంచి బయట పడతాననుకోలేదు.' అన్నది కోపంగా.

'అమ్మా, నేను గుడ్డివాన్నే అన్నాడు' ఆ వ్యక్తి.

కాంతమ్మ ఆశ్చర్యపోయింది. అతని ధైర్యానికి మనసులోనే మెచ్చుకుంది. ★

జనరల్ నాలెడ్జ్

1. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ఎవరు?
2. ఇటలీ దేశ కరెన్సీ ఏది?
3. మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ ఎవరు ?

జవాబులు : 1. పుష్కర్ సింగ్ ధామి; 2. యూరో; 3. భగత్ సింగ్ కోశ్యారీ

మెదడుకు మేత

ముగ్గురు సిపాయిలకు ఒకటే టోపీ?

జవాబు : ఐదు

మంచిమాట

జ్ఞానం కోసం పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి ఫలితాలనే ఇస్తుంది!

వారఫలాలు

26 జూన్- 02 జూలై 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఏ కార్యక్రమమైనా విజయవంతంగా పూర్తి కాగలదు. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగ్గా ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఒడ్డున పడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పరపతి కలిగిన వారితో పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగాలలో కొత్త పోస్టులకు అవకాశం. కళాకారులు, రచయితలకు కీలక సమాచారం రావచ్చు. 30,1 తేదీల్లో వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆర్థిక వ్యవహారాలు అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు లోటురాదు. ఆస్తి విషయంలో చిక్కులు తొలగి లబ్ధి చేకూరుతుంది. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు సానుకూలమవుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. ఉద్యోగులకు సంతోషదాయకంగా ఉంటుంది. రాజకీయవేత్తలు, వ్యవసాయదారుల ఆశలు ఫలిస్తాయి. 26,27 తేదీలలో అనారోగ్యం. నిర్ణయాలలో మార్పులు. ఆంజనేయ దండకం పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

నూతనంగా చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తుల విషయంలో ఒప్పందాలు చేసుకుంటారు. వివాహయత్నాలు తుది దశకు చేరుకుంటాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా ఉపశమనం పొందుతారు. ఉద్యోగులకు ఆశించిన మార్పులు ఉండవచ్చు. కళాకారులు, రచయితలకు విదేశీ పర్యటనలు ఉండవచ్చు. 27,28 తేదీలలో బంధువిరోధాలు. వ్యయప్రయాసలు. ఆదిత్య హృదయం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

అనుకున్న కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఇంటి నిర్మాణా లపై నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు దక్కుతాయి. వ్యాపారులు గతం కంటే కొంత పుంజుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక వేత్తలు నైపుణ్యంతో అందర్నీ ఆకట్టుకుంటారు. 29,30 తేదీలలో మానసిక అశాంతి. స్నేహితులతో వివాదాలు. దేవీ ఖడ్గమాల స్తోత్రం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

అనుకున్న సమయానికి డబ్బు సమకూరక కొంత ఇబ్బందిపడవచ్చు. బంధువులు, మిత్రులతో కొన్ని విషయాలలో విభేదిస్తారు. కొన్ని వివాదాలు నెలకొన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు. వ్యాపా రులకు కొంత నిరాశ ఉండవచ్చు. ఉద్యోగులకు కొన్ని మార్పులు జరిగేవీలుంది. కళాకారులు, రచయితలయత్నాలు సఫలమవుతాయి. 30,1తేదీల్లో శుభవార్తలు. విష్ణుసహస్రనామ పారాయణం చేయండి.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

శ్రమకు ఫలితం కనిపిస్తుంది. విద్యార్థుల యత్నాలు సానుకూలం. కొత్త కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. నూతనోద్యోగాలు దక్కించుకుంటారు. వ్యాపారుల యత్నాలు ఫలిస్తాయి. విస్తరణలో అవాంతరాలు తొలగుతాయి. పారిశ్రామిక వేత్తలు, క్రీడాకారులకు ఊహించని ఆహ్వానాలు అందుతాయి. 1,2 తేదీల్లో స్నేహితులతో విభేదాలు. అనారోగ్యం. సుబ్రహ్మణ్యస్తోత్రాలు పఠించండి.

తుల: చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొన్ని కార్యక్రమాలలో జాప్యం జరిగినా ఎట్టకేలకు పూర్తి చేస్తారు. కుటుంబసమస్యల నుంచి గట్టెక్కుతారు. విద్యార్థులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. మీ ప్రజ్ఞాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వ్యాపారులు సంస్థలను మరింత విస్తరిస్తారు. రచయితలు, వైద్యులకు శుభవార్తలు. 26,27 తేదీల్లో అనారోగ్యం. కుటుంబసమస్యలు. ధనవ్యయం. శ్రీనృసింహస్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు తొలగుతాయి. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారుల కృషి ఫలించి లావాదేవీలు సజావుగా సాగుతాయి. కళాకారులు, వైద్యు లకు ఊహించని ఆహ్వానాలు. 1,2తేదీల్లో శ్రమాధిక్యం. స్వల్పరుగ్మతలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.



ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఉత్సాహంగా కార్యక్రమాలు పూర్తి చేస్తారు. సమాజంలో గౌరవం మరింత పెరుగుతుంది. చిన్ననాటి స్నేహితుల నుంచి అందిన సమాచారం ఊరటనిస్తుంది. విద్యార్థులకు ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. కుటుంబసభ్యులు మీపై మరింత ఆదరణ చూపుతారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. 29,30 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. ఆంజనేయస్వామిని అర్చించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఆస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. నూతన వ్యక్తుల పరిచయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరి ఊహించిన లాభాలు అందుతాయి. 26, 27 తేదీల్లో మానసిక ఆందోళన. ఆరోగ్యసమస్యలు. శ్రమ తప్పదు. గణేశాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆర్థికంగా కొంత పురోగతి కనిపించినా రుణాలు చేస్తారు. బంధువులతో కొన్ని విషయాలలో విభేదిస్తారు. ఆస్తుల విషయంలో నెలకొన్న ప్రతిష్ఠంభన తొలగుతుంది. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు మిశ్రమంగా ఉంటుంది. రచయితలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 28,29 తేదీలలో దూరప్రయాణాలు. స్వల్ప అనారోగ్యం. ఈశ్వరారాధన మంచిది.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఉత్సాహంగా కార్యక్రమాలు పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం, ప్రతిష్ఠ పెరుగుతుంది. మీ కష్టానికి తగ్గ ఫలితం అందుకుంటారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆస్తులు కొనుగోలు విషయంలో ఒక అంచనాకు వస్తారు. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. రాజకీయ వేత్తలు, వైద్యులకు ఒక సమాచారం ఊరటనిస్తుంది. 29,30 తేదీలలో వ్యయప్రయాసలు. ఆరోగ్యభంగం. హయగ్రీవ స్తోత్రం పఠించండి.

పదరసం-421



పదరసం - 421

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

ఆధారాలు

అడ్డం

1.దేశ అత్యున్నత పురస్కారం (5)
4.నవయుగ కవితా చక్రవర్తి బిరుదాంకితుడు (3)
6. నాకలోకం (2)
7. మారుతి మాతృశ్రీ (3)
8. కుమార్తె (3)
10. నెపం, పోషించు (2)
11. అర్జునుడి దశ నామాల్లో ఒకటి (3)
13. వంద లక్షలు (2)
15. ఇందులో పోస్తే తీర్థమవుతుందట (2)
17. దయ, దుఃఖం (2)
19.కలయిక, నాశనం (3)
22. పురుషుడు కవి...స్త్రీ..? (4)
24. అష్ట గంధాలలో ఒకటి (3)
26. లోకం, ప్రపంచం (2)
27. మామిడి చెట్లు (3)
28. జాతీయ పక్షి (3)
30. రాకెట్....(3)
31.'పుష్పవిలాపం' కర్త కలం పేరు (4)

నిలువు

1. సరోజినీనాయుడి బిరుదు (6)
2. మూడవ తిథి (3)
3. భాస్కరుడే (2)
4. జనకుడి కూతురు (3)
5. 'జాగృతి'లో దీపావళి కథల పోటీ ప్రాయోజితుల ఇంటిపేరు (3)
7. మావటి చేతిలోని సాధనం (3)
9. నటుడు కాదు...(2)
12. విధానం, పద్ధతి (2)
14. శిల్పి సాధనం,సేనం (2)
16.చిన్న భాగం, చిన్న పల్లె (3)
17. రోజులో ఎనిమిదో వంతు (2)
18. యాత్రికుడిని సంబోధించండి (3)
20. రుషి, సన్యాసి (2)
21 అత్త మీద కోపం దీనిపైనా? (2)
23.పెళ్లికూతురు (3)
24 తురగం (2)
25. కంచిలో కొలువుదీరిన అమ్మవారు (3)
26 అంగడి, మార్కెట్ (3)
27. హారం, దండ (3)
28. వెన్న కాస్తే...(2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

సమాధానాలను పైగదులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జూలై 10 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 417 సమాధానాలు



విజేతలు: ఆర్.ఎస్.పి. కౌముది, పి.శాంతకుమారి, ఆర్.అంజనీదేవి, చింతపల్లి పార్వతి, కొండుపల్లి కాంతామణి, ఏ. నాగశశాంక్, శ్రీధర్‌కులకర్ణి, ఎ. ప్రదీప్‌కుమార్, గొప్పు నాగమణి, వై.శాంతి ప్రభాకర్, ఆడారి లక్ష్మి, యర్రమిల్లి ప్రభాకర్‌రావు, యం. విజయలక్ష్మి, మత్స్యరాజ విజయలక్ష్మి, వారణాసి సరస్వతి, శ్రీపాద సోమ, వేదాంతం పద్మరంగనాథ్, వనమాల రామలించారి, దాయవరపు శేషు, కె.స్వప్న, కొల్లా శ్రీనివాసులు, కె.సత్య నారాయణ, గన్నోజు శ్రీనివాసచారి, ఎస్.వికాసచారి, గుంటూరు సీతామహాలక్ష్మి, ఉడాలి భాస్కరయ్య, డా.బి.ధన్వంతరి

ఈ వారం విజేత : తమ్మవరపు వెంకటసాయి సుచిత్ర

అరుణ

ప్రముఖ నటుడు ప్రభాస్ శ్రీరాముడిగా, దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన 'ఆదిపురుష్' చిత్రం జూన్ 16 విడుదలైంది. టీ-సీరిస్ సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఐదు భాషల్లో త్రీడీలో నిర్మించింది. వాల్మీకి విరచిత రామాయణ గాథను మరోసారి వెండితెరపై వీక్షించవచ్చని ఆశతో థియేటర్లకు వెళ్లిన వారు తలలు పట్టుకుంటున్నారు. ఎవరిని మెప్పించడానికి ఈ చిత్రాన్ని ఇలా తీశారో తెలియక తికమక పడి పోతున్నారు. భారతీయులకు ఆదర్శనీయమూ, ఆచరణీయమూ అయిన వాల్మీకి రామాయణాన్ని ఓ వీడియో గేమ్‌లా, అవెంజర్స్ మూవీలా ఓంరౌత్ తీశాడేమిటా అని వాపోతున్నారు.

'బా'హుబలి' సీరిస్ తర్వాత ప్రభాస్ నటించిన 'సాహో, రాధేశ్యామ్' చిత్రాలు పరాజయం పాలయ్యాయి. ఆ సమయంలో ఉత్తరాది దర్శకుడు ఓంరౌత్ 'ఆది పురుష్' చిత్రాన్ని ప్రభాస్‌తో తీయబోతున్నట్టు ప్రకటన వచ్చింది. 'తానాజీ' చిత్రంతో దర్శకుడిగా చక్కని గుర్తింపు పొందిన ఆయన 'ఆదిపురుష్'ను మరో స్థాయిలో రూపొందిస్తాడనే అంతా భావించారు. మోషన్ కాప్చర్ టెక్నాలజీ మూవీ కావడంతో అంతా గ్రీన్ మ్యాట్‌లోనే చిత్రీకరించారు. కరోనా కారణంగా షూటింగ్ కాస్తంత ఆలస్యం అయ్యింది తప్పితే ఇలాంటి సినిమాలను ఇంత వేగంగా తీయడం ఓ రికార్డ్ అనే చెప్పాలి. నిజానికి గ్రాఫిక్స్ ప్రధానమైన సినిమాల ఫైనల్ అవుట్ పుట్‌ను చూసి ఓ నిర్ణయానికి రావాలి తప్పితే, షూటింగ్ సమయంలో ఎలాంటి అంచనాలకు రాలేం. ప్రభాస్ విషయంలోనూ అదే జరిగింది. దర్శకుడు ఓంరౌత్ ఆదేశాల మేరకు ప్రభాస్ తన పాత్రను పోషించి, మిగతా బాధ్యత అంతా దర్శక నిర్మాతలపై పెట్టేశాడు. అదే ప్రభాస్ చేసిన అతి పెద్ద తప్పు అని ఇప్పుడు అర్థమౌతోంది.

ఘోర తపస్సు చేసిన రావణాసురుడికి బ్రహ్మ వరం ఇవ్వడంతో సినిమా మొదలవుతుంది. సీతారామ కళ్యాణాన్ని టూకీగా బొమ్మల రూపంలో చూపించి రాముడి అరణ్యవాసంతో కథలోకి అడుగుపెట్టాడు దర్శకుడు. తొలుత లక్ష్మణుడిని, ఆ తర్వాత సీతాదేవిని చూపించి , ఆపైన రామదర్శనం కలిగించాడు. అప్పటికే దాదాపు పావుగంట గడిచి పోతుంది. ఇక రాముడి గొప్పతనం తెలిపే క్రమంలో చిత్రీకరించిన పోరాట దృశ్యాలు హాలీవుడ్‌కు చెందిన అవెంజర్స్ సీరిస్ యాక్షన్ చిత్రాలను గుర్తు చేస్తాయి. తనపై దాడి చేసిన గ్రహాంతరవాసులతో రాముడు పోరాడుతున్నట్టే అనిపించింది.

అన్నట్టు ఇందులో రామ, లక్ష్మణ, సీత అని కాకుండా రాఘవ, శేషు, జానకి అనే పేర్లను ఉపయోగించడం వల్ల, ఏదో డబ్బింగ్ సినిమా చూస్తున్నామనే భావన ప్రేక్షకులకు కలిగింది. శూర్పణఖను రాముడు తిరస్కరించడం, మారీచుడు బంగారులేడి రూపంలో రావడం, దానిని పట్టుకోవడానికి రాముడు వెళ్లడం, ఆపైన రావణుడు సీతను అపహరించే ఘట్టాలు వచ్చేస్తాయి. తెలుగు సినిమాలలో రావణాసుడు సీతాదేవిని భూమితో సహా పెకలించి తీసుకెళ్లమే చూశాం. కానీ ఇందులో ఆమెను రావణుడు చాలా చిత్రంగా తీసుకెళ్లతాడు. జటాయువు పోరాట దృశ్యాలు... 'అవతార్' సినిమాను పోలి ఉన్నాయి. సీతాపహరణం సమయంలో రావణాసురుడు గబ్బిలంపై చేసే విన్యాసాలు బహుచిత్రంగా ఉన్నాయి. శబరి దర్శనం కూడా చాలా సాదాసీదాగా సాగిపోయింది. ప్రథమార్థాన్ని సీతాన్వేషణతో పూర్తి చేసి, ద్వితీయార్థం మొత్తం యుద్ధకాండకు పరిమితం చేశాడు.

సీతారాముల పాత్రధారుల ఆహార్యం, హావభావాలు ఏ స్థాయిలోనూ మెప్పించవు. త్రీడీలో సినిమా తీయడంతో వెనక ఉన్న రాజప్రాసాదాలకు, ఈ పాత్రలకు పొంతన లేకుండా పోయింది. అరణ్యవాసానికి వెళ్లే ముందు దశరథుడిని కలిసినప్పటి రాముడి వేషధారణ అవతార్ మెహర్‌బాబాను పోలి ఉంది. రావణపాత్రను మలచిన తీరు పరమ జుగుప్సాకరం. ఇంద్రజిత్తు, విభీషణుడు, ఆయన భార్య పాత్రధారులు ఆయా పాత్రల స్థాయిని నిలబెట్టలేక పోయారు. కొంతలో కొంత హనుమంతుని పాత్రే బాగుంది. ఇక లంకానగరం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఇటు వానర మూకలు, అటు రావణ సైన్యం కూడా మార్వెల్, డిస్నీ కార్టూన్ చిత్రాలలోని పాత్రలనే తలపిస్తాయి.

రామాయణ కథను వెండితెరకెక్కించినప్పుడు అవసరమైన జాగ్రత్తలను దర్శకుడు విస్మరించారని పిస్తోంది. పైగా ఈ సినిమా ఫస్ట్‌లుక్, టీజర్ విడుదలప్పుడు వచ్చిన విమర్శలను దృష్టిలో పెట్టుకుని కొన్ని సవరణలు చేశారని, అందుకే విడుదలలో జాప్యమైందనే వార్తలు వచ్చాయి. అన్ని జాగ్రత్తలు తీసుకుంటేనే ఇలా ఉందంటే... ముందు అనుకున్న విధంగా విడుదల చేసి ఉంటే ఇంకెంత ఘోరంగా ఉండేదో! 'ఆదిపురుష్'ను చూడటానికి థియేటర్లకు హనుమంతుల వారు వస్తారని, ఆయన కోసం ఓ సీటు ఖాళీగా ఉంచాలని ఓం రౌత్ కోరడంతో.. ఆయన ప్రాణం పెట్టి దీనిని ఓ దృశ్య కావ్యంగా మలచి ఉంటారని భావించిన వారు నిరాశ పాలయ్యారు. ఓంరౌత్ ఈతరం కోసం 'ఆదిపురుష్'ను తీశాడని, మూలకథను మార్చలేదని, పాత్రల ఔచిత్యాన్ని దెబ్బ తీయలేదని కొందరు అంటున్నారు కానీ అందులో వాస్తవం లేదు. ఆయన మిడిమిడి జ్ఞానంతో 'ఆదిపురుష్'గా తెరకెక్కించి సరిదిద్దుకోలేని తప్పు చేశాడు. ఒకవేళ రామాయణం లోని మూలసారాన్ని ఈ తరం వారికి అందించా లన్నదే ఓంరౌత్ కోరిక అయితే... పబ్జీ, టెంపుల్ రన్ తరహాలో వీడియో గేమ్‌ను తయారుచేస్తే సరిపోయేది. దానికి త్రీడీలో సినిమా తీయాల్సిన అవసరమే లేదు.

'ఆదిపురుష్' ప్రేక్షకాదరణ పొంది తద్వారా ప్రజలలో హిందుత్వ భావాలు ఎక్కడ బలపడతాయో అని కొందరు భయపడుతున్నవారు చిత్రం ఫలితాన్ని చూసి ఆనందపడుతున్నారు. మనసులోనే సంబరాలు చేసుకుం టున్నారు. హిందుత్వ భావాలను వ్యతిరేకించే వారు గోతికాడ నక్కల్లా కూర్చున్న ఈ సమయంలో ఇలాంటి సినిమాలను మరింత అర్థవంతంగా, ఆదరణీయంగా తీయాలి. 'ఆదిపురుష్'ను పదిమందికి చూపించాలనే భావనతో కొందరు హిందుత్వాభిమానులు టిక్కెట్లను కొనుగోలు చేసి బీద విద్యార్థులకు, అనాథలకు ఉచితంగా చూపించాల నుకున్నారు. వారందరి నమ్మకాన్ని ఓంరౌత్ ఒమ్ము చేశారు. హిందువుల ఆరాధ్య దైవాలకు సంబంధించిన సినిమాలను తీయాలనుకునే వారు 'ఆదిపురుష్' నుండి పాఠాలు నేర్చుకుంటారని ఆశిద్దాం.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

జగన్నాథ రథచక్రాలు

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్ర ప్రపంచ ప్రఖ్యాతమైనది. మూడు అలంకరణ, లక్షలలో వచ్చే భక్తుల సందడి ఇందులో ప్రత్యేకత. పైగా ప్రపంచంలోనే అతి ప్రాచీన రథయాత్రగా పూరీ రథయాత్రను పరిగణిస్తారు. ఈ సంవత్సరం జూన్ 20న అత్యంత వైభవంగా యాత్ర మొదలయింది. కృష్ణుడు, బలరాముడు, సుభద్ర కొలువైన ఆ రథాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువెళతారు. ఉదయం 10.04 నిమిషాలకు యాత్ర బయలుదేరింది.

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 36

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.100/-



వెల : ₹.100/-

వెల : ₹.200/-



వెల : ₹.100/-

వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687